శుక్రవారం
4•08•2017

హైదరాబాద్
• వెల.5 రూ.

• సంపుటి 7 • సంచిక 58
• పేజీలు : 16 + 24

నమస్తే తెలంగాణ™

మన రాష్ట్రం • మన పత్రిక

WWW.NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD

రక్షణ హబ్‌గా హైదరాబాద్



గురువారం రంగారెడ్డి జిల్లా రావిర్యాల హార్డ్‌వేర్ పార్క్‌లో కళ్యాణి-రాఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ కంపెనీ ప్రారంభ కార్యక్రమంలో ఇజ్రాయెల్ రాయబారి డానియల్ కార్మన్‌తో మంత్రి కేటీఆర్ కరచాలనం. చిత్రంలో కళ్యాణి గ్రూప్ చైర్మన్ బాబా ఎన్ కళ్యాణి కూడా ఉన్నారు.

రక్షణ పరిశోధనలకు వేదిక ▪ దేశంలో ఎక్కడాలేని విధంగా పరిశ్రమల పాలసీ

ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ▪ కల్యాణి-రాఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ కంపెనీ ప్రారంభం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రక్షణ రంగ పరిశోధనలకు హైదరాబాద్ నగరం వేదికగా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కే తారకరామారావు అన్నారు. ఈ రంగంలోని దిగ్గజ సంస్థలన్నీ హైదరాబాద్‌లోనే ఉన్నాయని, 30వేల మంది పరిశోధకులు, శాస్త్రవేత్తలు, రక్షణ సిబ్బంది ఇక్కడ నిరంతరం పరిశోధనలు జరుపుతున్నారని చెప్పారు. డీఆర్డీవో, బీడీఎల్, డీఆర్డీఎల్, ఆర్సీఐ వంటి ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రైవేటు సంస్థలు కూడా నగరానికే రావడం గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ హబ్‌గా కూడా ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల హార్డ్‌వేర్ పార్క్‌లో కల్యాణి-రాఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ కంపెనీని మంత్రి కేటీఆర్, రవాణా శాఖ మంత్రి పీ మహేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఇజ్రాయెల్‌కు చెందిన రాఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్, కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్ సంయుక్తంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డిఫెన్స్‌కు సంబంధించిన టెక్నాలజీ, వెపన్స్ అభివృద్ధి పరచనున్నట్లు వెల్లడించారు. కేవలం 10 నెలల్లోనే ఈ సంస్థను ఏర్పాటు చేసినందుకు పరిశ్రమ యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగానికి భాగ్యనగరం చిరునామాగా మారిందని, ఇప్పటికే టాటా ఏరోస్పేస్ సంస్థ ఉత్పత్తులను కూడా ప్రారంభించిందని చెప్పారు.. వర్ధమాన పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ఆహ్వానం పలుకుతున్నదని, ప్రపంచంలో మరెక్కడా లేని ఆకర్షణీయమైన పరిశ్రమల అనుమతి విధానాన్ని ఇక్కడ

మిగతా 2వ పేజీలో



గురువారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీతో ఎంపీ కవిత సెల్ఫీ

పసుపు బోర్డుకు ప్రధాని సానుకూలం!

▪ మోదీని కలిసిన ఎంపీ కవిత బృందం

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ:

జాతీయస్థాయిలో పసుపునకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్రమోదీకి నిజామాబాద్ ఎంపీ కవిత, పలువురు టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో గురువారం ఉదయం ప్రధానితో వారు 25 నిమిషాలపాటు సమావేశమై పసుపు బోర్డు ఏర్పాటు అవసరాన్ని వివరించారు. ఈ విషయమై మహారాష్ట్ర, అసోం ముఖ్యమంత్రులు ఇచ్చిన మద్దతు లేఖలను ప్రధానికి అందించారు. దీనిపై ప్రధాని నుంచి సానుకూల స్పందన లభించింది. టీఆర్‌ఎస్ ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, విద్యాసాగర్‌రావు, గణేశ్‌గుప్తా, షకీల్, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి సంజయ్‌కుమార్ తదితరులు ప్రధానితో జరిగిన భేటీలో పాల్గొన్నారు. ప్రధానితో భేటీ అనంతరం ఎంపీ కవిత మీడియాతో

మిగతా 2వ పేజీలో

ప్రతిభకే ప్రవేశం

- చదువు.. నైపుణ్యం ఉంటేనే గ్రీన్‌కార్డ్
- లాటరీ విధానానికి స్వస్తి చెప్పనున్న అమెరికా
- మెరిట్ ఆధారిత 'రైస్' విధానానికి ట్రంప్ మద్దతు
- భారతీయులకు తీపికబురంటున్న విశ్లేషకులు

వాషింగ్టన్, ఆగస్టు 3:

అమెరికాకు విదేశీయుల వలసల సంఖ్యను సగానికి తగ్గించే ఉద్దేశంతో రూపొందించిన 'రిఫార్మింగ్ అమెరికన్ ఇమ్మిగ్రేషన్ ఫర్ స్ట్రాంగ్ ఎంప్లాయ్‌మెంట్ (రైస్)' బిల్లుకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం సమ్మతి తెలిపారు. ఈ బిల్లు చట్టంగా మారితే అమెరికా పౌరసత్వమైన 'గ్రీన్‌కార్డు'ల జారీ విధానంలో అనేక మార్పులు వస్తాయని, వలసలు సగానికి తగ్గుతాయని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే ఉన్నత చదువులు చదివి, ఉత్తమ నైపుణ్యాలు ఉన్నవారికి మాత్రం ఈ విధానం ఎంతో ఉపకరిస్తుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా భారత్‌కు చెందిన యువతకు ఇది తీపికబురేనని చెప్తున్నారు. ప్రస్తుతం గ్రీన్‌కార్డుల జారీకి లాటరీ విధానాన్ని అమలు చేస్తున్నారు. రైస్ చట్టం అమల్లోకి వస్తే పాయింట్ల పద్ధతిని అవలంబిస్తారు. చదువు, ఇంగ్లిష్ పరిజ్ఞానం, అధిక జీతం కలిగిన జాబ్ ఆఫర్లు, వయసు వంటి

మిగతా 5వ పేజీలో

అక్కసుతోనే కేసులు

టీఆర్‌ఎస్ పాలనను ఓర్వలేక పోతున్నారు ▪ కేసులతో రాష్ట్రప్రగతిని అడ్డుకుంటున్నారు

కాంగ్రెస్ నేతలపై ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ ఫైర్

ప్రభుత్వం బాధ్యతతో పని చేస్తున్నదని వ్యాఖ్య



గురువారం టీఆర్‌ఎస్‌ఎల్పీలో మీడియాతో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

టీఆర్‌ఎస్ పాలనాదక్షతను కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని, అక్కసుతోనే ప్రభుత్వంపై కేసులు వేస్తున్నారని ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రగతిపథంలో నడువడం జీర్ణించుకోలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏ పార్టీ దయాదాక్షిణ్యాల వల్ల రాలేదని, తెలంగాణ ప్రజలు బరిగీసి కొట్లాడి, బలిదానాలు చేసి తెచ్చుకున్నారని అన్నారు. ప్రజలు గొప్పగా బతుకాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని, అందుకే పనిచేస్తున్నారని చెప్పారు. టీఆర్‌ఎస్ ఎల్పీ కార్యాలయంలో శాసనమండలి చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావులతో కలిసి ఈటల గురువారం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ నేతల తీరును ఎండగట్టారు. పదవే పరమావధిగా వ్యవహరించే కాంగ్రెస్ నాయకులు..


మిగతా 6వ పేజీలో

వీవోఏల గౌరవ వేతనం మూడు వేలు

- ప్రస్తుతం అందుతున్న 2 వేలకు అదనం
- ఉత్తర్వుల జారీ.. ఏప్రిల్ నుంచే అమల్లోకి
- మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్

11

రాష్ట్రవ్యాప్తంగా 18,836 మంది విలేజ్ ఆర్గనైజేషన్స్ అసిస్టెంట్లకు లబ్ధి



సిటీ వాటర్.. క్వాలిటీ సూపర్

జలమండలికి ఐఎస్‌వో ధ్రువపత్రం

ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ అభినందనలు

11

లోకం పోకడ



జైలుకు రానంటున్నాడు..
అరెస్టు కావడం ఆయన స్క్రిప్టులో లేదట!

ఉన్నత విద్యామండలి చైర్మన్ పదవీకాలం పొడిగింపు

కొత్తగా ఇద్దరు వైస్‌చైర్మన్ల నియామకం

కార్యదర్శిగా మరోసారి కొనసాగనున్న ఎన్ శ్రీనివాసరావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి పదవీకాలం పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీనికి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారు. 2014 ఆగస్టు 5 నుంచి పాపిరెడ్డి ఉన్నతవిద్యా మండలి చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం శుక్రవారంతో ముగియనుండగా మరోసారి అవకాశం కల్పించారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. మరో మూడేండ్లపాటు ఆయన ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా కొనసాగుతారు. కొత్తగా ఇద్దరు వైస్ చైర్మన్లను నియమించారు. వైస్ చైర్మన్-1గా ఓయూ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మన్-2గా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వీ వెంకటరమణ నియమితులయ్యారు. ఉన్నత విద్యామండలి కార్యదర్శిగా ఎన్ శ్రీనివాసరావునే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాలక మండలి సభ్యులుగా మరో ఎనిమిది మందిని నియమించింది. ప్రొఫెసర్ శివరాజ్ (ఓయూ), ప్రొఫెసర్ శివశంకర్ (తెలంగాణ యూనివర్సిటీ), ప్రొఫెసర్ సయ్యద్ రెహమాన్ (ప్రిన్సిపాల్, నిజాం కాలేజీ), ప్రొఫెసర్ సీ వెంకటయ్య (అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ), జీఎస్ రాజేందర్‌రెడ్డి (ప్రముఖ పారిశ్రామికవేత్త), ఓ నరసింహారెడ్డి (నామినేటెడ్), ప్రొఫెసర్ కే శ్యామల (ఓయూ), డాక్టర్ నాగేందర్‌రెడ్డి (ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, నల్లగొండ) పాలక మండలి సభ్యులుగా నియమితులయ్యారు.



పాపిరెడ్డి



ఎన్ శ్రీనివాసరావు



ఆర్ లింబాద్రి



వీ వెంకటరమణ

లెక్క తగ్గితే నో అఫిలియేషన్

25 శాతం ప్రవేశాలున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలకే అనుమతి

రాష్ట్ర ఉన్నత విద్యామండలి కసరత్తు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: డిగ్రీ కళాశాలల బలోపేతంపై రాష్ట్ర ఉన్నత విద్యామండలి దృష్టి సారించింది. కోర్సులవారీగా మూడు విద్యాసంవత్సరాల నుంచి వరుసగా కనీసం 25 శాతం ప్రవేశాలు ఉన్న ప్రైవేటు డిగ్రీ కాలేజీలకే అఫిలియేషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. నాణ్యతా ప్రమాణాలను పాటించని వాటిపై చర్యలకు సిద్ధమై.. అందుకోసం వర్సిటీల వారీగా తనిఖీ బృందాలను ఏర్పాటుచేయాలని ఇటీవల విద్యామండలి సమావేశంలో అధికారులు చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 1,100 డిగ్రీ కళాశాలల్లో 4.10 లక్షల సీట్లు ఉన్నాయి. ఇందులో ఏటా 2 లక్షలలోపే విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. మరో 2 లక్షలకు పైగా సీట్లు మిగిలిపోతున్నాయి. విద్యార్థుల నుంచి డిమాండ్‌కు అనుగుణంగా ప్రైవేటు కళాశాలల్లో సీట్లు అందుబాటులో ఉంచి, మిగతావాటిని నియంత్రించాలని అధికారులు భావిస్తున్నారు. దీనిపై ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన విశ్వవిద్యాలయాల వీసీలకు ఉన్నత విద్యామండలి లేఖలు రాయనున్నది. 25 శాతం ప్రవేశాలు ఉండాలన్న నిబంధనలను విధిస్తే దాదాపు 400 ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు అఫిలియేషన్లు దక్కే అవకాశాలు ఉండబోవని అధికారులు అంచనా వేస్తున్నారు. యూనివర్సిటీలవారీగా 25 శాతం ప్రవేశాలు ఉన్న ప్రైవేటు డిగ్రీ కాలేజీల వివరాలను సేకరిస్తున్నారు. రెండేండ్లుగా ఆన్‌లైన్‌లో డిగ్రీ ప్రవేశాలతో బోగస్ ప్రవేశాలకు చెక్ పెట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం కొన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో కొనసాగిన బోగస్ అటెండెన్స్ విధానాన్ని బయోమెట్రిక్ ద్వారా అడ్డుకోగలిగారు. కేంద్ర ప్రభుత్వ సూచనతో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల్లో డిటెన్షన్ విధానాన్ని అమలుపరుస్తున్నారు.

రియల్ ఎస్టేట్‌కు 'రెరా' జోష్

కొనుగోలుదారులకు భరోసా..
నిర్మాణరంగానికి చేయూత
జనవరి తర్వాత మొదలైన ప్రాజెక్టులే చట్టపరిధిలోకి
నమోదు చేసుకునేందుకు మూడు నెలల గడువు
నిర్మాణలోపాలకు ఐదేండ్లపాటు డెవలపర్లదే బాధ్యత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

దేశంలోనే ఏ రాష్ట్రం ఇవ్వనంత స్పష్టంగా తెలంగాణ ప్రభుత్వం 'రెరా' (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్) నిబంధనలను ఖరారు చేసింది. ఇండ్ల కొనుగోలుదారులకు భరోసా కల్పిస్తూనే, నిర్మాణరంగానికి చేయూత ఇచ్చింది. రెరాపై కేంద్రం ప్రధాన చట్టాన్ని రూపొందించాక, రాష్ట్రాలు నోటిఫై చేయాల్సి ఉంది. పలు రాష్ట్రాలు నిర్మాణంలోని ప్రాజెక్టులకు రకరకాల నిబంధనలను రూపొందించాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్వచనాన్ని స్పష్టంగా తెలియజేసింది. తెలంగాణ ప్రభుత్వం 'ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్' విషయంలో ఎక్కడా అస్పష్టతకు అవకాశం ఇవ్వలేదు. 1.1.2017 తర్వాత ప్రారంభించిన గృహసముదాయాల ప్రాజెక్టులనే రెరా పరిధిలోకి తీసుకొచ్చింది. 2016 డిసెంబరు 31 కంటే ముందు ఆరంభమైన ప్రాజెక్టులన్నింటికీ రెరా నుంచి మినహాయింపునిచ్చింది. వీటికి సంబంధించి నిబంధనలను పటిష్ఠంగా రూపొందించారు. పురపాలకశాఖ ఇన్‌చార్జి కార్యదర్శి సునీల్‌శర్మ జూలై 31న ఆమోదముద్ర వేయగా, 202 జీవో విడుదలైంది. దీని ప్రకారం 2017 జనవరి 1 తర్వాత మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, పట్టణాభివృద్ధి సంస్థలు, డీటీసీపీ, టీఎస్ఐఐసీ పరిధిలో ప్రారంభమైన కొత్త నిర్మాణాలన్నీ రెరా నిబంధనలను పాటించాలి. కొత్త నిర్మాణాలను రెరా వద్ద నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం మూడు నెలల గడువు ఇచ్చింది. రెరా నిబంధనలను నోటిఫై చేయడంతో కొత్త రెరా అథారిటీ, తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేయాల్సి ఉన్నది.

ఏజెంట్లు, సంస్థలు నమోదు చేసుకోవాల్సిందే

ఇకపై కొత్తగా ప్రారంభించే నిర్మాణ సముదాయాల వివరాలను రెరా అథారిటీ వద్ద నమోదుచేయాలి. చైర్మన్, డైరెక్టర్ల పూర్తి వివరాలు సమర్పించాలి. ప్రమోటర్ పాన్ కార్డు జతచేయాలి. గత మూడేండ్ల బ్యాలెన్స్ షీట్లను సమర్పించాలి. ప్రాజెక్టులో ఓపెన్, కవర్డ్ పార్కింగ్ వివరాలు, ప్రమాదాల నుంచి తప్పించుకోవడానికి చేసిన ఏర్పాట్లు, వీధి దీపాలు, ప్రాజెక్టు డిజైన్, మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ సౌకర్యాలను తెలియజేయాలి. స్థానిక సంస్థల అనుమతులు పొందుపరుచాలి. ఫ్లోర్ ప్లాన్లు, స్ట్రక్చరల్, ఎలక్ట్రికల్ ప్లాన్ అందజేయాలి. స్థలం లీగల్ టైటిల్, ఎంకబరెన్స్ సర్టిఫికెట్, డెవలప్‌మెంట్‌కు తీసుకుంటే స్థల యజమానితో కుదుర్చుకున్న ఒప్పంద పత్రాన్ని జతచేయాలి. ట్రాక్ రికార్డ్, గత ప్రాజెక్టుల బకాయిలు, లిటిగేషన్లు వెల్లడించాలి. ఆయా సంస్థల వెబ్‌సైట్ లింక్ రెరాకు ఇవ్వాలి. ప్రాజెక్ట్ వివవరాలు నమోదుచేయడానికి.. స్థలం విస్తీర్ణం బట్టి, చదరపు మీటరుకు రూ.ఐదు నుంచి రూ.పదిహేను వరకు గరిష్ఠంగా రూ.7 లక్షలు చెల్లించాలి. వాణిజ్య సముదాయాలకైతే చదరపు మీటరుకు రూ.20- 25, గరిష్ఠంగా రూ.10 లక్షలు చెల్లించాలి. ప్లాట్లను అభివృద్ధి చేస్తే చదరపు మీటరుకు రూ.5, గరిష్ఠంగా రూ.2 లక్షలు చెల్లించాలి. 2017 జనవరి 1 తర్వాత ప్రారంభమైన నిర్మాణాల్లో అమ్ముడైన ఫ్లాట్ల సొమ్ములో 70 శాతాన్ని బ్యాంకు ఖాతా తెరిచి జమచేయాలి. ఆ సొమ్మును నిర్మాణానికి వినియోగించాలి. రియల్‌ఎస్టేట్ ఏజెంట్లు కూడా పేర్లను నమోదు చేసుకోవాలి. 30 రోజుల్లో అనుమతి లభిస్తుంది. ఐదేండ్ల వరకు కాలపరిమితి ఉంటుంది. వ్యక్తిగతంగా ఏజెంటుగా నమోదుకు రూ.5,000, సంస్థగా నమోదుకు రూ.25,000 చెల్లించాలి

స్పష్టంగా నిబంధనలు

ఫ్లాట్లను కొనుగోలు చేసేటప్పుడు కార్పెట్ ఏరియాతోపాటు వరండా/బాల్కనీ/టెర్రస్ ఏరియా, కామన్ ఏరియాల్లో వచ్చే వాటాను సేలబుల్ ఏరియాగా పరిగణిస్తారు. డెవలపర్లకు చేసే చెల్లింపుల్లో 70 శాతాన్ని ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలో జమచేయాలి. 30 శాతాన్ని స్థలం విలువగా పరిగణించాలి. స్థలం విలువగా లీజు చార్జీలు, వడ్డీ, మార్కెటింగ్, బ్రోకరేజీ వ్యయం, లీగల్ చార్జీలు, స్థల యజమానులకు చెల్లించే అడ్వాన్సులు, రిజిస్ట్రేషన్‌కు చెల్లించే స్టాంప్ డ్యూటీ, నాలా చార్జీలను పరిగణిస్తారు. డెవలపర్లు ఇకపై ఏకపక్షంగా ఒప్పంద పత్రాలను రాసుకోవటాన్ని రెరా అంగీకరించదు. ఇకపై ఈ పత్రంలో ఫ్లాటు, అపార్టుమెంట్‌కు సంబంధించి ఫ్లాటు నంబరు, విస్తీర్ణం, బ్లాకు, ఫ్లోర్ నంబరు, పార్కింగ్ వివరాలు, సొమ్ము చెల్లింపు విధానం, ఏర్పాటుచేసే వస్తువులు.. ఇలా ప్రతి అంశాన్ని పొందుపర్చాలి. డెవలపర్లు నిర్మాణాన్ని కొనుగోలుదారులకు అప్పగించాక, ఐదేండ్లపాటు నిర్మాణ లోపాలకు బాధ్యత వహించాలి. ప్రతి అపార్ట్‌మెంట్‌లో లిఫ్టులు, శానిటరీ, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్ సామగ్రిపై ఉత్పత్తిసంస్థలు అందజేసే వారెంటీని అపార్ట్‌మెంట్ సంఘానికి బదిలీ చేయాలి. ప్రమోటర్లు ఫ్లాట్లను అందజేయడంలో ఆలస్యం చేస్తే, ఎస్‌బీఐ మార్జినల్ లెండింగ్ రేటు, ప్లస్ రెండు శాతం జరిమానా అందజేయాలి.

కొనుగోళ్లలో ఇబ్బందులకు చెక్



కొనుగోలుదారులకు రక్షణ, నిర్మాణరంగాన్ని ప్రోత్సహించేలా రెరా నిబంధనలు ఉన్నాయి. దీంతో రాష్ట్ర నిర్మాణ రంగంలో నయా జోష్ నెలకొంటుంది. ఇండ్లను కొనేవారికి ఇబ్బందుల్లేకుండా చట్టాన్ని రూపొందించారు. నిర్మాణరంగంలో స్టార్టప్ సంస్థలకు ప్రోత్సాహాన్ని అందించాలి.

- శేఖర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు, క్రెడాయ్ నేషనల్

పారదర్శక విధానం

ప్రభుత్వ తాజా నిర్ణయంతో నిర్మాణరంగంలోకి పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుంది. రెరా నిబంధనల్లో ప్రతి అంశం పారదర్శకంగా ఉంది. నిర్మాణ సంస్థలకు, కొనుగోలుదారులకు ఉపయోగపడేలా చట్టం ఉంది. ఇకపై నిర్మాణరంగం అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుంది.

-జే వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్



గురువారం రంగారెడ్డి రావిర్యాల హార్డ్‌వేర్ పార్క్‌లో కల్యాణి-రాఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ కంపెనీని ప్రారంభిస్తున్న రాష్ట్ర ఐటీ మంత్రి కే తారకరామారావు. చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు

రక్షణ హబ్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి...

అమలు చేస్తున్నామని చెప్పారు. పైరవీలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా 15రోజుల్లో అనుమతులనిస్తున్నామని వివరించారు.

మీ పాలసీ గొప్పగా ఉంది..

ఇజ్రాయెల్ రాయబారి డానియల్ కార్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పరిశ్రమల పాలసీ గొప్పగా ఉందన్నారు. ఐటీ మంత్రి కేటీఆర్ పరిశ్రమల పురోభివృద్ధికోసం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. కల్యాణి గ్రూప్ చైర్మన్ బాబా ఎన్ కల్యాణి మాట్లాడుతూ టీఎస్ ఐపాస్ కారణంగానే రాఫెల్ కల్యాణి అడ్వాన్స్‌డ్ సిస్టమ్ యూనిట్‌ను కేవలం 10 నెలల్లోనే ఏర్పాటు చేయగలిగామన్నారు. ఈ యూనిట్‌లో భారత సైన్యానికి అవసరమయ్యే యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణి వ్యవస్థలను తయారు చేయనున్నారు. రూ.60 కోట్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే ఈ పరిశ్రమ 1300 మందికి ఉపాధి కల్పిస్తుందన్నారు. భారత దేశంలో రక్షణ రంగానికి సేవలు అందిస్తున్న మొట్టమొదటి ప్రైవేటు సంస్థ తమదేనని చెప్పారు. భారత ప్రభుత్వ మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దీన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పాపారావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఐటీ కార్యదర్శి జయేశ్‌రంజన్, రాజేందర్ భాటియా, రాఫెల్ సంస్థ సీఈవో యొవ్‌హార్ ఎవెన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మృతికి సీఎం కేసీఆర్ సంతాపం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కామారెడ్డి నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మృతికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సంతాపం తెలిపారు. పోలీస్ లాంఛనాలతో విఠల్‌రెడ్డి అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

నేటినుంచి డీ ఫార్మసీ కౌన్సెలింగ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని డీ ఫార్మసీ కాలేజీల్లో సీట్ల భర్తీకి శుక్రవారం కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్నది. ముందుగా విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించనున్నారు. శుక్ర, శనివారాల్లో వెబ్ కౌన్సెలింగ్ ఉంటుంది. ఆగస్టు 8న సీట్లు కేటాయిస్తామని కౌన్సెలింగ్ కన్వీనర్ ఏ వాణీప్రసాద్ తెలిపారు. కౌన్సెలింగ్‌కోసం హైదరాబాద్‌లోని సాంకేతిక విద్యాభవన్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, వరంగల్‌లోని ఎంజీఎం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్లగొండల్లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటుచేశారు.

ముహూర్తం

సూర్యోదయం: 6.00 గంటలకు

సూర్యాస్తమయం: 6.44 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋుతువు, శ్రావణ మాసం, శుక్లపక్షం ద్వాదశి సాయంత్రం 6.55 వరకు, తదుపరి త్రయోదశి, నక్షత్రం: మూల రాత్రి 9.03 వరకు తదుపరి పూర్వాషాఢ, అమృత ఘడియలు: మధ్యాహ్నం 1.54 నుంచి 3.30 వరకు, రాహుకాలం: ఉదయం 10.47 నుంచి మధ్యాహ్నం 12.22 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 8.33 నుంచి 9.24 వరకు, తిరిగి మధ్యాహ్నం 12.48 నుంచి 1.38 వరకు, వర్జ్యం: తె. 3.11 నుంచి 4.47 వరకు.



గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో టీఆర్ఎస్ ఎంపీలు కల్వకుంట్ల కవిత, జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బిగాల గణేశ్‌గుప్తా, కే విద్యాసాగర్‌రావు, బాజిరెడ్డి గోవర్ధన్, పుట్ట మధు, షకీల్, జగిత్యాల నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి సంజయ్‌కుమార్ తదితరులు

పసుపు బోర్డుకు ప్రధాని సానుకూలం!

మొదటిపేజీ తరువాయి...

మాట్లాడుతూ పసుపు బోర్డు ఏర్పాటుకోసం గత మూడేండ్లుగా కృషి జరుపుతున్నానని, అసోం, మహారాష్ట్ర, కేరళ సీఎంల మద్దతులేఖలను సేకరించి ప్రధానికి అందచేశామని చెప్పారు. మద్దతు లేఖకోసం త్వరలో తమిళనాడు సీఎంను కూడా కలుస్తానని చెప్పారు. పసుపు బోర్డు కోసం గతేడాది కూడా ఇదే రోజు ప్రధానికి విజ్ఞప్తి చేశామని, కేంద్ర వాణిజ్య మంత్రి నిర్మలా సీతారామన్‌తో పలుమార్లు చర్చించామని తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో ఒక ప్రైవేటు బిల్లును కూడా పెట్టామని కవిత గుర్తుచేశారు. తాజా సమావేశంలో ఎమ్మెల్యేల అభిప్రాయాలను ప్రధాని తెలుసుకున్నారని, ఆయన స్పందనను చూస్తే తప్పకుండా సానుకూల నిర్ణయం తీసుకుంటారన్న నమ్మకం కలిగిందని అన్నారు. జాతీయ బోర్డును దేశంలో ఎక్కడ నెలకొల్పినా అభ్యంతరం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా కవిత చెప్పారు. జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను పూర్తిగా మినహాయించాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు.

పసుపు పంటకు పరిశోధనలు కరువు..

పసుపు సాగులో ఇప్పటికీ రెండువందల ఏండ్లనాటి పద్ధతులే పాటిస్తున్నారని, దిగుబడి పెంచడానికి కొత్త వంగడాలేవీ ఉనికిలోకి రాలేదని, పరిశోధనపై దృష్టి లేదని వివరించారు. మార్కెట్‌లో మద్దతు ధర లేక రైతులు నష్టపోతుండగా కేంద్రం పసుపును దిగుమతి చేసుకోవడం మరింత నష్టానికి కారణమవుతున్నదన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుతో విత్తనాలు మొదలు మార్కెట్ వరకు అనేక దశల్లో పరిశోధనలు, నూతన పరిజ్ఞానాన్ని వినియోగించడం, పసుపులో కర్క్యుమిన్ శాతాన్ని పెంచడం, నాణ్యతను పెంచేలా పరిశోధనలు జరుపడానికి వీలవుతుందని తెలిపారు.

పసుపు ఉత్పత్తిలో తెలంగాణకు ప్రత్యేక స్థానం..

దేశంలోని 13 రాష్ట్రాల్లో ప్రతి ఏటా సుమారు 10.56 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తి అవుతూ ఉంటే ఇందులో 25% తెలంగాణలోనే ఉందని కవిత చెప్పారు. దేశవ్యాప్తంగా 2012-13లో 9.86 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగితే 2016-17 నాటికి 10.51 లక్షల టన్నులకు చేరుకుందన్నారు. 2012-13లో 88,513 టన్నులు వివిధ దేశాలకు ఎగుమతి చేస్తే 2016-17 నాటికి 1.16 లక్షల టన్నులకు చేరుకుందని వివరిచారు. ఇదే సమయంలో దిగుమతులు 2012-13లో 2,495 టన్నులు (రూ. 21.73 కోట్లు) ఉండగా, 2016-17 నాటికి 14,150 టన్నులకు పెరిగాయని తెలిపారు.

నిధులు విడుదల చేయండి...

రాష్ట్ర సమస్యలపై పలువురు కేంద్రమంత్రులను కలిసి చర్చించినట్టు కవిత చెప్పారు. విద్యుత్ మంత్రిత్వశాఖ నుంచి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రూ. 314 కోట్లు మంజూరు, జగిత్యాలలో కేంద్ర ప్రభుత్వ ఏకలవ్య పాఠశాల ఏర్పాటు, గిరిజన ప్రాంతాల రోడ్డు కనెక్టివిటీ పెంపు, నిజామాబాద్ అర్బన్ పరిధిలో 100 ఎకరాల పార్కుకు నిధులు, పర్యావరణ అనుమతులపై ఆయా మంత్రులను కలిశామన్నారు. గల్ఫ్ బాధితుల అంశం మీద విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మా స్వరాజ్‌తో శుక్రవారం భేటీ కానున్నామని చెప్పారు.

'రాఖీ హెల్మెట్'కు ప్రధాని ప్రశంస..

రాఖీ పండుగ సందర్భంగా ఎంపీ కవిత ఇచ్చిన 'హెల్మెట్' సందేశాన్ని ప్రధాని ప్రశంసించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అహ్మదాబాద్ నగరంలో 'తప్పనిసరి హెల్మెట్' విధానాన్ని అమలుచేసినందువల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని ప్రధాని ప్రస్తావించారు. రాఖీ హెల్మెట్ సందేశానికి చాలా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ఎంపీలు ట్వీట్ ద్వారా కవితకు అభినందనలు తెలిపారు.

ఎంపీ కవితకు కర్ణాటక సీఎం అభినందనలు

'సిస్టర్ ఫర్ చేంజ్' పేరిట ఎంపీ కల్వకుంట్ల కవిత చేపడుతున్న కార్యక్రమాన్ని అభినందిస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ట్వీట్ చేశారు. 'మీరు చేపడుతున్న ప్రచారం ఎంతో మంది ప్రాణాలను కాపాడే విధంగా ఉంద'ని అందులో సిద్దరామయ్య పేర్కొన్నారు.



10న ఎస్సారెస్పీ పునరుజ్జీవ సభ

మంత్రి ఈటలకు పర్యవేక్షణ బాధ్యత



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వద్ద ఎస్సారెస్పీ పునరుజ్జీవ సభ ఈ నెల పదిన జరుగనున్నది. ఈ సభ ఏర్పాట్ల పర్యవేక్షణ బాధ్యతను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్‌కు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అప్పగించారు. ఎస్సారెస్పీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులను సమన్వయం చేసి సభను విజయవంతం చేయాలని ఆదేశించారు.

సీబీసీఎస్ అమలుకు ప్రత్యేక కమిటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని అన్ని డిగ్రీ, పీజీ కాలేజీల్లో చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం (సీబీసీఎస్)ను సమర్థంగా అమలు చేయడంపై రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ దృష్టి సారించింది. అందుకోసం ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం జేఎన్టీయూహెచ్‌తోపాటు ఇతర యూనివర్సిటీల్లో కూడా సీబీసీఎస్ విధానం కొనసాగుతున్నది. దాని అమలులో కొన్నిరకాల సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించి పకడ్బందీగా సీబీసీఎస్‌ను అమలుపరుచాలని విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య ఆదేశించారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి, వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ వెంకటాచలం, ప్రొఫెసర్ మల్లేశం, యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులను త్వరలోనే ప్రకటిస్తామని విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి పేర్కొన్నారు.

లైబ్రరీసైన్స్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సర్టిఫికెట్ కోర్స్ ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో ప్రవేశానికి రాష్ట్ర గ్రంథాలయశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 9వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఐదు నెలల వ్యవధిగల ఈ కోర్సు తరగతులు ఈ నెలలోనే ప్రారంభమవుతాయి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీసైన్స్ కాచిగూడ, జ్ఞానసాయి లైబ్రరీసైన్స్ ఇన్‌స్టిట్యూట్ జడ్చర్ల, నవీన్ వివేకానంద కాలేజీ ఆఫ్ లైబ్రరీసైన్స్ దిల్‌సుఖ్‌నగర్‌లో కోర్సులను నిర్వహించనున్నారు. దరఖాస్తులు కూడా అక్కడే లభిస్తాయి. ఇంటర్ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్మీడియట్‌లో సాధించిన మార్కులను అనుసరించి సీట్ల కేటాయింపు ఉంటుంది. డిగ్రీ చేసిన వారికి ఐదు మార్కులు, పీజీ చేసిన వారికి పది మార్కులు అదనంగా కలుపుతారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో కోర్సులను నిర్వహిస్తారు.

నాయీబ్రాహ్మణులకు వృత్తి నైపుణ్య శిక్షణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నాయీబ్రాహ్మణులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఆగస్టు 8న హెయిర్ స్టైల్, బ్యుటీషియన్, అధునాతన యంత్రాల ప్రదర్శన, డెమో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాఖ్య ఓ ప్రకటనలో తెలిపింది. బేగంపేట ప్యాలెస్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మంత్రులు జోగురామన్న, ఈటల రాజేందర్ ప్రారంభిస్తారు. ప్రతీ జిల్లా నుంచి వృత్తి నైపుణ్యం కలిగిన 20మందితో పాటు హైదరాబాద్ నుంచి 100 మందిని పంపించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారులను కోరినట్లు సమాఖ్య సభ్యులు తెలిపారు. ఉచిత భోజనం, వసతి సదుపాయాలు ఉంటాయని నిర్వాహకులు చెప్పారు.

ప్రైవేటు వైద్య కళాశాలల్లో

3,140 సీట్లు

బీ, సీ క్యాటగిరీ సీట్ల వివరాలను వెల్లడించిన కేఎన్‌యూహెచ్‌ఎస్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశాలల్లో మొత్తం సీట్లు, మేనేజ్‌మెంట్ కోటా (బీ క్యాటగిరీ), ఎన్‌ఆర్‌ఐ కోటా (సీ క్యాటగిరీ) కింద భర్తీ చేసే సీట్ల సంఖ్యను కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (కేఎన్‌యూహెచ్‌ఎస్) గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. మైనార్టీ, నాన్ మైనార్టీ వైద్య, డెంటల్ కళాశాలల్లో మొత్తం 3,140 సీట్లకుగాను బీ క్యాటగిరీ సీట్లు 758, సీ క్యాటగిరీ సీట్లు 469గా నిర్ణయించినట్లు అధికారులు ప్రకటించారు. ఇందులో ప్రైవేటు నాన్ మైనార్టీ వైద్య కళాశాలల్లో మొత్తం 1,700 సీట్లకుగాను బీ క్యాటగిరీలో 268, సీ క్యాటగిరీలో 258 సీట్లు, ప్రైవేటు మైనార్టీ వైద్య కళాశాలల్లో మొత్తం 400 సీట్లకుగాను బీ క్యాటగిరీలో 127, సీ క్యాటగిరీలో 61, దంతవైద్య కళాశాలల్లో మొత్తం 1,040 సీట్లకుగాను బీ క్యాటగిరీలో 353, సీ క్యాటగిరీలో 150 సీట్లు భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు.

కళాశాలల వారీగాసీట్ల వివరాలు:

వైద్య కళాశాల పేరు	జిల్లా	మొత్తం సీట్లు	బీ క్యాటగిరీ	సీ క్యాటగిరీ
ప్రైవేటు నాన్ మైనార్టీ వైద్య కళాశాలలు				
మమత మెడికల్ కళాశాల	ఖమ్మం	150	-	23
కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్	నల్లగొండ	200	-	30
మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్	రంగారెడ్డి	100	1	15
ఎమ్మెన్నార్ మెడికల్ కళాశాల	సంగారెడ్డి	100	31	15
ఎస్వీఎస్ మెడికల్ కళాశాల	మహబూబ్‌నగర్	100	16	15
చల్మెడ ఆనంద్‌రావు మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్	కరీంనగర్	150	38	23
ఫాతిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్	కరీంనగర్	200	69	30
భాస్కర మెడికల్ కళాశాల	మొయినాబాద్	150	22	23
అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్	హైదరాబాద్	100	-	15
మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్	రంగారెడ్డి	150	39	23
కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్	హైదరాబాద్	150	-	23
మహేశ్వర మెడికల్ కళాశాల	మెదక్	150	52	23
ప్రైవేటు మైనార్టీ వైద్య కళాశాలలు				
షాదాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్	హైదరాబాద్	100	52	23
డెక్కన్ కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్	హైదరాబాద్	150	50	23
వీఆర్కే మహిళా మెడికల్ కళాశాల	హైదరాబాద్	100	35	15
ప్రైవేటు నాన్ మైనార్టీ దంత వైద్య కళాశాలలు				
ఎస్వీఎస్ దంత వైద్య కళాశాల	మహబూబ్‌నగర్	100	35	15
ఎమ్మెన్నార్ దంత వైద్య కళాశాల	సంగారెడ్డి	100	35	15
కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్	నల్లగొండ	100	34	15
మమత దంత వైద్య కళాశాల	ఖమ్మం	100	35	15
శ్రీసాయి కాలేజ్ ఆఫ్ డెంటల్ సర్జరీ	వికారాబాద్	100	35	15
ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్	సికింద్రాబాద్	40	7	-
పాణినీయ మహావిద్యాలయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్	హైదరాబాద్	100	32	15
మేఘన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్	నిజామాబాద్	100	35	15
మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్	హైదరాబాద్	100	35	15
బాలాజీ దంత వైద్య కళాశాల	రంగారెడ్డి	100	35	15
మల్లారెడ్డి దంత వైద్య మహిళా కళాశాల	హైదరాబాద్	100	35	15

రైతుకు సంపత్తి

అత్యధికంగా 17.47 లక్షల హెక్టార్లలో పత్తిసాగు

11.58 లక్షల హెక్టార్లలో ఆహారపంటలు

3.65 లక్షల హెక్టార్లలో వరినాట్లు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో పత్తిసాగు అంచనాలకు మించి 104 శాతానికి చేరుకుంది. గతేడాదితో పోలిస్తే 6.38 లక్షల హెక్టార్ల విస్తీర్ణం పెరిగింది. ఇది ఇంకా పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు పేర్కొంటున్నారు. కాగా ఆహారధాన్యాల సాగు గతేడాదితో పోలిస్తే కొంచెం తగ్గింది. రాష్ట్రంలో వానాకాలంలో పంటల సాధారణ సాగు విస్తీర్ణం 43.24 లక్షల హెకార్లు కాగా ఇప్పటివరకు 32.17 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. ఇందులో అత్యధికంగా 17.47 లక్షల హెక్టార్లలో పత్తిని వేశారు. ఇప్పటివరకు పంటలు వేసిన విస్తీర్ణంలో 55.78 శాతం పత్తే కావడం గమనార్హం. గతేడాది ఇదే సమయానికి పత్తి సాగు విస్తీర్ణం 11.8 లక్షల హెక్టార్లు. గతేడాది ప్రభుత్వ సూచన మేరకు రైతులు ఇతర పంటలపై దృష్టిసారించారు. వానాకాలంలో ఆహారధాన్యాల సాధారణ సాగు విస్తీర్ణం 19.48 లక్షల హెక్టార్లు కాగా, ఇప్పటివరకు 11.58 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. పప్పుధాన్యాల సాధారణ సాగు విస్తీర్ణం 4.22 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 3.42 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. గతేడాది ఇదే కాలానికి 5.73 లక్షల హెక్టార్లలో పప్పుధాన్యాలు సాగుచేశారు. జలాశయాలు, చెరువుల్లో వరదనీరు చేరకపోవడంతో ఈ సీజన్‌లో ఇంకా వరి నాట్లు ఊపందుకోలేదు. వరి సాధారణ సాగు విస్తీర్ణం 9.34 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటివరకు 3.65 లక్షల హెక్టార్లలో మాత్రమే నాట్లుపడ్డాయి. ఇది సాధారణ సాగు విస్తీర్ణంలో 37 శాతం మాత్రమే. రాష్ట్రంలో 584 మండలాలకుగాను 144 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైందని వ్యవసాయశాఖ గురువారం వెల్లడించిన వివరాలు స్పష్టం చేస్తున్నాయి. 254 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా 183 మండలాల్లో అధిక వర్షపాతం కురిసింది. మూడు మండలాల్లో తీవ్ర వర్షాభావం నెలకొన్నది.

చిన్నారుల కండ్లకు మెరుగైన రక్షణ

మైన్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకున్న తొలిరాష్ట్రంగా గుర్తింపు

అత్యుత్తమ ఒప్పందమని ప్రశంసించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చిన్నారుల కంటిపాపలకు మరింత రక్షణ కల్పించేందుకు సిద్ధమైంది. ప్రపంచ ప్రఖ్యాత మైక్రోసాఫ్ట్‌తో జట్టుకట్టి క్లౌడ్, అనలిటిక్స్ డాటా సేవలను ఉపయోగించుకొని చిన్నారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని నిర్ణయించింది. జాతీయ ఆరోగ్యమిషన్‌లో భాగంగా రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం కింద మైక్రోసాఫ్ట్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఫర్ ఐ కేర్ (మైన్)తో కృత్రిమ మేధస్సు ఆధారంగా రూపొందిన సాంకేతికతతో చిన్నారుల్లో అంధత్వాన్ని అరికట్టేందుకు సన్నద్ధమైంది. తద్వారా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న మొదటిరాష్ట్రంగా నిలిచింది. 2016 నవంబరులో మైక్రోసాఫ్ట్‌తో ఒప్పందం కుదుర్చుకొని సాంకేతిక బాటలో ముందుకు నడిచేందుకు సిద్ధమైంది. ఒప్పందం అనంతరం మైక్రోసాఫ్ట్ ఆధ్వర్యంలోని బృందం.. పైలట్ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాల్లో పుట్టిన శిశువు మొదలుకొని ఏడేండ్ల వయసు గల వారిని అధ్యయనం చేసింది. పాఠశాలల్లో విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ సారథ్యంలోని అడ్వాన్స్‌డ విధానం ద్వారా పలు పరీక్షలు నిర్వహించారు. ఇందులో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా పిల్లల్లో అంధత్వ శాతం పెరుగుతున్నదని తేలింది. అనంతరం మైక్రోసాఫ్ట్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కలిసి మైన్ ప్రాజెక్టుపై గత డిసెంబరులో కార్యాచరణ మొదలుపెట్టాయి. అంధత్వ నివారణ, ఇతరత్రా అంశాలపై అత్యున్నత సాంకేతికత ఆధారంగా కండ్ల వ్యాధుల గురించి అధ్యయనం చేశాయి. ఈ ఒప్పందం సందర్భంగా రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 'సామాన్యుల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు టెక్నాలజీ ఉపయోగపడటం అనేది మా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. ఇందులోభాగంగా తాజా కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వైద్యసేవలకు ముందుకు సాగడం హర్షణీయం. మైన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకున్న మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలువడం సంతోషకరం. ఈ పరిజ్ఞానంతో ముందుకుసాగడం ద్వారా భవిష్యత్‌లో మన యువతలో కండ్ల వ్యాధులను నివారించేందుకు అత్యుత్తమ అవకాశం దొరుకుతుంది' అని అన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా క్లౌడ్ మేనేజింగ్ డైరెక్టర్ అనల్ బన్సాలీ మాట్లాడుతూ క్లౌడ్ కంప్యూటింగ్, అడ్వాన్స్ టెక్నాలజీ విషయంలో తెలంగాణ ప్రభుత్వంతో జట్టుకట్టడం సంతోషంగా ఉన్నదని, ఆరోగ్యపరమైన అంశాల్లో, సాంకేతికతను సామాన్యుల జీవితంలో చేర్చడంపై తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావడం ప్రశంసనీయమని అన్నారు. ఎల్వీ ప్రసాద్ ఐటీ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ జీఎన్ రావు మాట్లాడుతూ అత్యుత్తమ ఆరోగ్య ప్రమాణాలను ప్రజలకు అందించేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఒప్పందంపై ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, మైక్రోసాఫ్ట్ ఇండియా జనరల్ మేనేజర్ సంజీవ్ గుప్తా హర్షం వ్యక్తంచేశారు.

పబ్లిక్ నోటీసు

హైదరాబాద్‌లోని గౌరవ జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్,
హైదరాబాద్ బెంచ్ ఎదుట,
సి.పి. (సిఎఎ) నం. 133/230/హెచ్‌డిబి/2017

కంపెనీల చట్టం, 2013లోని విషయంలో
మరియు
స్కీమ్ ఆఫ్ ఎరేంజ్‌మెంట్ విషయంలో
మరియు
కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 230 రీడ్ విత్ సెక్షన్ 232 మరియు కంపెనీల చట్టం 2013లోని ఇతర వర్తించే నిబంధనల విషయంలో
మరియు
ఎడిల్‌విస్ బిజినెస్ సర్వీసెస్ లిమిటెడ్ విషయంలో ("డీమెర్జ్‌డ్ కంపెనీ")
మరియు
ఎడిల్‌క్యాప్ సెక్యూరిటీస్ లిమిటెడ్ విషయంలో ("రిజల్టింగ్ కంపెనీ)
మరియు
వాటి సంబంధిత వాటాదారులు

మెస్సర్స్ ఎడిల్‌క్యాప్ సెక్యూరిటీస్ లిమిటెడ్ అనేది కంపెనీల చట్టం, 1956 కింద నమోదు చేయబడిన కంపెనీ. దీని రిజిస్టర్డు కార్యాలయం 2వ అంతస్తు, ఎంబి టవర్స్, ప్లాట్ నం. 5, రోడ్డు నం. 2, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500034, తెలంగాణ చిరునామాలో ఉంది;
దీనికి అధీకృత సంతకందారు శ్రీ శేఖర్ ప్రభుదేసాయ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

.... ఫిర్యాదుదారు/రిజల్టింగ్ కంపెనీ

ఫిర్యాదు నోటీసు

మెస్సర్స్ ఎడెల్‌విస్ బిజినెస్ సర్వీసెస్ లిమిటెడ్, మెస్సర్స్ ఎడెల్‌క్యాప్ సెక్యూరిటీస్ లిమిటెడ్ మరియు వాటి యొక్క సంబంధిత వాటాదారులు స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ మంజూరు కోసం కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230, 232 మరియు ఇతర వర్తించే నిబంధనల కింద కంపెనీ ఫిర్యాదును పిటిషనర్ కంపెనీ 3 జులై, 2017న దాఖలు చేయగా 1 ఆగస్టు, 2017న స్వీకరించబడింది. సదరు ఫిర్యాదుపై హైదరాబాద్‌లోని గౌరవ జాతీయ కంపెనీలా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఎదుట 24 ఆగస్టు, 2017న విచారణ జరుగుతుంది.

సదరు ఫిర్యాదుకు మద్దతు ఇవ్వాలని/వ్యతిరేకించాలని కోరుకునే వ్యక్తి ఎవరైనా తాను లేదా తన యొక్క అడ్వొకేట్ సంతకం చేసిన అభ్యంతరాలను పేరు మరియు చిరునామాతో ఫిర్యాదుదారుల అడ్వకేట్‌కి, ఫిర్యాదుపై విచారణ జరగనున్న తేదీకి రెండు రోజుల ముందుగా చేరేలా పంపవలెను. ఫిర్యాదును వ్యతిరేకించే అతను/ఆమె, అందుకు గల కారణాలను తెలియజేయాలి లేదా అతని/ఆమె అఫిడవిట్ కాపీని సదరు నోటీసుతో పాటు సమర్పించాలి. ఫిర్యాదు కాపీ ఏ వ్యక్తికైనా అవసరమైన పక్షంలో నిర్ణీత చార్జీలు చెల్లించిన మీదట, ఈ కింద సంతకం చేసిన వ్యక్తి సమర్పిస్తారు.

వి.ఎస్.రాజా మరియు వి.బి.రాజా
ఫిర్యాదుదారు తరఫు అడ్వొకేట్‌లు
చిరునామా: నం. 106, ధనుంజయ టవర్స్,
రోడ్డు నం. 1, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034
ఫోన్: 9849120947
ఈమెయిల్: vsrajuco@rediffmail.com

తేదీ: 2 ఆగస్టు, 2017
స్థలం: హైదరాబాద్

7 లక్షలు దాటిన టీఆర్‌ఎస్వీ సభ్యత్వాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా టీఆర్‌ఎస్వీ సభ్యత్వాలు 7.17లక్షలకు చేరుకున్నాయి. ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రక్రియ పూర్తి కావస్తుండగా.. వృత్తి విద్యా కాలేజీలపై దృష్టిపెట్టారు. సభ్యత్వ నమోదు పూర్తయిన కళాశాలల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రక్రియ పూర్తిచేసేందుకు నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకరు, జిల్లాస్థాయిలో పాత జిల్లాల ప్రాతిపదికగా రెండు జిల్లాలకు ఒక సమన్వయకర్తను నియమించారు.

జ్ఞాపకాలు నెమరువేసుకున్న స్పీకర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తన కుమారుడి వివాహానికి తెలంగాణ భవన్ సిబ్బందిని ఆహ్వానించేందుకు శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి గురువారం భవన్‌కు వెళ్లారు. భవన్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. స్పీకర్‌గా ఉండటంతో మూడేండ్లుగా పార్టీ కార్యాలయానికి దూరంగా ఉన్నారు. ఆయన తొలుత తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం తనకు సేవలు అందించిన సిబ్బందిని పలుకరించారు. స్పీకర్‌కు ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్‌రెడ్డి స్వాగతం పలికారు.

బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణానికి 3.50 కోట్లు మంజూరు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కరీంనగర్‌లో బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.50 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జీ అశోక్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిధులతో మౌలిక వసతులు కల్పించనున్నారు.

ఆర్థిక వ్యవహారాలపై స్టీరింగ్ కమిటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ శైలేందర్‌కుమార్‌జోషి అధ్యక్షతన స్టీరింగ్ కమిటీని గురువారం ఏర్పాటైంది. ఈ కమిటీ ఆర్థికశాఖలో పాలనపరమైన సంస్కరణలు, సచివాలయంలోని శాఖలు, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్లు, ప్రాంతీయ, జిల్లా, యూనిట్ కార్యాలయాల అధికారులకు ఆర్థిక అధికారాల బదలాయింపు, ఖర్చులకు సంబంధించి పర్యవేక్షిస్తుంది. రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బీఆర్ మీనా, జీయేడీ ప్రిన్సిపల్ కార్యదర్శి అదరసేనా, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు, పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్థికశాఖ జాయింట్ సెక్రటరీ సీహెచ్‌వీ సాయిప్రసాద్‌లను కమిటీ సభ్యులుగా నియమించింది.



ఢిల్లీలో గురువారం వెంకయ్యనాయుడు నివాసంలో ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు

వెంకయ్యనాయుడికి టీఆర్‌ఎస్ మద్దతు

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా రామ్‌నాథ్ కోవింద్‌కు మద్దతు ఇచ్చినట్టుగానే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం ఎన్డీయే తరపున పోటీచేస్తున్న వెంకయ్యనాయుడికి టీఆర్‌ఎస్ ఎంపీలు సంపూర్ణ మద్దతు తెలిపారు. గురువారం ఉదయం ఢిల్లీలో ఆయన నివాసంలో కలిసిన ఎంపీలు.. శనివారం జరిగే పోలింగ్‌లో మద్దతుగా ఉంటామని స్పష్టంచేశారు. టీఆర్‌ఎస్ లోక్‌సభాపక్ష నేత జితేందర్‌రెడ్డి నేతృత్వంలో ఎంపీలు వినోద్‌కుమార్, కల్వకుంట్ల కవిత, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సీతారాంనాయక్, జీ నగేశ్, మల్లారెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, డీ శ్రీనివాస్ తదితరులంతా వెంకయ్యనాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగుదేశం ఎంపీలు, వైసీపీ ఎంపీలు కూడా ఆయనకు మద్దతు ప్రకటించారు.



ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న మాదిగ సంఘాల నేతలు

మాదిగలను విస్మరిస్తే బీజేపీని వదలం

తెలంగాణ, ఏపీ మాదిగ సంఘాల హెచ్చరిక

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: మాదిగలకు సామాజిక న్యాయం చేసేలా ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి, నిర్లక్ష్యం చేసిన బీజేపీకి వచ్చే ఎన్నికల్లో పుట్టగతులు లేకుండా చేస్తామని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి హెచ్చరించారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన మాదిగ సంఘాల జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల మాదిగ సంఘాలను ఒక్క దగ్గరికి చేర్చి హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ బతికి ఉంటే ఎప్పుడో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, మాదిగలకు సామాజిక న్యాయాన్ని అందజేసి ఉండేవారని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సదస్సులో మాదిగ మహిళా జాతీయ అధ్యక్షురాలు పెబ్బె జీవన మాదిగ, తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు, ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దండు వీరయ్య, మాదిగ జేఏసీ అధ్యక్షుడు రాయికంటి రాందాస్, వినాయకరావు, తప్పెట్ల శ్రీరాములు, సింగిరెడ్డి పరమేశ్వర్ పాల్గొన్నారు.

కేంద్ర బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతు

మంత్రి జోగు రామన్న స్పష్టీకరణ

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బీసీ బిల్లుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు సంపూర్ణంగా ఉంటుందని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగురామన్న స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను మంత్రి జోగురామన్న గురువారం తన నివాసంలో ఆవిష్కరించారు. కేంద్ర బీసీ బిల్లుకు సీఎం కేసీఆర్ పూర్తి మద్దతు ప్రకటించారని, ఈ మేరకు ప్రధానిని ప్రత్యక్షంగా కలిసి మద్దతు విషయాన్ని తెలిపారని చెప్పారు. కేంద్ర బీసీ కమిషన్ బిల్లుకు రాజ్యాంగ హక్కులు కల్పించడం వల్ల బీసీలకు రావాల్సిన ప్రయోజనాలు, రిజర్వేషన్లు, ఉద్యోగ నియామకాల్లో ఒక హక్కుగా ప్రాధాన్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు భిక్షపతి, దుర్గయ్యగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో 'అపెడా' పర్యటన

హైదరాబాద్: రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ సంస్థ(టీఎస్‌ఎస్‌వోసీఏ)కు గుర్తింపు ఇవ్వడంపై శ్రీధరన్ నేతృత్వంలోని అపెడా(అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ పుడ్‌ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ అథారిటీ) బృందం గురువారం క్షేత్రస్థాయిలో నల్లగొండ జిల్లా వెలిమినేడులో పర్యటించింది. సేంద్రియ పద్ధతుల్లో సాగుచేస్తున్న పంటలను పరిశీలించింది. త్వరలోనే గుర్తింపు వస్తుందని రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కేశవులు 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు.



పాకిస్థాన్‌లో నియంతలంతా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతే, పౌర ప్రభుత్వాలు నాశనం చేశాయి. పాక్‌లో మిలిటరీ పాలన అభివృద్ధికోసమే వచ్చింది. ప్రజలు ఇప్పుడు కూడా మిలిటరీ పాలన కోరుతున్నారు. ప్రజల డిమాండ్ మేరకే మిలిటరీ తిరుగుబాటు చేసింది.

పర్వేజ్ ముషరఫ్, పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు

తల్లి పాలు పసిపిల్లలకు మొదటి వాక్సిన్ వంటివి. తల్లిపాలతోనే శిశువుకు రోగనిరోధకశక్తి పెరుగుతుంది. స్వయం శక్తితో మనగలుగుతుంది. భారత్‌లో యాభై శాతం మంది తల్లులు పాలు ఇవ్వటం లేదు. దీంతో పిల్లల ఆరోగ్యం బాగుండకపోవటమే కాదు, తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా ఉన్నది.



డాక్టర్ టెడ్రోస్ అధ్నోమ్ గెబ్రేసస్, ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్


చరిత్రలో నేడు



1777

మొట్టమొదట 'సర్కస్'ను ప్రారంభించిన బ్రిటిష్ మిలిటరీ అధికారి ఫిలిప్ ఆస్ట్లే.

1821



'ది సాటర్‌డే ఈవినింగ్ పోస్ట్' పత్రిక ప్రచురణ ప్రారంభం.



1972

50వేల ఆసియా వాసులను బహిష్కరించిన ఉగాండా నియంత ఈదీ అమీన్.

ఈ మధ్య ప్రైవసీ (గోప్యత) గురించి పెద్ద ఎత్తున చర్చ సాగుతున్నది. ప్రతి విషయానికీ, ప్రభుత్వ, ప్రైవేటు సేవలకూ ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయటంతో ఈ చర్చకు తావు ఏర్పడింది. దీన్ని పలువురు వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలోనే వ్యక్తికి ఆహారం ప్రధానమా?, వ్యక్తిగత స్వేచ్ఛా హక్కు ప్రధానమా అన్న చర్చ కూడా చేస్తున్నారు. ఏదేమైనా నాగరిక సమాజంలో వ్యక్తిగత స్వేచ్ఛ కీలకమైనదని అందరూ గుర్తించాలి.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

వెనిజులాలో కొద్ది నెలలుగా సాగుతున్న ప్రజాందోళనలు, దేశవ్యాప్త సమ్మెల నుంచి బయటపడేందుకు అధ్యక్షుడు నికోలస్ మదురో ఎన్నికల తతంగాన్ని ముందుకుతెచ్చారు. ఈ ఎన్నికల ద్వారా రాజ్యాంగాన్ని తిరగరాసే అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నాడని ప్రతిపక్షాలు ఆరోపిస్తూ ఎన్నికలను బహిష్కరిస్తున్నాయి. అయినా పంతానికి పోయి ఎన్నికలు నిర్వహిస్తున్న మదురోకు ప్రజామోదం ఉండదన్నది సత్యమే. తీవ్రమైన ఆర్థిక మాంద్యం నెలకొని వెనిజులా అన్నింటా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వతీరు సమంజసంగా లేదు. అందరికీ ఆమోదయోగ్య కార్యాచరణతో ముందుకుపోవటమే వెనిజులా సంక్షోభానికి పరిష్కారం.

ది హిందూ

అమెరికా తమాషా!

రష్యాపై అమెరికా ఆంక్షలు విధించింది! ఇప్పటికే రష్యాపై అమెరికా ఆంక్షలు ఉన్నాయి. అవి క్రిమియాను ఆక్రమించుకున్న నేపథ్యంలో విధించినవి. ఇప్పుడు మరో దఫా ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షల బిల్లు చట్టసభల నుంచి దేశాధ్యక్షుడు ట్రంప్ బల్లమీదికి రాకముందే రష్యా తన వంతుగా స్పందించింది. 755 మంది అమెరికా దౌత్య సిబ్బందిని వెనక్కు పిలిపించుకోవాలని కోరింది. గతంలో అమెరికా 55 మంది రష్యన్లను తిప్పి పంపినందుకు ఇది ప్రతిచర్య. అమెరికా ఆంక్షలు విధించడం, దీనికి రష్యా దీటుగా స్పందిస్తూ ఉండటం- ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అయితే సంచలన వార్త అయ్యేది. ఏనుగులు కొట్లాడుకుంటే పచ్చగడ్డి మాదిరిగా తాము నలిగిపోతామనే భయం ప్రపంచ దేశాలకు ఉండేది. కానీ ఇప్పుడు ప్రపంచ దేశాలు తమాషా చూస్తున్నాయి! ఇప్పుడు పోరాటం సాగుతున్నది అమెరికా, రష్యా మధ్య కాదు. ఘనత వహించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు, అమెరికా చట్టసభలకు మధ్య సాగుతున్నది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నిక కాకముందు నుంచే రష్యాతో తెరచాటు సంబంధాలు పెట్టుకున్నారని ప్రపంచమంతా కోడై కూస్తున్నది. తమ దేశ ఎన్నికలలో రష్యా తలదూర్చిందనేది అమెరికా చట్టసభల ఆగ్రహం. ట్రంప్ సొంత పార్టీకి చెందిన రిపబ్లికన్లు కూడా ఆయనకు అండగా నిలువలేదు. ఉభయసభలు రష్యా, ఇరాన్, ఉత్తర కొరియాపై ఆంక్షలు విధించే బిల్లును ఆమోదించాయి. దేశాధ్యక్ష హోదాలో ట్రంప్ దీనిని వీటో చేయవచ్చు. కానీ ఆయన పరిస్థితి బాగా లేదు. ఇష్టం లేకున్నా తప్పనిసరై ఆంక్షల బిల్లుపై సంతకం పెట్టారు. ఆయన సంతకం పెట్టగానే అధ్యక్ష భవనం బిల్లును తప్పు పడుతూ ప్రకటన విడుదల చేసింది. బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమైనదని, ఇతర దేశాలతో వ్యవహరించే దేశాధ్యక్షుడి రాజ్యాంగాధికారాలకు కత్తెర వేస్తున్నదని విమర్శించింది. ట్రంప్ కూడా బిల్లు లోపభూయిష్టమైనదంటూ తన అయిష్టతను వ్యక్తం చేశారు.

అమెరికా గతంలో ఇతర దేశాలపై ఆంక్షలు విధించడం ఇప్పటి పరిస్థితికి భిన్నంగా సాగింది. దేశాధ్యక్షుడు తనకున్న కార్యనిర్వాహక అధికారంలో భాగంగా ఆంక్షలు విధించడం వల్ల, అవసరమైతే వాటిని ఎత్తివేసే అధికారం ఆయనకు ఉండేది. కానీ ఇప్పుడు రష్యాపై ఆంక్షలను ఎత్తివేయాలని ట్రంప్ అనుకుంటే, ముందుగా చట్టసభల ఆమోదం పొందవలసి ఉంటుంది. ట్రంప్ రష్యాకు అనుకూలురు అనే అభిప్రాయం అమెరికాలో స్థిరపడిన నేపథ్యంలో చట్టసభలు అనుసరించిన విధానం ఆయనను అవమానించేదిగా ఉన్నది. ఆంక్షల గురించి స్పందిస్తూ 'ట్రంప్ అసమర్థ ఆటగాడు' అని రష్యా ప్రధాని మెద్వెదెవ్ వ్యాఖ్యానించారు. అమెరికా చట్టసభలు చొరవ చూపి విధించిన ఈ ఆంక్షల ప్రకారం- రష్యాతో వ్యాపారం చేసే ఇతర దేశాల సంస్థలపై కూడా ఆంక్షలు ఉంటాయి. అయితే మిత్రదేశాలతో చర్చించి విధించాలనే ఒక నిబంధన మాత్రం కొంత వెసులుబాటు కలిగిస్తున్నది. ఒకప్పుడు అమెరికా ఆంక్షలు విధిస్తే కాదనే ధైర్యం ప్రపంచ దేశాలకు ఉండకపోయేది. కానీ ఇప్పుడు అమెరికా విధించిన తాజా ఆంక్షల పట్ల యూరోపియన్ దేశాలే ఖాతరు చేసేటట్టు లేవు.

అమెరికా ఒక వ్యాపార సంస్థ కాదు. చట్టసభలు, న్యాయస్థానం, బలమైన రాష్ట్రాలు, స్థిరపడిన పరిపాలనా వ్యవస్థ ఉంటాయి. ఉదారవాద ప్రజాస్వామిక వ్యవస్థకు తాను కార్యనిర్వాహక అధ్యక్షుడినని, వ్యాపారానికి మించిన విలువలు ఉంటాయని ట్రంప్ గ్రహించవలసి ఉన్నది.

రష్యాకూ యూరప్ దేశాలకు మధ్య వాణిజ్య సంబంధాలు అల్లుకుపోయి ఉన్నాయి. రష్యా బాల్టిక్ సముద్రం మీదుగా జర్మనీకి సహజవాయువు పైప్‌లైన్‌ను నిర్మిస్తున్నది. ఈ పైప్‌లైన్ యూరప్ దేశాల ఇంధన అవసరాలు తీర్చడంలో కీలకమైనది. అందువల్ల అమెరికా ఆంక్షలను జర్మనీ, ఇతర యూరప్ దేశాలు పట్టించుకోవడం లేదు. అమెరికా ఆంక్షలు ఇంధన రంగంలో రష్యాతో వాణిజ్యం నెరిపే ఈయూ కంపెనీలకు ఇబ్బందులు సృష్టిస్తాయని, తాము త్వరలో దీనిపై స్పందిస్తామని యూరోపియన్ కమిషన్ స్పష్టం చేసింది. ఫోర్బ్స్ పత్రికలో ఇటీవల ఓ వ్యాసకర్త అమెరికా బలం క్షీణిస్తున్నదని, పాశ్చాత్యా అనంతర ప్రపంచం ప్రారంభమైందని వివరించారు. అంతర్జాతీయ రాజకీయాలకు ఆసియా కేంద్రంగా మారుతున్నది.

ట్రంప్‌కు దేశాధ్యక్ష పదవి చేపట్టిన తరువాత ఆ పదవికి ఉండే పరిమితులు తెలిసివచ్చినయి. 'నేను భారీ వ్యాపార సామ్రాజ్యం నిర్మించాను కనుకనే ప్రజలు నన్ను దేశాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఇతర దేశాలతో లాభదాయకమైన ఒప్పందాలు ఎట్లా కుదుర్చుకోవాలో నాకు తెలుసు' అనేది ట్రంప్ వాదన. కానీ ట్రంప్ వైఖరికి ఆయన ఆస్థానంలోనే మద్దతు కరువైంది. అధికారంలోకి రాగానే అనేక మందిని పదవుల నుంచి తొలిగించారు. అనేకులు ఆయన వద్ద పనిచేయడానికి ఇష్టపడక పదవులు వదులుకున్నారు. ఇప్పుడు పరిస్థితి మరింత చేజారి, ట్రంప్ మాట చెల్లుబాటు కావడం లేదని ఆయన అనుచరులే ఒప్పుకుంటున్నారు. ట్రంప్ సౌదీ అరేబియాకు ఆయుధాలు అమ్మిన ఆనందంలో ఆ దేశం ఖతార్‌పై ఆంక్షలు విధిస్తే మద్దతు ఇచ్చారు. కానీ అమెరికా విదేశాంగ శాఖ మాత్రం- ట్రంప్‌తో నిమిత్తం లేకుండా దూరదృష్టితో- సౌదీ అరేబియా, ఖతార్ మధ్య సమతుల్యం పాటిస్తూ మధ్యవర్తిత్వం వహిస్తున్నది. చట్టసభలు రష్యాపై ఆంక్షలు విధించడం కూడా ట్రంప్‌ను పక్కన పెట్టి రష్యాను కట్టడి చేయాలనే. ఖైదీలను చిత్రహింస పెట్టాలని ట్రంప్ అంటే, రక్షణ మంత్రి జేమ్స్ మాటిస్ ఇందుకు భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. పాలస్తీనాపై ట్రంప్ వాదనకు భిన్నంగా రెండు దేశాల (ఇజ్రాయెల్, పాలస్తీనా) విధానం కొనసాగుతుందని ఐరాసలో రాయబారి ప్రకటించారు. అమెరికా రుణ విధానంపై కూడా ఆయన అధికారులు బహిరంగంగా విభేదించారు. అమెరికా ఒక వ్యాపార సంస్థ కాదు. చట్టసభలు, న్యాయస్థానం, బలమైన రాష్ట్రాలు, స్థిరపడిన పరిపాలనా వ్యవస్థ ఉంటాయి. ఉదారవాద ప్రజాస్వామిక వ్యవస్థకు తాను కార్యనిర్వాహక అధ్యక్షుడినని, వ్యాపారానికి మించిన విలువలు ఉంటాయని ట్రంప్ గ్రహించవలసి ఉన్నది.

జనగళం

వినూత్నమైన ఆలోచన

నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవితగారు చేపట్టిన రాఖీ సందర్భంగా 'హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం వినూత్నంగా ఉన్నది. ఈ రాఖీ సందర్భంగా ప్రతి ఒక్క చెల్లి తమ అన్న ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరిగా బహుమతిగా ఇవ్వాలి. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది యువకులు తమ ప్రాణాలను కోల్పోతూ కుటుంబీకులకు శోకం మిగులుస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీ కవితగారు చేస్తున్న 'హెల్మెట్ పంపిణీ'కార్యక్రమం దేశవ్యాప్తంగా ఆకర్షిస్తున్నది. ప్రతి ఒక్క చెల్లి తమ తమ అన్నయ్యలకు రాఖీతో హెల్మెట్ కూడా బహుమతిగా ఇవ్వాలి.

- నందగిరి కమలాకర్, బీబీనగర్

మనోభావాలను కించపరుచవద్దు

ఏటీసీ డాట్ కాం అనే కంపెనీ గణేషుడి బొమ్మను టాయ్‌లెట్ సీటుపై పెట్టడం పట్ల అమెరికాలో పెద్ద దుమారం చెలరేగింది. ఇలా హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా బహుళ జాతి కంపెనీలు ప్రవర్తించటం పరిపాటి అయ్యింది. ఈ విధమైన చర్యలకు బహుళజాతి కంపెనీలు మానుకుంటే మంచిది.

- చామంతి అనిల్, సిద్దిపేట

అభినందనీయం

పండుగలు ఒక జాతిని పునరుత్తేజం చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. అలాగే ప్రజల జీవన వైభవాలను, సమైక్యతను చాటిచెప్పుతాయి. అందుకనే తెలంగాణ ప్రభుత్వం పండుగలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం. కులమతాలకతీతంగా ప్రజలందరి ఆకాంక్షలకు అనుగుణంగా పండుగల నిర్వహణకు పూనుకోవడం శ్లాఘనీయం.

- రాజు వన్నెల, కోరుట్ల, జగిత్యాల

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@namasthetelangaana.com Fax-040-23291118

విశ్లేషణ

బ్రాడ్ ప్లూమర్

పర్యావరణ పరిరక్షణకు ప్రతీక

పశ్చిమ ఉగాండాలో మైదాన ప్రాంతంలోనూ, అడవుల్లోనూ చెట్ల నరికివేత పెద్ద ముప్పును తెచ్చింది. వాతావరణంలో తీవ్ర మార్పులు చోటు చేసుకోవటమే కాకుండా, అడవిలోని జంతువులు ముఖ్యంగా ఉగాండాకే ప్రత్యేకమైన చింపాంజీలు కనిపించకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. అడవులు తరిగిపోవటమనేది ప్రధానంగా రెండు విధాలుగా జరుగుతున్నది. సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల్లో రైతులు తమ భూముల్లోని చెట్లను నరికివేటం పరిపాటిగా మారింది. అలాగే ప్రజల దైనందిన అవసరాలు, వినియోగాల కోసం, వంటకోసం, బొగ్గు తయారీ కోసం చెట్ల నరికివేత అనేది నిత్యం కొనసాగింది.

అడవుల్లోని జీవవైవిధ్యం పూర్తిగా దెబ్బతిన్నది. అడవుల్లోని చింపాంజీలు ఊళ్లమీద పడ్డాయి. ఫలితంగా ఎంతో ప్రాముఖ్యం గల చింపాంజీలు అదృశ్యమయ్యే పరిస్థితి ఏర్పడింది.

ఈ పరిస్థితుల్లోంచి అడవుల పునరుద్ధరణ అనేది ఒక ఉద్యమంగా చేపట్టాలి. అయితే అడవుల పునరుద్ధరణ అనేది ప్రపంచవ్యాప్తంగా ఇవ్వాళ అవసరమైన బృహత్తర కార్యంగా చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కనిపించటం లేదు. ఈ సందర్భంలో ఉగాండాలో అడవుల పునరుద్ధరణకు చేపట్టిన విధానం అందరికీ అనుసరణీయంగా ఉన్నది. అడవుల పెంపకాన్ని పెంచే విధానాలపై అధ్యయనం, పరిశోధన చేసే ఓ బృందం ఉగాండాలో పర్యటించింది. అక్కడ చాలా తక్కువ ఖర్చుతో, ప్రజల భాగస్వామ్యం, అతి తక్కువ ఖర్చుతో అడవుల పునరుద్ధరణ విజయంతంగా అమలు జరుగుతున్న తీరు అబ్బురపర్చింది. ఉగాండాలో అడవులు, చెట్ల సంరక్షణకు తీసుకున్న చర్యలు ఈ విధంగా ఉన్నాయి. అక్కడ రైతులు తమ వ్యవసాయ భూముల్లోని చెట్లను నరికివేయకుండా ప్రతి ఒక్కరికీ కొంత సొమ్ము చెల్లించారు. దీంతో వారు తమ తమ పంట పొలాల్లోని చెట్లను సంరక్షిస్తున్నారు. ఇలా ప్రతి ఒక్కరూ తమ భూముల్లోని చెట్లను సంరక్షించుకుంటే ఆ ప్రాంతమంతా పచ్చదనంతో నిండిపోయింది. ఈ విధానం గురించి 'సైన్స్' పత్రికలో అచ్చువేసి ప్రపంచవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేశారు. పర్యావరణ పరిరక్షణకు ఇది అతి తేలికైన, ఆచరణాత్మకమైన పద్ధతిగా అందరి మన్ననలను పొందుతున్నది. వెనుకబడిన దేశాల్లోని పేదలకు కొంత మొత్తంలో చెల్లించి అడవుల సంరక్షణ, పునరుద్ధరణకు పూనుకోవటం అనుసరించదగిన విధానంగా ముందుకువచ్చింది. ఈ విధానంతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నది అర్థమవుతున్నది. ఈ నేపథ్యంలోనే ఐక్యరాజ్యసమితి 'రెడ్ ప్లస్' అనే సంస్థను ప్రారంభించి పర్యావరణ పరిరక్షణకు పూనుకుంటున్నది. ఈ సంస్థకు కావలసిన నిధులను సంపన్నుల నుంచి నిధుల రూపేణా సేకరించి పేద దేశాల్లోని రైతులకు వన సంరక్షణ కోసం చెల్లించేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నార్వే, జపాన్ లాంటి దేశాల్లోని ధనవంతులు వెయ్యికోట్ల డాలర్లను ఐక్యరాజ్యసమితి రెడ్‌ప్లస్ సంస్థకు అందజేశారు. ఈ విధానంతో పేద దేశాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో పదిశాతం అడవుల నరికివేత తగ్గిపోయింది.

ప్రజలు ముఖ్యంగా పేదలు అడవులు నరికి నిత్యజీవిత వినియోగానికి ఉపయోగించుకోవటం, తగులబెట్టడం తగ్గిపోవటంతో కార్బన్‌డై ఆక్సైడ్ విడుదల గణనీయంగా తగ్గిపోయింది. దీంతో వాతావరణం కాలుష్యం కావటం కూడా తగ్గుముఖం పట్టింది. పర్యావరణ పరిరక్షణకు చెల్లించే మొత్తాలతో ఇది సాధ్యమైంది. అయితే ఈ విధానంపై అనేక ప్రశ్నలు, అనుమానాలున్నాయి. రైతులకు చెల్లించిన మొత్తాన్ని తీసుకున్న తర్వాత వారు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటారా? వారు తమ పొలా ల్లోని చెట్లను నరికివేయకుండా, ఇతరుల భూముల్లోని చెట్లను నరికివేస్తే ఎలా? అన్నది ఉండనే ఉన్నది.

అయితే దీనిపై అధ్యయనం చేస్తున్న నార్త్ వెస్టన్ యూనివర్సిటీ ఆర్థికవేత్త సీమా జయచంద్రన్.. రైతులకు వనరక్షణ కోసం చెల్లిస్తున్న మొత్తాలు సద్వినియోగమవుతున్నాయో, లేదో నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలంతా ఆ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా ప్రోత్సహించాలన్నారు. ఆ క్రమంలో ఉగాండాలోని ఉత్తర కిబాలే జిల్లాలోని 60 గ్రామాల్లో అధ్యయనం చేశారు. ఆ గ్రామాల్లోని రైతులు చెట్లు నరికివేయకుండా ఉండేందుకు అందుకున్న మొత్తంతో వారు తమ భూముల్లోని చెట్లను నరికివేయకుండా సంరక్షించుకున్నారు. గతంతో పోలిస్తే ఈ గ్రామాల్లో పచ్చదనం చాలా మెరుగైన స్థాయికి చేరుకున్నది.

పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకుంటున్న అనేకానేక చర్యల్లో ఇది అత్యంత చవకైనదని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే రెండు సంవత్సరాల్లో గ్రామీణ ప్రాంతాల్లో వస్తున్న మార్పులతో వాతావరణంలోకి చేరుతున్న బొగ్గుపులుసు వాయువు కూడా బాగా తగ్గిపోతున్నది. దీన్ని పర్యావరణ సంరక్షణ సంస్థ కూడా ధృవీకరించింది. పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న ఈ చర్యలు సోలార్ ప్యానెళ్లను వాడుతున్న ధనిక దేశాల్లో కన్నా ఈ విధానంతో తక్కువ ఖర్చు, ఎక్కువ ఉపయోగం ఉన్నదని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇలాంటి విధానాన్ని నిరంతరం సర్వత్రా కొనసాగిస్తే పర్యావరణానికి ఎంతో ఉపకరణంగా ఉంటుంది. కాకుంటే రైతులు తమ భూముల్లో చెట్ల నరికివేతను నిలిపివేసి, వాటి సంరక్షణకు కట్టుబడి ఉండేట్లు చైతన్యం చేయాలి. అయితే జరుగుతున్న అధ్యయనాలన్నీ చెబుతున్నదేమంటే.., పర్యావరణ పరిరక్షణకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో తీసుకుంటున్న చర్యలకన్నా, వెనుకబడిన దేశాల్లో చిన్న మొత్తాలతో చేపడుతున్న చర్యలే మంచి ఫలితాలిస్తున్నాయి. ఇదే ఇప్పుడు అందరూ గుర్తించాలి.

అలాగే రైతులు, భూమి సొంతదారులకు ఇస్తున్న చిన్న మొత్తాలు అనేవి రైతులు చేస్తున్న పనికి లాభసాటిగా ఉండాలి. చెట్లను నరికి అమ్ముకుంటే వచ్చే మొత్తం కన్నా, చెట్లను సంరక్షిస్తే ఎక్కువ లాభసాటిగా ఉండాలి. లేకుంటే లాభసాటిగా ఉండే చెట్ల నరికివేతకు పాల్పడే అవకాశం ఉన్నది. అయితే ఎక్కువ శాతం రైతులు తమ భూముల్లోని చెట్లను నరికివేయటంతోనే ఆదాయం పొందాలని చూడరు. కానీ చెట్ల పెంపకం, సంరక్షణతో అతనికి అమ్ముకున్న దానికన్నా లాభసాటిగా ఉండేవిధంగా సాయమందిస్తే మరింత ఆచరణాత్మకంగా, ప్రోత్సాహకరంగా ఉంటుంది. చెట్లను నరికి బొగ్గుకోసం అమ్ముకున్న దానికన్నా చెట్లను రక్షించుకుంటే లాభసాటిగా ఉంటుందన్నది అనుభవపూర్వకంగా చూపించగలగాలి. అలాంటి పరిస్థితుల్లోనే రైతులు తమ ఆవాసాల్లోని చెట్లను నరికివేయకుండా ఉంటారు. పర్యావరణానికి తోడుగా నిలుస్తారు.

అయితే ఈ విధానాలను దూరంగా ఉండి చూస్తే ఆచరణాత్మకంగా ఎలా అద్భుతాలు సాధిస్తుందో తెలుసుకునే అవకాశం తక్కువ. కానీ ప్రజలను చైతన్యపరిచి, భాగస్వాములను చేస్తే ఏదైనా సాధించవచ్చుని ఉగాండా ఉదంతం ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మలేరియా నిర్మూలనకు ఇంటింటికీ ఓ దోమ తెర ఇచ్చి ఎలాగైతే మలేరియాను పారదోలామో.., అలాగే ప్రజలను భాగస్వాములను చేయటం ద్వారా పర్యావరణ పరిరక్షణ తమ సొంతభూములనుంచే ప్రారంభిస్తారు. కాబట్టి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలన్నీ గ్రామీణ ప్రాంతం లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పేదలు భాగస్వాములయ్యేలా చేసి పచ్చదనాన్ని పెంచిపోషించుకోవచ్చు.

ఉగాండా ప్రభుత్వం పచ్చదనాన్ని పరిరక్షిస్తూ.. చింపాంజీలను సంరక్షించుకునే కార్యక్రమానికి పూనుకున్నది. ఈ క్రమంలోనే ఉగాండాలో 70 శాతం అటవీ సంపద అంతా మైదాన ప్రాంతాల్లోని రైతుల సొంత భూముల్లో ఉన్నది. ఈ పరిస్థితుల్లోనే రైతులకు చిన్నమొత్తాల సాయంతో చెట్లను రక్షించుకునే కార్యక్రమం రూపుదిద్దుకొని మంచి ఫలితం సాధించింది. ఇప్పుడు ఉగాండాలో చింపాజీలన్నీ తిరిగి అడవిబాట పట్టే పరిస్థితి ఏర్పడింది. అయితే ఇక్కడే ఒకటి గమనించాలి. అడవుల నరికివేతపై కఠినమైన చట్టాలు చేస్తే సరిపోదు. అవి పరిస్థితిని మార్చలేవు. పేదరికంతో ముడిపడి ఉండే సామాజిక సమస్యలను, సామాజిక కార్యాచరణతోనే ఎదుర్కోవాలి. క్షేత్రస్థాయిలో ప్రజల జీవన విధానం, సమస్యలు పునాదిగా వనసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమా లు రూపొందిస్తే వాటితో ఆశించిన విధంగా ఫలితాలు సాధించవచ్చు. ఈ దిశగా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమస్యలు ఎదుర్కొంటున్న దేశాలన్నీ ఆలోచించాలి. ఉగాండా ఆచరణాత్మక పద్ధతిని అనుసరించాలి.

(న్యూయార్క్‌టైమ్స్ సౌజన్యంతో)

క్షేత్రస్థాయిలో ప్రజల జీవన విధానం, సమస్యలు పునాదిగా వనసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు రూపొందిస్తే వాటితో ఆశించిన విధంగా ఫలితాలు సాధించవచ్చు. ఈ దిశగా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమస్యలు ఎదుర్కొంటున్న దేశాలన్నీ ఆలోచించాలి. ఉగాండా ఆచరణాత్మక పద్ధతిని ఆచరణలో పెట్టాలి.

స్వచ్ఛ రాజకీయాలకు ప్రతినిధి

నివాళి



డాక్టర్ వి.శంకర్

స్వాతంత్ర్య సమరయోధుడు, కామారెడ్డి నియోజకవర్గానికి తొలి ఎమ్మెల్యే జీడిపల్లి విఠల్‌రెడ్డి 95 ఏండ్ల వయసులో తనువు చాలించారు. ప్రచార ఆర్భాటాలకు ఆమడదూరంలో నిలిచే ఆయన మచ్చలేని రాజకీయాలకు ప్రతినిధి. ఆయన జీవితం విలువలతో కూడిన తొలితరం నేతలకు ప్రతీక. రాజకీయాలంటే నిస్వార్థంగా చేసే ప్రజాసేవ మాత్రమేనని నమ్మే విఠల్‌రెడ్డి తానెంచుకున్న పద్ధతిలో నడచుకునే అవకాశాలు కనిపించకపోడంతో రాజకీయాలనే వదులుకున్న నిజాయితీపరుడు.

విఠల్‌రెడ్డి ప్రస్తుత కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని ఫరీదుపేటలో జానకమ్మ, పాపిరెడ్డి దంపతులకు 1922లో జన్మించారు. వ్యవసాయమే జీవనోపాధి. స్వగ్రామంలో భూంరెడ్డి అనే ఉపాధ్యాయుడి దగ్గర ఓనమాలు దిద్దుకొని ఆయన ప్రోత్సాహంతో మిడిల్ ఫారం చదువడానికి అమ్మమ్మ ఊరైన సిరిసిల్లకు వెళ్లారు. హైస్కూల్ చదువు కోసం హైదరాబాద్‌లో అడుగుపెట్టి రెడ్డిహాస్టల్‌లో ఉంటూ అన్వర్-ఉల్-లూమ్ పాఠశాలలో చేరారు. హాస్టల్‌కు రెగ్యులర్‌గా వచ్చే గోల్కొండ పత్రికను చదివి విఠల్‌రెడ్డి ఎంతో స్ఫూర్తి పొందేవారు. ఆంధ్ర మహాసభల వార్తలు చదివి మిత్రులతో కర్తవ్యం గురించి చర్చించేవారు. కోఠీలో ఉన్న ఆర్య సమాజ మందిరంలో తరచుగా పండిత్ నరేంద్రజీ ప్రసంగాలు విని ఉత్తేజం పొందారు. అనంతర కాలంలో శాసనసభ్యునిగా ఎన్నికై అసెంబ్లీలో తాను ఎంతో ఆరాధించే నరేంద్రజీ పక్కన కూచోవడం గొప్ప అనుభూతిగా విఠల్‌రెడ్డి మురిసిపోయేవారు.

1947 ఆగస్టు 27న భిక్కనూరులో నిజాం ప్రభుత్వ గోదాంపై రైతులు చేసిన దాడి విఠల్‌రెడ్డి జీవితాన్ని ముఖ్యమైన మలుపుతిప్పింది. రెండో ప్రపంచయుద్ధ ప్రభావం వల్ల హైదరాబాద్ రాజ్యంలో ఆహారధాన్యాల కొరత ఏర్పడటంతో రైతుల నుంచి ప్రభుత్వం బలవంతంగా ధాన్య సేకరణ మొదలుపెట్టింది. సేకరించిన ధాన్యాన్ని భిక్కనూరు గోదాంలో భద్రపరిచి అటునుంచి రైలులో హైదరాబాద్ తరలించేవారు. ఆ అక్రమ లెవీ వల్ల రైతులు తిండిగింజలు దొరుకక నానా అవస్థలు పడ్డారు. అదే సమయంలో రజాకార్లు, పెత్తందారులకు రేషన్ సరుకులు పుష్కలంగా అందేవి. మరోపక్క నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో సాయుధపోరాటం ఉధృతంగా సాగుతున్నది. దీనికితోడు 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తమకు విముక్తి దొరుకకపోవడంతో తమ దుర్భర బతుకులకు నిజాం ప్రభుత్వమే కారణమని రైతులు తీవ్ర ఆగ్రహం చెందారు. తమ ఆకలి సమస్యకు ప్రభుత్వ గోదాం మీద దాడి చెయ్యడమే పరిష్కారంగా భావించారు.

ఆగస్టు 27 రాత్రి ఎర్రాపహాడ్‌లో సమావేశమైన రైతులు గడగొయ్యలను ఆయుధాలుగా ధరించి భిక్కనూరు, తాడ్వాయి, తలమడ్ల, జంగంపల్లి రైతులను చేర్చుకొని భిక్కనూరు చేరుకున్నారు. వందలాదిమంది మూకుమ్మడిగా దాడిచేసి తెల్లారేలోపు గోదాం మొత్తాన్ని లూటీ చేశారు.

అప్పుడు కామారెడ్డి పోలీస్ అధికారిగా రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ సోదరుడు అబ్బాస్ రజ్వీ పనిచేసేవాడు. క్రూరుడైన అతడు రైతులను బంధించి చిత్రహింసలు పెట్టాడు. నరకం చూపాడు. రైతుల దుస్థితి తెలుసుకున్న విఠల్‌రెడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి రైతులను పరామర్శించారు. వారి తరపున ఉచితంగా వాదించడానికి సిద్ధపడ్డారు. ఈ విషయం తెలిసి అబ్బాస్ రజ్వీ విఠల్‌రెడ్డిపై రాజద్రోహ నేరం మోపి అరెస్టుకు రంగం సిద్ధం చేశాడు. ఆయనపై సానుభూతి ఉన్న ఏఎస్సై రఘునాథ్‌సింగ్ పారిపొమ్మని విఠల్‌రెడ్డికి సలహా ఇచ్చాడు. కానీ ఆయన 'నేను రేపు పొద్దున్న తయారై ఉంటా. మీరు నా ఇంటికి వచ్చి అరెస్టు చేసుకోవచ్చు' అని ధైర్యంగా బదులిచ్చారు. అన్నట్లుగానే మర్నాడు విఠల్ రెడ్డిని అరెస్టు చేసి నిజామాబాదు జైలుకు తరలించారు. అప్పటికే అక్కడ వట్టికోట ఆళ్వారుస్వామి, చౌట్‌పల్లి హన్మంతరెడ్డి, రుక్మారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు శిక్ష అనుభవిస్తున్నారు.కొంత కాలానికి అదే జైలుకు తరలించబడ్డ ధాశరథి తన 'యాత్రాస్మృతి'లో చెప్పినట్లు 'దో రోటీ, బుర్రా భర్ దాల్'(రెండు రొట్టెలు, చిప్పలో పప్పు) ఆహారంగా ఇచ్చేవారు. అందులోనూ వివక్ష ఉండేది. దానికి నిరసనగా జైల్లోనే విఠల్‌రెడ్డితో పాటు మరికొందరు నిరాహారదీక్షకు పూనుకున్నారు. ఫలితంగా ఆ బృందం మొత్తం ఔరంగాబాద్ జైలుకు తరలించబడింది.

భారత ప్రభుత్వం చేపట్టిన పోలీస్ చర్యతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ విముక్తమై భారత యూనియన్‌లో చేరిపోయింది. అది జరిగిన పదిరోజులకు జైలునుంచి విడుదలైన విఠల్‌రెడ్డికి కామారెడ్డి ప్రజానీకం రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. విడుదల తర్వాత ఈ ప్రాంతంలో విఠల్‌రెడ్డి తిరుగులేని నాయకునిగా అవతరించారు. 1952లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. తన అనుచరులతో కలిసి ఆయన సైకిళ్లపై తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పల్లెల్లో, తాండాల్లో వారి గుడిసెల్లోనే ఉంటూ మక్కరొట్టె, గట్క, అంబలితో కడుపు నింపుకునేవారు. బూర్గుల రామకృష్ణారావు పార్టీ ఫండ్‌గా ఇచ్చిన 500 రూపాయలు ఎన్నికల ఖర్చులకు సరిపోయాయి. ఆ ఎన్నికల్లో విఠల్‌రెడ్డి ఘనవిజయం సాధించి, 30 ఏండ్లకే అసెంబ్లీలో అడుగుపెట్టారు. అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రవేశపెట్టిన భూసంస్కరణలు కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రాంతాల్లో కచ్చితంగా అమలయ్యేలా కృషి చేశారు. అందుకోసం అవగాహన సదస్సులు నిర్వహించారు. న్యాయపరమైన చిక్కులుంటే స్వయానా వాదించి ఉచితంగా న్యాయసహాయం అందించారు. పేదరైతులు భూములకు హక్కుదారులయ్యేలా పాటుపడ్డారు.

ఎమ్మెల్యే అయినా చదువుకోవాలనే జిజ్ఞాసతో విఠల్‌రెడ్డి ఉస్మానియా బీఏ కోర్సులో చేరారు. ఉదయం అసెంబ్లీకి, సాయంత్రం డిగ్రీ తరగతులకు హాజరయ్యేవారు. బస్సులోనే తిరిగేవారు. అట్లా బీఏ, ఎల్ఎల్‌బి పూర్తి చేశారు.

విఠల్ రెడ్డిది ముక్కుసూటి మనస్తత్వం. పార్టీ అంతర్గత సమావేశాల్లో తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా చెప్పేవారు. అవసరం కోసం లౌక్యంగా వ్యవహరించటం ఆయనకు నచ్చదు. అందుకే మారుతున్న రాజకీయాల్లో ఆయన ఇమడలేకపోయారు. 1957 ఎన్నికల్లో పోటీ చేయనని బహిరంగంగా ప్రకటించి సంచలనం సృష్టించారు. ఎవరెంత బతిమిలాడినా తాను ఆ ఎన్నికల్లో టికెట్ తీసుకోలేదు. కానీ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా వెంకట్రాంరెడ్డి పేరు సూచించి, ఆయనను గెలిపించుకున్నారు. పదవిలో లేకపోయినా విఠల్‌రెడ్డి మరో పదేండ్లపాటు ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండేవారు. ఆయన మాటకు పార్టీలోనూ, ప్రజల్లోనూ ఎంతో విలువుండేది. అందుకే ఆయన మిత్రులు ఆయను 'అన్ క్రౌన్‌డ్ కింగ్' అని పిలిచేవారు. 1967 తర్వాత క్రమంగా రాజకీయాలకు దూరమై వృత్తి, కుటుంబానికే అంకితమైపోయారు. అయితే సేవాకార్యక్రమాలకు ఎన్నడూ దూరం కాలేదు. ఇద్దరు కొడుకులు, నలుగురు బిడ్డలు సంతానం గల విఠల్‌రెడ్డి తన పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారు. 32 ఏండ్ల కిందట మరణించిన భార్య భూపుత్రమ్మ పేరుమీద ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

నిస్వార్థ రాజకీయనాయకునిగా, నెహ్రూ వంటి మహానేతలతో పరిచయమున్నా భేషజాలకు పోకుండా సామాన్యుడిగా, ఎవరికీ తలవంచని ధీరునిగా బతికారు ఆయన. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే అచ్చమైన, స్వచ్ఛమైన మనిషిగా 95 ఏండ్ల పాటు పూర్ణ జీవితం గడిపిన విఠల్ రెడ్డి నేటి తరానికి స్ఫూర్తిదాత.

(ఇటీవల మరణించిన జీడిపల్లి విఠల్‌రెడ్డి అంత్యక్రియలు నేడు కామారెడ్డిలో జరుగుతాయి)



నిస్వార్థ రాజకీయనాయకునిగా, నెహ్రూ వంటి మహానేతలతో పరిచయమున్నా భేషజాలకు పోకుండా సామాన్యుడిగా, ఎవరికీ తలవంచని ధీరునిగా, ఎందరికో విద్యా ప్రదాతగా ఎంత ఎదిగినా ఒదిగి ఉండే అచ్చమైన, స్వచ్ఛమైన మనిషిగా 95 ఏండ్ల పాటు పూర్ణ జీవితం గడిపిన విఠల్ రెడ్డి నేటి తరానికి స్ఫూర్తిదాత.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078, Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.

పాక్‌లో నియంతల పాలనే బెస్ట్

పౌర ప్రభుత్వాలు దేశాన్ని నాశనం చేశాయి • బీబీసీ ఇంటర్వ్యూలో ముషారఫ్



ఇస్లామాబాద్: నియంతల (ఆర్మీ చీఫ్‌ల) పాలనలో భారత్‌పై పాక్ ప్రాబల్యం అధికంగా ఉండేదని, పౌర ప్రభుత్వాల పాలనలో అంతా నాశనమైందని పాకిస్థాన్ మాజీ సైనిక పాలకుడు, నియంత పర్వేజ్ ముషారఫ్ అన్నారు. ఆర్మీ చీఫ్‌లు అయూబ్‌ఖాన్, జనరల్ జియా ఉల్‌హక్ పాలనలోనే పాక్ సరైన మార్గంలో నడిచిందన్నారు. బుధవారం బీబీసీ ఉర్దూ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత్‌కు వ్యతిరేకంగా ముషారఫ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎన్నికైన నవాజ్ షరీఫ్ భారత్‌తో సంబంధాలు అంటూ పలు అంశాల్లో పైచేయి సాధించలేక పోయారని ఆరోపించారు. నియంతల పాలనలో ఆసియా దేశాలు ఎంతో ప్రగతి సాధించాయని అభిప్రాయపడ్డారు. ఆర్మీ చీఫ్‌ల పాలనలోనే తమకు న్యాయం జరుగుతుందని ప్రజలు భావించారని, వారి అభీష్టం మేరకు తాను 1999లో తిరుగుబాటు చేశానని ముషారఫ్ తెలిపారు. ప్రజల చేత ఎన్నికైన నేతలు దేశాన్ని నాశనం చేయగా, ఆర్మీ చీఫ్‌లు మాత్రం ప్రజా హక్కులను రక్షించారన్నారు. 2001 నుంచి 2008 వరకు పాకిస్థాన్ అధ్యక్షుడిగా కొనసాగిన ముషారఫ్.. ప్రస్తుతం దుబాయ్‌లో తలదాచుకుంటున్నారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి 2007లో అత్యవసర పరిస్థితిని ప్రకటించడం దేశద్రోహం, మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో హత్య కేసు సహా అనేక ఆరోపణలను ముషారఫ్ ఎదుర్కొంటున్నారు.

తరగతి గదిలోకి సెల్‌ఫోన్ తీసుకెళ్లరాదు

ప్రభుత్వ టీచర్లకు హర్యానా సర్కార్ ఆదేశం

చండీగఢ్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తరగతి గదిలోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదని హర్యానా ప్రభుత్వం ఆదేశించింది. అయితే విద్యాపరమైన అంశాలను విద్యార్థులకు వివరించడానికి సెల్‌ఫోన్ అవసరమని భావిస్తే ముందుగా పాఠశాల హెడ్‌మాస్టర్ అనుమతి తీసుకొని తరగతి గదిలోకి తీసుకెళ్లవచ్చని సూచించింది. సెల్‌ఫోన్‌ను తరగతి గదిలోకి తీసుకెళ్లడానికి గల కారణాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపింది. ఎవరైనా ఉపాధ్యాయులతో అత్యవసరంగా మాట్లాడాలంటే హెడ్‌మాస్టర్ వద్ద ఉన్న సెల్‌ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొంది. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వస్తాయని వివరించింది.



కశ్మీర్‌లో కేబుల్‌కారు సేవలు పునఃప్రారంభం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో ప్రఖ్యాతిగాంచిన కేబుల్‌కారు సర్వీసు గురువారం తిరిగి ప్రారంభమైంది. కశ్మీర్‌లోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతం గుల్‌మార్గ్.. కేబుల్‌కారు సర్వీసులకు పేరుగాంచింది. అయితే గత జూన్‌లో జరిగిన కేబుల్‌కారు ప్రమాదంలో ఏడుగురు మృతిచెందారు. దీంతో దాదాపు నెల రోజుల నుంచి ఈ సర్వీసును నిలిపివేశారు. ప్రస్తుతం తిరిగి ప్రారంభించారు. ఆకాశంలో తేలియాడేలా ప్రయాణించే ఈ సర్వీసును పునఃప్రారంభించడంపై అధికారులు మాట్లాడుతూ గురువారం చాలా మంది పర్యాటకులు, స్థానికులు కేబుల్‌కారు సేవలను వినియోగించుకున్నారని చెప్పారు. మళ్లీ ప్రమాదం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని, సేవలు ప్రారంభమైన అనంతరం తనిఖీలు కూడా చేశామని పేర్కొన్నారు.

రాజ్యసభ ఎన్నికల్లో నోటాపై స్టే ఇవ్వలేం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: గుజరాత్‌లో రాజ్యసభ ఎన్నికల్లో నోటా (ఏ అభ్యర్థికీ వేయకుండా ఉండే అవకాశం) అమలుపై స్టే విధించాలన్న కాంగ్రెస్ నేత విజ్ఞప్తిని సుప్రీంకోర్టు గురువారం తిరస్కరించింది. గుజరాత్‌లోని మూడు రాజ్యసభ స్థానాలకు నిర్వహించే ఎన్నికల్లో నోటా అవకాశాన్ని కల్పిస్తూ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. దీనిని వ్యతిరేకిస్తూ గుజరాత్ కాంగ్రెస్ విప్ శైలేశ్ మనుభాయ్ పర్మార్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ దీపక్ మిశ్రా, అమితవరాయ్, ఏఎం ఖాన్‌విల్కార్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. నోటా నిర్ణయం రాజ్యాంగబద్ధమైనదా కాదా అని తెలుసుకునేందుకు నోటీసులు జారీచేసి, విచారణ జరుపుతామని, ఎలాంటి స్టే ఇవ్వలేమని స్పష్టంచేసింది. నోటా అవినీతిని ప్రోత్సహిస్తుందన్న న్యాయవాది వాదనలను కోర్టు తోసిపుచ్చింది.

చైనాతో ప్రతిష్టంభనను ఎలా తొలిగిస్తారు?

- ప్రభుత్వాన్ని నిలదీసిన విపక్షం
- పొరుగుదేశం దూకుడును ప్రదర్శిస్తే తామంతా ప్రభుత్వం వెంటే ఉంటామని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 3:





గురువారం రాజ్యసభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సభ్యుడు ఆనంద్‌శర్మ, కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్

ప్రభుత్వానికి స్థిరమైన విదేశాంగ విధానం లేదని ప్రతిపక్షం విరుచుకుపడింది. సరిహద్దుల్లో చైనాతో నెలకొన్న ప్రతిష్టంభనను ఎలా పరిష్కరించబోతున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేసింది. రాజ్యసభలో గురవారం 'భారత విదేశాంగ విధానం, వ్యూహాత్మక భాగస్వాములతో సంబంధాలు' అంశంపై చర్చ జరిగింది. ఒకవేళ చైనా 'అసాధారణ దూకుడు' వైఖరిని అవలంబిస్తే ప్రతిపక్షాలన్నీ ప్రభుత్వం వెంటే ఉంటాయని సభ్యులందరూ స్పష్టం చేశారు. ఎటువంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు దేశాన్ని సైనికపరంగా మరింత బలోపేతం చేయాలని సూచించారు. మోదీ ప్రభుత్వం పొరుగుదేశాలతో ఉన్న సత్సంబంధాలను చెడగొడుతున్నదని వారు ఆరోపించారు. పాకిస్థాన్‌ను ఒంటరిని చేసే క్రమంలో భారత్ ఒంటరి కాకుండా చూసుకోవాలని హితవు చెప్పారు. కాంగ్రెస్ సభ్యుడు ఆనంద్ శర్మ చర్చను ప్రారంభిస్తూ మన భాగస్వామ్య దేశాలతో సంబంధాల విషయంలో సమతుల్యత పాటించాలని పేర్కొన్నారు. భారత విదేశాంగ విధానం బలహీనపడరాదని లేదా పక్కదారిపట్టరాదని చెప్పారు. చైనాతో ప్రతిష్టంభనను ప్రస్తావిస్తూ పొరుగుదేశం అసాధారణ రీతిలో దూకుడును ప్రదర్శిస్తున్నదని, ఆ దేశంతో దౌత్య మార్గాలు మూసుకుపోతున్నట్టు కనిపిస్తున్నదని అన్నారు. ఈ విషయంలో దౌత్యపరమైన పరిష్కారానికి అవకాశమివ్వాలని ఆనంద్‌శర్మ చెప్పారు. తన దాడిని ప్రధానిపై ఎక్కుపెడుతూ, అస్తానా (కజక్‌స్థాన్), హాంబర్గ్ (జర్మనీ)లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశాల సందర్భంగా ఏం మాట్లాడారో ఇంతవరకు వెల్లడించలేదని విమర్శించారు. ఇటువంటి కీలక సమయంలో ప్రధాని మౌనంగా ఉండరాదని అన్నారు. పాకిస్థాన్‌ను ఏకాకిని చేశామని గొప్పలు చెప్పడం మానుకోవాలని కాంగ్రెస్ నేత చెప్పారు. భారత్, పాక్ మధ్య మధ్యవర్తిత్వానికి చైనా ముందుకురావడం ఆందోళనకరమని అన్నారు.

చర్చలతోనే 'డోక్లాం' పరిష్కారం

ద్వైపాక్షిక చర్చల ద్వారా మాత్రమే డోక్లాం వివాదాన్ని పరిష్కరించుకోవాలని ప్రయత్నిస్తున్నామే తప్ప యుద్ధం కోరుకోవడం లేదని విదేశాంగశాఖ మంత్రి సుష్మాస్వరాజ్ స్పష్టం చేశారు. ఈ అంశంపై సహనంతో వ్యవహరించాల్సి ఉన్నదన్నారు. చర్చకు ఆమె సమాధానమిస్తూ కేవలం డోక్లాం వివాదం మాత్రమే కాక అణ్వస్త్ర సరఫరా దేశాల బృందం (ఎన్‌ఎస్జీ)లో భారత్ సభ్యత్వాన్ని అడ్డుకోవడం, జైషే ఏ మహ్మద్ అధిపతి మసూద్ అజర్‌పై ఐక్యరాజ్యసమితి ఉగ్రవాద ముద్ర వేయకుండా నిలువరిస్తున్న వైనం తదితర విషయాలపై చైనాతో చర్చిస్తామన్నారు. సమస్యల పరిష్కారం విషయమై నిబద్ధతతో సహనంతో వ్యాఖ్యలు చేయాలని సూచించారు. ఒకవేళ యుద్ధం చేసిన తర్వాతైనా చర్చలు జరుపాల్సిందేనని, కనుక యుద్ధం లేకుండానే చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకోవడం ఉత్తమం అన్నారు. అందుకోసం చైనాతో నిత్యం సంప్రదిస్తామన్నారు. సరిహద్దుల్లో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సైన్యం సిద్ధంగా ఉన్నదన్న సుష్మ.. యుద్ధం పరిష్కార మార్గం కాదని తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వం వద్ద వివరాలు తెలుసుకోకుండానే కాంగ్రెస్ పార్టీ.. భారత్‌లో చైనా రాయబారితో సమావేశమయ్యారని ఆమె మండిపడ్డారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు ప్రోత్సాహం నిలిపివేస్తేనే ఆ దేశంతో ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరుగుతాయని సుష్మాస్వరాజ్ తేల్చి చెప్పారు.

చైనా సహకారంతో పీవోకేలో ఆరు డ్యామ్‌లు

ఆక్రమిత కశ్మీర్‌లో పాకిస్థాన్ సింధూ నదిపై చైనా సాయంతో ఆరు వంతెనలు నిర్మిస్తున్నదని ప్రభుత్వం తెలిపింది. అది భారత సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించడమేనని ఆ దేశాలకు తెలిపామని పేర్కొంది. విదేశాంగ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, చైనా సహకారంతో ఆక్రమిత కశ్మీర్‌లో సింధూ నదిపై పాకిస్థాన్ ఆరు వంతెనలు నిర్మిస్తున్నదని చెప్పారు.

పార్లమెంట్ టాక్

కూలడానికి సిద్ధంగా 100 వంతెనలు



హిమాచల్‌లోని ఓ పురాతన వంతెన

దేశంలోని వివిధ ప్రాంతాల్లో వందకుపైగా వంతెనలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తమ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు దేశంలోని 1.6 లక్షల వంతెనల భద్రతా తనిఖీలను పూర్తి చేసిందని చెప్పారు. వాటిలో వందకుపైగా వంతెనలు శిథిలావస్థలో ఉన్నట్టు బయటపడిందని తెలిపారు. అవి ఏ సమయంలోనైనా కూలిపోవచ్చునని చెప్పారు. వాటిపై తక్షణమే దృష్టి సారించాల్సి ఉందన్నారు. భూసేకరణ, దురాక్రమణలు, పర్యావరణ సర్టిఫికెట్ల కారణంగా రూ.3.85 లక్షల కోట్ల విలువైన రోడ్డు ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయని మరో ప్రశ్నకు బదులుగా చెప్పారు. భారత జాతీయ రహదారుల అధీకృత సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులకు అమెరికాకు చెందిన ఒక సంస్థ 11.8 లక్షల డాలర్లు లంచంగా ఇచ్చినట్టు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు ప్రారంభించామని గడ్కరీ తెలిపారు.



ప్రణబ్‌కు మోదీ అభివాదం (ఫైల్)

దాదా.. మీరు నా మార్గదర్శి

- ప్రణబ్‌కు మోదీ భావోద్వేగపూరిత లేఖ
- రాష్ట్రపతిగా చివరిరోజున ప్రణబ్‌కు చేరిన ఉత్తరం

న్యూఢిల్లీ: 'దాదా మీరు నాకు తండ్రిలాంటివారు. నన్ను ముందుకు నడిపించిన మార్గదర్శి' అని పేర్కొంటూ ప్రధాని మోదీ మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి లేఖ రాశారు. 'రాష్ట్రపతిగా అది నా చివరి రోజు, నేను ఓ ఉత్తరాన్ని అందుకున్నాను. అది నా హృదయాన్ని స్పృశించింది. ఆ లేఖలోని అంశాలను మీతో పంచుకుంటున్నా' అంటూ ప్రణబ్ గురువారం ట్వీట్ చేశారు. విభిన్న రాజకీయ నేపథ్యాలు, ఆలోచనలు కలిగిన ప్రణబ్, మోదీల మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ లేఖ బయటపెట్టింది. అందులోని అంశాలు.. 'దాదా (పశ్చిమ బెంగాల్‌లో పెద్దవారిని గౌరవంగా దాదా అని పిలుస్తారు) మీతో కలిసి పనిచేయడాన్ని నేనెప్పుడూ ప్రతిష్ఠాత్మకంగానే భావిస్తాను. నేను మూడేండ్ల కిందట ఒక బయటి వ్యక్తిలా ఢిల్లీకి వచ్చాను. అప్పుడు నా ముందున్న లక్ష్యం చాలా పెద్దది, సవాళ్లతో కూడుకున్నది. ఆ సమయంలో నాకు ఒక తండ్రిలా, మార్గదర్శిలా మీరు కనిపించారు. మీ అనుభవం, మార్గదర్శకత్వం, నాపట్ల మీ వ్యక్తిగత శ్రద్ధ నాకు గొప్ప ఆత్మస్థైర్యాన్ని, బలాన్ని ఇచ్చాయి. మీరు చూపిన ప్రేమాభిమానాలు, వ్యక్తిగత శ్రద్ధ మరచిపోలేనివి. పర్యటనలు, సభలతో తీరికలేకుండా ఉన్న సమయంలో ఒక రోజు మీ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. మీరు మీ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహిస్తున్నారా.. అని నన్ను అడిగారు. నా నేపథ్యం రాష్ట్ర రాజకీయాలైతే, మీరు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో ఉన్నారు. మీ అనుభవమే మనమిద్దరం సామరస్యంగా కలిసి పనిచేసేందుకు దోహదపడింది. మీరు భారత ప్రజలకు ప్రేరణగా నిలిచారు. భారతదేశం ఎప్పుడూ మిమ్మల్నిచూసి గర్విస్తుంది. మీరు ప్రజాసేవకుడు మాత్రమేకాకుండా అసాధారణ నాయకులు కూడా.. మీ మార్గదర్శకత్వం మాకు ఎప్పుడూ కావాలి' అని ప్రధాని మోదీ లేఖలో పేర్కొన్నారు.

బ్లూవేల్ వంటి ఆన్‌లైన్ గేమ్స్‌ను నిషేధించాలి

- రాజ్యసభలో ఎంపీల డిమాండ్


న్యూఢిల్లీ, ఆగస్టు 3: యువత ప్రాణాలు తీస్తున్న 'బ్లూవేల్' వంటి ఆన్‌లైన్ ఆటలను అరికట్టాలని సభ్యులు గురువారం రాజ్యసభలో డిమాండ్ చేశారు. బీజేపీకి చెందిన శంకర్‌సాబ్లే గురువారం జీరో అవర్ సందర్భంగా ఈ అంశాన్ని ప్రస్తావించారు. బ్లూవేల్ గేమ్ ఆడుతూ మహారాష్ట్రలో ఒక టీనేజర్ భవనంపైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. అమెరికా, రష్యా, ఇంగ్లండ్, ఇటలీ దేశాల్లో ఈ ఆటకు ఇప్పటికి 130 మంది బలయ్యారని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఇలాంటి ఆటలు పిల్లలను వ్యసనపరులుగా మారుస్తున్నాయని మరో సభ్యుడు వికాస్ మహాత్మే చెప్పారు. టీవీలలో ప్రసారమయ్యే అభ్యంతరకర, అశీల దృశ్యాలపై ఫిర్యాదులు చేసేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటుచేస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టు గత జనవరిలో ఇచ్చిన ఒక తీర్పులో ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించిందని మంత్రి రాజ్యవర్ధన్ రాథోడ్ చెప్పారు. వ్యాపార ప్రకటనలు ప్రసారం చేసే 900 టీవీ చానెళ్లు ఉన్నాయని, ఆ ప్రకటనలను ముందుగా సెన్సార్ చేసే విధానం అమలులో లేదని అన్నారు. అంతకుముందు, టీవీలో ప్రసారమవుతున్న ఒక వ్యాపార ప్రకటనలో అశ్లీల దృశ్యాలున్నాయని ఒక సభ్యుడు ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని చానెళ్లు బోగస్ వార్తలను ప్రసారం చేస్తున్నాయని చెప్పారు. క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు క్రీడా మంత్రిత్వ శాఖ ఓ ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. ఇటీవలి కాలంలో వారు బాగా రాణిస్తున్నారని, ఒలింపిక్ పతకాలు కూడా వారు గెలువగలరని చెప్పారు.

కేరళ హింసపై సీపీఎం, బీజేపీ వాదోపవాదాలు

కేరళలో చోటుచేసుకున్న రాజకీయ హింసపై లోక్‌సభలో గురువారం బీజేపీ, సీపీఎం సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. జీరో అవర్ సందర్భంగా సీపీఎం సభ్యుడు పీ కరుణాకరన్ మాట్లాడుతూ బీజేపీ ఎంపీలు కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్, పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిలను ఉగ్రవాదులని సంబోధించడంపై అభ్యంతరం తెలిపారు. నిబంధనల ప్రకారం సభలో లేనివారి గురించి, సభకు వచ్చి సమాధానం చెప్పుకోలేని వారి గురించి మాట్లాడకూడదని చెప్పారు. ఈ సమయంలో బీజేపీ సభ్యులు కూడా లేచి గట్టిగా మాట్లాడటంతో సభలో గందరగోళం ఏర్పడింది. దీంతో కరుణాకరన్ మాటలు వినిపించలేదు. స్పీకర్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైనప్పుడు కరుణాకరన్ మాట్లాడుతుండగా, బీజేపీ సభ్యులు మళ్లీ అడ్డు తగిలారు. దీంతో స్పీకర్ వారినుద్దేశించి సభను కురుక్షేత్రం లేదా ధర్మక్షేత్రంగా మార్చరాదని మందలించారు.

వృద్ధుల కష్టార్జితంపైనా ఐటీ వడ్డింపా?


ఎత్తేయాలని కేంద్రాన్ని కోరిన టీఆర్‌ఎస్ ఎంపీ జితేందర్‌రెడ్డి



న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: మూడు దశాబ్దాల పాటు కష్టపడిన ప్రభుత్వోద్యోగులు, అధికారులు రిటైర్మెంట్ తర్వాత బ్యాంకుల్లో దాచుకున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆదాయం పన్ను (ఐటీ) శాఖ అధికారులు వడ్డీ విధించడం బాధాకరమని టీఆర్‌ఎస్ ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం లోక్‌సభలో బ్యాంకింగ్ సేవల క్రమబద్ధీకరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ వృద్ధుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఐటీ వసూలు విధానాన్ని ఎత్తేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. రూ.కోట్లలో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల ఎగవేతకు పాల్పడిన వారి విషయమై మౌనం వహిస్తున్న కేంద్రం.. నిజాయితీగా ఉన్న వృద్ధుల నుంచి ముక్కుపిండి మరీ ఐటీ పన్ను వసూలు చేయడం సరి కాదన్నారు. ఈ విషయమై కేంద్రం సహృదయంతో వ్యవహరించాలని కోరారు.

నేషనల్ హైవేగా రాజీవ్ రహదారి

ఎంపీ వినోద్ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ



న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ నుంచి రామగుండం వరకు వెళ్లే రాజీవ్ రహదారి త్వరలో జాతీయ రహదారిగా మారనున్నది. గురువారంలో లోక్‌సభ ప్రశ్నోత్తరాల్లో జాతీయ రహదారుల అంశం చర్చకు వచ్చినప్పుడు టీఆర్‌ఎస్ ఎంపీ బీ వినోద్‌కుమార్ ఈ విషయాన్ని లేవనెత్తారు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని సీఎం కేసీఆర్.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకికి వినతిపత్రం అందజేశారని వినోద్ కుమార్ గుర్తు చేశారు. ఈ రహదారిని విదర్భ, బల్లర్షా వరకు కొనసాగించేందుకు అవకాశం ఉన్నందున జాతీయ రహదారిగా మార్చడం అవసరమని చెప్పారు. దీనిపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ నూతన విధానం కింద రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా మారుస్తామని హామీ ఇచ్చారు.

ప్రతిభకే ప్రవేశం

మొదటిపేజీ తరువాయి...

అంశాలను పరిగణనలోకి తీసుకొని పాయింట్లు కేటాయిస్తారు. వైట్‌హౌస్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ 'రైస్ చట్టంతో విదేశీయులకు గ్రీన్‌కార్డ్ అందించే విధానంలో సమూల మార్పులు చోటు చేసుకుంటాయి. తక్కువ నైపుణ్యాలు ఉన్నవారి వలసలు ఆగుతాయి. ఫలితంగా స్థానిక అమెరికన్లకు ఉద్యోగావకాశాలు పెరిగి, దేశంలో పేదరికం తగ్గుతుంది. చదువు, నైపుణ్యం ఉన్న వారికి, వారి కుటుంబాలకు రైస్ ఎంతో ఉపయోగపడుతుంది. మన ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది' అని పేర్కొన్నారు. విదేశీయుల కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న అమెరికన్లకు ఈ చట్టం అండగా నిలుస్తుందన్నారు. ప్రస్తుతం అమెరికా ఏటా పదిలక్షల మంది విదేశీయులను లాటరీ ద్వారా ఎంపిక చేసి గ్రీన్ కార్డులు అందిస్తున్నది. దాదాపు 50 ఏండ్లుగా అమలులో ఉన్న ఈ విధానం వల్ల లాభాల కన్నా నష్టాలే ఎక్కువ కలుగుతున్నాయని విమర్శకులు పేర్కొంటున్నారు. గ్రీన్‌కార్డ్ పొందుతున్నవారిలో ఉన్నత చదువు, ఉత్తమ నైపుణ్యాలు, ఇంగ్లిష్ పరిజ్ఞానం ఉన్నవాళ్లు చాలా తక్కువ మంది ఉంటున్నారని చెప్తున్నారు. ప్రతి 15 మందిలో ఒక్కరు మాత్రమే తమ నైపుణ్యాలతో గ్రీన్‌కార్డ్ సంపాదించుకుంటున్నారని, అమెరికాలో నివసిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారని వివరిస్తున్నారు.

భారతీయులకు మేలు..

రైస్ విధానం భారతీయులకు ఎంతగానో ఉపకరిస్తుందని విశ్లేషకులు చెప్తున్నారు. భారత్ నుంచి అమెరికాకు వెళ్తున్నవారిలో ఇంగ్లిష్‌పై పట్టు, ఉన్నత చదువు, ఉత్తమ నైపుణ్యాలు ఉన్నవారే అత్యధికంగా ఉంటున్నారని వారు తెలిపారు. భారతీయ యువత నైపుణ్యాల పరంగా ఇతర దేశాల వారితో పోల్చితే ముందువరుసలో ఉంటారని పలు అమెరికన్ కంపెనీలు కూడా అభిప్రాయపడుతున్నాయి. అమెరికాకు చెందిన పలు అగ్రశ్రేణి కంపెనీల్లోని ఉన్నత పదవుల్లో భారతీయులు కొనసాగడమే ఇందుకు ఉదాహరణగా చెప్తున్నారు. ఈ నేపథ్యంలో రైస్ చట్టం అమల్లోకి వస్తే భారతీయ యువతకు గ్రీన్‌కార్డ్ పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని వివరిస్తున్నారు.



ఢిల్లీలో ఐఎఫ్‌ఎస్ అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

గిరిజనులకు అండగా నిలువండి

- సమస్యలు సృష్టించడం కాదు.. వాటికి పరిష్కారం చూపాలి
- ఐఎఫ్‌ఎస్ ప్రొబేషన్ బ్యాచ్‌తో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

న్యూఢిల్లీ: గిరిజనులను అడవుల్లో అక్రమ నివాసితులుగా కాకుండా, వారిని సమాన భాగస్వాములుగా చూడాలని, వారికి అండగా నిలువాలని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అటవీ అధికారులకు సూచించారు. గురువారం ఇండియన్ ఫారెస్టు సర్వీస్ 2016-18 ప్రొబేషన్ బ్యాచ్‌ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 'సమస్యలను సృష్టించడం కాదు.. వాటికి సరైన పరిష్కారాన్ని చూపాలి. దేశంలో లక్షల సంఖ్యలో పేదలు ఉన్నారు. వారిలో గిరిజనులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. వారికి కనీసం ఆహారం, వంటచెరుకు కూడా లభించడంలేదు. అటవీ అధికారుల మార్గదర్శకత్వం, తోడ్పాటును మాత్రమే గిరిజనులు కోరుకుంటున్నారు. వారిని చొరబాటుదారులుగా కాకుండా మీ భాగస్వాములుగా చూడండి' అని రాష్ట్రపతిగా తన మొదటి అధికారుల సమావేశంలో కోవింద్ పేర్కొన్నారు. 'అటవీ సంపద వేగంగా కనుమరుగు అవుతున్నది. ఇది చాలా ప్రమాదకర పరిణామం. అటవీ అధికారుల విధులు సవాళ్లతో కూడుకున్నవి. అడవులు లేని ప్రాంతాలను, అడవులు తరిగిపోతున్న ప్రాంతాలను గుర్తించి కొత్త మొక్కలను నాటాలి. వాటిని సంరక్షించాలి' అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

కశ్మీర్‌లో సైన్యంపై మిలిటెంట్ల దాడి

- మేజర్ సహా ఇద్దరు సైనికుల మృతి
- మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మిలిటెంట్లు హతం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో గురువారం జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఇద్దరు ఆర్మీ జవాన్లు అమరులు కాగా, మరో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. సైనిక జవాన్లలో ఒక మేజర్ కూడా ఉన్నారు. సోపియా జిల్లాలోని జాయిపారా ప్రాంతంలో మిలిటెంట్లు ఉన్నారన్న సమాచారం తెలుసుకున్న సైన్యం గాలింపు చర్యలు చేపట్టింది. సైన్యం రాకను గమనించిన మిలిటెంట్లు జరిపిన కాల్పుల్లో ముగ్గురు సైనికులు గాయపడ్డారు. వారిని చికిత్స కోసం దవాఖానకు తరలించగా, ఇద్దరు చికిత్స పొందుతూ మరణించారు. కుల్గాం జిల్లా గోపాల్‌పొరా ప్రాంతంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు.

రాజ్యసభలో అతిపెద్ద పార్టీగా బీజేపీ

న్యూఢిల్లీ, ఆగస్టు 3: రాజ్యసభలో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ నుంచి ఎన్నికైన సంపాతియా ఉయికెయి గురువారం ప్రమాణం చేశారు. దీంతో రాజ్యసభలో బీజేపీ సభ్యుల సంఖ్య 58కి చేరుకోగా, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీకి 57 మంది సభ్యులు ఉన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న ఏ ఎం దవే మరణించడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. 2014 మేలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యసభలో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించడం ఇదే మొదటిసారి.

అవన్నీ కట్టుకథలు, అవాస్తవాలు

- కాంగ్రెస్‌లోకి వెళ్లేది లేదు
- టీఆర్ఎస్‌లో సంతృప్తిగా ఉన్నాను
- సోషల్ మీడియాలో దుష్ప్రచారం
- స్పష్టంచేసిన ఎంపీ డీ శ్రీనివాస్



న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: తాను టీఆర్ఎస్‌ను వీడి మళ్ళీ కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులు, వార్తలు కట్టుకథలేనని రాజ్యసభ సభ్యుడు డీ శ్రీనివాస్ స్పష్టంచేశారు. జవాబుదారీతనం లేని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై స్పందించవద్దని తొలుత భావించానని, కానీ వాటి ఆధారంగా కొన్ని పత్రికల్లో కూడా వార్తలు రావడంతో స్పష్టత ఇవ్వాల్సి వస్తున్నదని తెలిపారు. ఢిల్లీలో గురువారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి కోసం టీఆర్ఎస్‌లో చేరానని, ప్రస్తుతం చాలా సంతృప్తిగా ఉన్నానని, మళ్ళీ కాంగ్రెస్‌లోకి వెళ్ళాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని స్పష్టంచేశారు. సోనియాగాంధీతో సంప్రదింపులు జరిపినట్టు, మళ్లీ కాంగ్రెస్‌లోకి వెళ్ళడానికి ఆసక్తి చూపుతున్నట్టు తనను టార్గెట్ చేస్తూ వచ్చిన వార్తలన్నీ పచ్చి అబద్ధాలని అన్నారు. కార్యకర్తలు, నాయకులు ఇతర పార్టీలలోకి వెళ్ళకుండా ఎదురుదాడి తరహాలో కాంగ్రెస్ ఇలాంటి ప్రచారం చేస్తుందనే సందేహం లేకపోలేదని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందువల్లనే ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్‌ను కాంగ్రెస్ విమర్శిస్తున్నదని, తనపై దుష్ప్రచారం కూడా ఇలాంటి రాజకీయ క్రీడలో భాగం కావచ్చునని చెప్పారు. టీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేకపోగా.. తన హోదాను గుర్తించి తగిన గౌరవంతో రాజ్యసభ సభ్యత్వం ఇచ్చారని, టీఆర్ఎస్‌లో పూర్తి సంతృప్తిగా ఉన్నానని అన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను ఇష్టపడి అభివృద్ధి చేయడంలో సీఎం కేసీఆర్ చాలా దూరదృష్టితో ఆలోచించి పథకాలు అమలుచేస్తున్నారని, ఆయన కృషికి తన వంతు పాత్రను పోషిస్తున్నానని చెప్పారు. ఇకపైన కూడా ఇది కొనసాగుతుందని స్పష్టంచేశారు. కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆ పార్టీలో ఉన్నప్పుడే వ్యాఖ్యానించానని, ఇప్పుడు ఆ పార్టీని వీడిన తర్వాత దాని గురించి మాట్లాడాల్సిన అవసరం లేదని అన్నారు.

ఆరోపణలను రుజువు చేయండి

- జానారెడ్డికి ఎంపీ కవిత సవాల్

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: కాంగ్రెస్ నేత జానారెడ్డి ఆరోపించినట్లుగా సతీశ్ అనే వ్యక్తి ఏనాడూ తమ సంస్థలో సభ్యుడిగా లేడని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత స్పష్టంచేశారు. జానారెడ్డి చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని సవాలు చేశారు. ఉద్దేశపూర్వకంగానే తమ సంస్థపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నిజానికి.. జానారెడ్డి చెప్తున్న సతీశ్ అనే వ్యక్తికి కాంగ్రెస్‌తోనే సంబంధాలు ఉన్నట్టు తమ పరిశీలనలో తేలిందని చెప్పారు. ఆ పార్టీకి చెందిన శంకర్ ముదిరాజ్ అనే వ్యక్తితో సతీశ్ దగ్గర సంబంధం కలిగినవాడని పేర్కొన్నారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాలను ఆపాలని కోర్టులో పిటిషన్ వేసిన సతీశ్ కాంగ్రెస్ వ్యక్తిగా తేలినందున స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సింది జానారెడ్డేనని అన్నారు. అంతకు ముందు నియోజకవర్గానికి సంబంధించిన అంశాలపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌తో భేటీ అయిన కవిత విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు. సుష్మా స్వరాజ్‌తో శుక్రవారం సమావేశమై నిజామాబాద్ జిల్లాతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి వెళ్ళి గల్ఫ్‌లో ఉపాధి చేసుకుంటున్నవారి సమస్యలను చర్చిస్తానని తెలిపారు. తన దగ్గర సుమారు 30 మంది బాధితుల అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి గురించి సుష్మా స్వరాజ్‌తో చర్చిస్తానని తెలిపారు.



కేంద్రగ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌కు విజ్ఞాపనపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



తెలంగాణభవన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ బాల్క సుమన్. చిత్రంలో ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి

ప్రజల పాలిట విలన్.. కాంగ్రెస్!

- ప్రాజెక్టులపై కేసులు వేసింది మీరు కాదా?
- ఉన్నమాటంటే ఉలుకెందుకు?
- అభివృద్ధి కార్యక్రమాలపై చర్చకు సిద్ధమా?
- కాంగ్రెస్ నేతలకు పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ సవాల్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సింగరేణి ఉద్యోగాల భర్తీతో సహా పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులపై కేసులు వేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజల పాలిట విలన్‌పాత్రను పోషిస్తున్నదని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ అన్నారు. గురువారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ గురించి సీఎం కేసీఆర్ ఉన్నమాట చెప్తే ఆ పార్టీనేతలు అసంబద్ధంగా మాట్లాడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ అన్నదాంట్లో తప్పేముందో చెప్పాలని ప్రశ్నించారు. ఆరు దశాబ్దాల క్రితం తెలంగాణను ఆంధ్రాలో బలవంతంగా కలుపడం దగ్గర్నుంచి 2009 డిసెంబర్ 9 ప్రకటనను వెనుకకు తీసుకోవడం వరకు కాంగ్రెస్ చేసిన నిర్వాకాల గురించి గుర్తుచేస్తే ఆ పార్టీ నాయకులు ఎందుకు ఉలిక్కిపడుతున్నారో తెలియడంలేదని సుమన్ అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులకు వ్యతిరేకంగా కేసులు వేసింది కాంగ్రెస్ నాయకులు కాదా? అని ప్రశ్నించారు. చనిపోయినవారి పేర్ల మీద కూడా కేసులు వేసిన నీచచరిత్ర వారిదన్నారు. కేసీఆర్ చెప్పినందువల్లనైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధులు మార్చుకుంటారని, తెలంగాణ ప్రజల గోస అర్థం చేసుకుంటారని అనుకున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పాలితరాష్ట్రాల్లో జరిగిన అభివృద్ధి, గత మూడేండ్లల్లో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్‌వారికి సుమన్ సవాల్ విసిరారు. వ్యక్తిగత దూషణలు, చిల్లర రాజకీయాలు, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని, హుందాగా ప్రవర్తించాలని వారికి సూచించారు.

రేవంత్‌రెడ్డి ఓ రాజకీయ ఉన్మాది..

టీడీపీ నేత రేవంత్‌రెడ్డి రాజకీయ ఉన్మాది అని బాల్క సుమన్ అన్నారు. టీడీపీ హయాంలో దళితులపై దాడులు జరిగిన సంగతి గుర్తుకు లేదా అని ప్రశ్నించారు. ఎవరైనా దళితులుగా పుట్టాలని అనుకుంటారా అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. రైతులపై బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిపించిన చరిత్ర ఆ పార్టీ సర్కారుకున్నదన్నారు. రేవంత్‌ది నోరా.. మురికి కాల్వా అనేది తెలియడంలేదన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తున్నందుకు సీఎం కేసీఆర్‌ను అభినందించాల్సింది పోయి రేవంత్ ఉన్మాదిలా మాట్లాడుతున్నారని ఇంకా ఇలాగే వ్యవహరిస్తే తగిన రీతిలో జవాబు చెప్తామన్నారు.



తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టీఎస్ ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు చిత్రంలో డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ లోక భూమారెడ్డి, గిరిజన సహకారసంస్థ చైర్మన్ గాంధీనాయక్ తదితరులు

కుటిల నీతితోనే ప్రభుత్వంపై విమర్శలు

- టీఎస్ ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కుటిల నీతితో ప్రభుత్వంపై బురద చల్లడమే లక్ష్యంగా ప్రొఫెసర్ కోదండరాం ఆరోపణలు చేస్తున్నారని టీఎస్ ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు అన్నారు. గురువారం తెలంగాణభవన్‌లో డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ లోక భూమారెడ్డి, గిరిజన సహకారసంస్థ చైర్మన్ గాంధీనాయక్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సంక్షేమ పథకాల గురించి కోదండరాం ఎక్కడా మాట్లాడకుండా, కాంగ్రెస్ ఎజెండానే తన ఎజెండా అన్నట్లు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తిగా ఉన్న గౌరవాన్ని పోగొట్టుకునే విధంగా ఆయన వ్యవహర్తిస్తున్నారని, మేధావుల జాబితాలో లేకుండా పోయారని కిషన్‌రావు అన్నారు. జీసీసీ చైర్మన్ గాంధీ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజనులకు ఉన్నత విద్యను అందించడానికి గురుకులాలు ఏర్పాటు చేశారని తెలిపారు.

రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల వేలానికి రంగం సిద్ధం

త్వరలోనే వెబ్‌సైట్ ప్రారంభం: మంత్రి అల్లోల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో నిర్మించిన ఫ్లాట్లను ప్రభుత్వ ఉద్యోగులకు విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో బండ్లగూడ, పోచారంలో నిర్మించిన 3,719 ఫ్లాట్లను ఆన్‌లైన్ ద్వారా అమ్మాలని తీర్మానించింది. పారదర్శకంగా ఇండ్లను విక్రయించేందుకు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తరపున ఆన్‌లైన్ ప్రక్రియ కోసం త్వరలోనే వెబ్‌సైట్‌ను ప్రారంభించనున్నట్టు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఇందుకు ప్రత్యేక అప్లికేషన్‌ను అభివృద్ధి చేసినట్టు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. బండ్లగూడలోని 2245 ఫ్లాట్లలో 316 గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండగా, మరో 1929 ఫ్లాట్లు చిన్నచిన్న పనులు మిగిలి ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుక్కున్నవారే మిగతా పనులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

చంచల్‌గూడ జైలుకు విక్రమ్‌గౌడ్

కాల్పుల డ్రామా ఘటనలో 14 రోజుల రిమాండ్

బంజారాహిల్స్/మాదన్నపేట, నమస్తే తెలంగాణ: వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచేందుకు ప్రజల్లో సానుభూతి కోసం స్వయంగా కాల్పుల జరిపించుకొని హత్యాయత్నంగా నమ్మించే ప్రయత్నం చేసిన మాజీ మంత్రి ముఖేశ్‌గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్‌కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. జూబ్లీహిల్స్‌లోని అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్న విక్రమ్‌గౌడ్‌ను గురువారం వైద్యులు డిశ్చార్జి చేయగానే బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీల్‌చైర్‌లో బయటికి తీసుకొచ్చి పోలీసువాహనంలో నాంపల్లిలోని 12వ అదనపు మెట్రోపాలిటన్ న్యాయస్థానానికి తరలించారు. న్యాయమూర్తి ఎదుట హాజరుపరుచగా 14రోజుల రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీచేశారు. విక్రమ్‌గౌడ్‌కు చికిత్స కొనసాగుతున్నదని, దవాఖానకు తరలించేందుకు అనుమతించాలని అతని న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సమ్మతించిన కోర్టు ఉస్మానియా లేదా గాంధీ దవాఖానల్లో చికిత్స చేయించుకునేందుకు అవకాశం కల్పించాలని జైళ్లశాఖను ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు విక్రమ్‌గౌడ్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు.



బంజారాహిల్స్ పోలీసుల అదుపులో విక్రమ్‌గౌడ్

శవ రాజకీయాలు చేయకండి

కాంగ్రెస్ నేతలకు మృతుడి కుటుంబం విజ్ఞప్తి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంద్‌కు పిలుపుపై స్థానికుల అసహనం

సిరిసిల్ల, నమస్తే తెలంగాణ:

'కాంగ్రెస్ నేతల్లారా, శవ రాజకీయాలు చేయకండి. మా బతుకు మమ్మల్ని బతుకనీయండి'.. ఇదీ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోత్గల్‌లో ఇసుక లారీ ఢీకొనడంతో మృతిచెందిన దళితుడు గన్నె శంకరయ్య కుటుంబీకుల విజ్ఞప్తి. వాస్తవానికి బుధవారం గ్రామంలో శంకరయ్యను ఇసుక లారీ ఢీకొట్టగానే స్థానిక టీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. మంత్రి కేటీఆర్ దవాఖాన వర్గాలతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. పరిస్థితి విషమించి శంకరయ్య మృతిచెందాడు. తండ్రి చనిపోయినబాధలో ఉన్న శంకరయ్య కొడుకు సతీశ్ వద్దకు అనుచరులతో వచ్చిన కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి, నిమ్స్ దవాఖాన వద్ద ఆందోళనకు దిగారు. ప్రభుత్వాన్ని నిందిస్తూ ధర్నా చేపట్టారు. శంకరయ్యను ఢీకొట్టిన లారీ కాంగ్రెస్ నేతదిగా తెలియడంతో అక్కడ నుంచి తోకముడిచి ప్లేటు ఫిరాయించారు. ఇసుక లారీల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నిషేధించాలంటూ గురువారం ముస్తాబాద్ మండల బంద్‌కు పిలుపునిచ్చారు. గురువారం పోత్గల్‌లో అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తుండగా, కాంగ్రెస్ నేతలు బంద్ పాటించాలని మండలవ్యాప్తంగా హల్‌చల్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న శంకరయ్య కుమారుడు సతీశ్ ఓ వీడియో విడుదల చేశారు. తన తండ్రి మృతదేహంతో రాజకీయం చేయవద్దని, కాంగ్రెస్ బంద్ పిలుపుతో తమకు సంబంధం లేదని స్పష్టంచేశారు. దీంతో పరువు పోతున్నదని భావించిన కాంగ్రెస్ నాయకులు బంద్ విరమించుకున్నారు. అయినప్పటికీ ఉనికి చాటుకునేందుకు పలుచోట్ల రోడ్లపై ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నేత లారీ ఢీకొట్టడంతోనే శంకరయ్య మృతిచెందగా, అదే పార్టీ నేతలు తిరిగి ధర్నాలు చేయడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దొంగే దొంగ అన్నట్టుగా వారి వైఖరి ఉన్నదని ఈసడించుకున్నారు. శవాలపై పేలాలు ఏరుకున్నట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లో ధర్నా చేస్తున్న టీఆర్ఎస్ నాయకులను తరలిస్తున్న పోలీసులు



శవ రాజకీయం చేయొద్దని వేడుకుంటున్న శంకరయ్య కొడుకు సతీశ్

కాంగ్రెస్ తీరును ఎండగట్టిన టీఆర్ఎస్

పోత్గల్ ఘటనపై కాంగ్రెస్ శవ రాజకీయాలను అధికార టీఆర్ఎస్ నేతలు తిప్పికొట్టారు. కాంగ్రెస్ అత్యుత్సాహంతో బంద్‌కు పిలుపునిచ్చి, సతీశ్ వీడియో విడుదలతో తోకముడిచిన తీరును విలేకరుల సమావేశాల్లో ఎండగట్టారు. కాంగ్రెస్ నేతలకు బుద్ధి ప్రసాదించి శవ రాజకీయాలు మాన్పించు దేవుడా అంటూ ముస్తాబాద్‌లో ప్లకార్డులు ప్రదర్శించారు. గంభీరావుపేట, సిరిసిల్ల, తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేటలో కాంగ్రెస్ తీరును నిరసిస్తూ ధర్నా చేశారు.

అక్కసుతోనే కేసులు

మొదటిపేజీ తరువాయి...

అధికారం లేదన్న నిరాశా నిస్పృహలతో ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తూ అభాసుపాలవుతున్నారని ఈటల అన్నారు. తెలంగాణ సాధించిన పార్టీకి, ఉద్యమ నేతకు ప్రజలు పట్టం కట్టారన్నారు. టీఆర్ఎస్ సర్కారు ఎంతో బాధ్యతతో తెలంగాణను అన్నివిధాలుగా ముందుగా తీసుకుపోదామని చూస్తుంటే కాంగ్రెస్ నేతలు కేసులతో ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం గొప్పగా ఉండాలని తాము పనిచేస్తున్నామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలనేదే తమ తపన అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రమొస్తే మీకు పరిపాలించుకోవస్తదా అన్న వారికి సమాధానం చెప్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూసి కేంద్రంతో పాటు అనేక రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. ఇది చూసి కాంగ్రెస్ నేతలు ఓర్వలేక సీఎం కేసీఆర్ వేగాన్ని నిలువరించే ప్రయత్నాలు చేస్తున్నారని ఈటల దుయ్యబట్టారు. కరీంనగర్ జిల్లాలో మిడ్ మానేరు డ్యాం పనులను రూ.400 కోట్ల వ్యయంతో రెండేండ్లలో పూర్తిచేస్తామని ప్రకటించిన అప్పటి ప్రభుత్వాలు పది సంవత్సరాలైనా చేయలేదని, కానీ టీఆర్ఎస్ హయాంలో ఆ పనులను పూర్తిచేసి ఈ ఏడాది పది టీఎంసీల నీటిని నిల్వచేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్రప్రయోజనాలకు సంబంధించిన 200 ప్రధానమైన సమస్యలను ఈ మూడేండ్లలో పరిష్కరించామని చెప్పారు. ఇవన్నీ చూసి కూడా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఛీ కొడుతున్నారని ఈటల తెలిపారు. అధికారంలోకి రావాలని కాంగ్రెస్ నాయకులు ఇంకా దింపుడు కల్లం ఆశతో ఉన్నారని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఒక పార్టీ గల్లంతైందని, మిగిలిన పార్టీలకు కూడా అదే గతి పడుతుందని అన్నారు. అనుభవం ఉన్న నాయకులు కూడా ఏదో ఒకటి మాట్లాడటం సరికాదన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించకపోయినా ఫరవాలేదు కానీ అడ్డుపడవద్దని ఈటల కోరారు. సన్నబియ్యం పథకం పెడితే అచరణ సాధ్యమేనా అంటూ ప్రశ్నించారని, కల్యాణలక్ష్మి పథకం పెడితే డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని అన్నారని మంత్రి ఈటల గుర్తుచేశారు. కొత్తగా 504 గురుకులాలను ప్రారంభించామని, విద్యుత్‌ను 24 గంటలు సరఫరా చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకుల్లాగా తమకు భూ అక్రమణల్లో అనుభవం లేదని, కుర్చీలు కూలగొట్టడం, పదవే పరమావధిగా బతుకడం వంటి నైపుణ్యాలు లేవని వ్యంగ్యంగా అన్నారు. ఆకలికేకలు, ఆత్మహత్యలు, అవినీతి లేని బంగారు తెలంగాణను తయారుచేయడం, ప్రజల విశ్వాసం పెంచడం, కనీస వేతనాలు లేకుండా వెట్టి చాకిరీ చేస్తున్న కార్మికులకు ఆర్థిక స్వావలంబన తీసుకురావడం తమ ప్రధాన ఆశయాలని ఈటల తెలిపారు.



టీఆర్ఎస్ఎల్పీలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్. చిత్రంలో మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భాను ప్రసాద్

కేసులు వేసింది కాంగ్రెస్ వారే: పల్లా

ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టులను అడ్డుకోవడానికి లేనిపోని కేసులు వేసింది కాంగ్రెస్ వారేనని చెప్పారు. ప్రాజెక్టులకు అనుమతులు రాకుండా, భూములు సేకరించకుండా కేకే మహేందర్‌రెడ్డి వంటి కాంగ్రెస్ నేతలు, ఆ పార్టీకి చెందిన న్యాయవాదులు, పిటిషనర్లుగా ఎన్నో కేసులు వేశారన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టుకు 4630 ఎకరాలు కావలిసి ఉండగా 4507 ఎకరాలు సేకరిస్తే మిగతా 123 ఎకరాల భూమి సేకరించకుండా కాంగ్రెస్ నాయకులు మామిడాల శ్రీనివాస్, రాంరెడ్డి, పోశయ్య కేసులు వేశారన్నారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైనా కేసులు పెట్టారన్నారు. హిమాన్షు మోటార్స్‌లో ఎలాంటి కార్యకలాపాలు సాగడంలేదని అనేక మార్లు చెప్పినా కాంగ్రెస్ నాయకులు పదే పదే ఆరోపణలు చేయడం తగదని అన్నారు. బుధవారం సిరిసిల్ల జిల్లాలో ఒకరి మరణానికి కారణమైన ఇసుక లారీ కాంగ్రెస్ పార్టీ నాయకుడికి సంబంధించినదని తెలియడంతో ఆ పార్టీ వారు ధర్నాలు వాయిదా వేశారన్నారు. దీనిపై ఏం సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు. శవాల మీద పేలాలు ఏరుకునే సంస్కృతి కాంగ్రెస్‌దన్నారు.

చేపపిల్లల పంపిణీపై రిజర్వాయర్ల వద్ద సదస్సులు

- అధికారులకు మంత్రి తలసాని ఆదేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చేపపిల్లల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన విధివిధానాలు, వాటి అమలుపై జిల్లాల వారీగా రిజర్వాయర్ల వద్ద అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం మత్స్యశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సదస్సుల్లో మంత్రులు, పార్లమెంటు నుంచి స్థానికస్థాయి వరకు జిల్లాకు చెందిన అందరు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని చెప్పారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులకు లేఖలు రాయనున్నారు. సదస్సులలో వచ్చే సూచనలు, సలహాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని మత్స్యశాఖ కమిషనర్ సువర్ణను ఆదేశించారు.

నేడు మంత్రివర్గ ఉపసంఘం భేటీ

రాష్ట్రంలో గొర్రెలు, మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం సమావేశం కానున్నది. ఇందులో మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావు, తుమ్మల నాగేశ్వర్ రావు, జీ జగదీశ్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జోగు రామన్న, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు.

210 గొర్రెల యూనిట్లు పంపిణీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా గురువారం 210 యూనిట్లు పంపిణీ చేశారు. సంగారెడ్డి జిల్లాలో 139, గద్వాల 37, సిద్దిపేట 34 యూనిట్లు లబ్ధిదారులకు అంజేసినట్లు అధికారులు తెలిపారు. మరో 88 యూనిట్లు రవాణాకు సిద్ధంగా ఉండగా.. 17 యూనిట్లు మండలాల్లో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. దశలవారీగా 3,62,445 యూనిట్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది.

మోసగాళ్ల వలలో పడొద్దు

- ఉద్యోగం పేరుచెప్పి ముంచే వారితో జాగ్రత్త
- బ్యాక్‌డోర్ జాబ్స్ అస్సలు నమ్మొద్దు
- డబ్బు చెల్లించే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: 'బ్యాక్‌డోర్ ద్వారా జాబ్ ఇప్పిస్తా.. కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం.. మంచి జీతం.. ఇక మీ లైఫ్ సెటిల్ అయినట్టే' అంటూ కొందరు మాయగాళ్లు నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి రూ. లక్షల్లో వసూలు చేస్తుంటారు. 'మా దగ్గర శిక్షణ తీసుకుంటే కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం పక్కా. విదేశాలకు వెళ్లే ఆసక్తి ఉంటే అక్కడా ఉద్యోగం ఇప్పిస్తాం' అంటూ యువతను, విద్యార్థులను నమ్మించి ఫీజు పేరుతో రూ.లక్షల్లో డబ్బు గుంజి జెండా ఎత్తేసే కేటుగాళ్లూ ఉన్నారు. జాబ్ వీసాల పేరు చెప్పి విదేశాలకు టూరిస్టు వీసాలపై పంపి నడిమధ్యలో వదిలేస్తున్నవారెందరో. ఉద్యోగాల పేరుతో డబ్బు వసూలు చేసి తాత్కాలికంగా ఆఫీస్‌లు ఏర్పాటు చేసి.. రెండు మూడు నెలలు మంచి జీతాలు ఇచ్చి ఆ తర్వాత బోర్డు తిప్పేసే సాఫ్ట్‌వేర్ కంపెనీల కథ తెలిసిందే. తాజాగా దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్యన్ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ యాజమాన్యం మాల్దీవుల్లో ఉద్యోగాలంటూ 30 మంది విద్యార్థులను టూరిస్ట్ వీసాలపై తీసుకెళ్లి అక్కడే వదిలేసి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాయగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులు సూచిస్తున్నారు. జాగ్రత్తలు పాటించడంతోపాటు ఏదైనా అనుమానం వస్తే డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి. జాబ్ పోర్టల్స్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్న యువతను ఎక్కువగా టార్గెట్ చేస్తున్నారు. కాబట్టి ఆన్‌లైన్‌లో వచ్చే లెటర్లను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలి.

విదేశాల్లో జాబ్ ఇప్పిస్తాంటే..

ఆ సంస్థకు ఢిల్లీలోని ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఇమ్మిగ్రెంట్స్ నుంచి అనుమతి ఉన్నదో లేదో పరిశీలించాలి. ముందస్తుగా వీసాను చూపమనాలి. విమానాశ్రయంలో వీసాలు అందిస్తామన్నా, విమాన టికెట్‌లను చివరి నిమిషంలో ఇస్తామన్నా అస్సలు నమ్మవద్దు. మీతో దరఖాస్తు రాయించకుండా వీసా ఏర్పాటు చేస్తామంటే అది కచ్చితంగా మోసమని గుర్తించాలి. కన్సల్టెన్సీల ద్వారా వెళ్తున్నప్పుడు ఉద్యోగం ఇచ్చే కంపెనీ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. తెలిసిన వారితో ఆ కంపెనీ గురించి వాకబు చేయించాలి.

డాటా ఎంట్రీ జాబ్స్ అని చెప్తే..

డాటా వర్క్ ఇచ్చే కంపెనీ వివరాలను 'రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్'లో తనిఖీ చేసుకోవాలి. డబ్బు వసూలు చేసి ఆ తర్వాత ఈ-మెయిల్ అడ్రస్ ఇవ్వకపోతే అది మోసమని గుర్తుపట్టాలి. మీరు పని చేసినా గడువులోగా మీ డబ్బు రాకుంటే కచ్చితంగా అనుమానించాలి. మీరు ఈ వర్క్ పూర్తి చేయండి.. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లు వస్తాయని సమయం గడిపితే అది పక్కా మోసమే. మొత్తంగా మీ విద్యార్హతను మించిన ఉద్యోగం ఇస్తానంటే మాత్రం కచ్చితంగా అది మోసమే అని గుర్తుంచుకోవాలి.

కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలంటే..

బ్యాక్ డోర్ జాబ్ అనగానే వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే కార్పొరేట్ సంస్థల్లో బ్యాక్ డోర్ ఎంట్రీలు ఉండవు. ముందస్తుగా నగదును డిపాజిట్ చేయొద్దు. ఫీజు ఇస్తే కచ్చితంగా రసీదు తీసుకోవాలి. ఇవ్వకపోతే అది మోసమని గుర్తించాలి. కన్సల్టెన్సీ ద్వారా వచ్చే అపాయింట్‌మెంట్ లెటర్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి. అవసరమైతే ఆ కంపెనీ వద్దకు వెళ్ళి విచారించుకోవాలి. అపాయింట్‌మెంట్ లెటర్‌పై కంపెనీకి చెందిన స్టాంప్‌లు, చిరునామాలు, ఫోన్ నంబర్‌లు, ఫ్యాక్స్ నంబర్‌లు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. మెరిట్ మార్కులు, సరైన విద్యార్హత ఉంటేనే కార్పొరేట్ ఉద్యోగం లభిస్తుందని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలి.

శ్రావణ పట్టు!



ముద్దుగుమ్మలా మెరిసిపోవాలంటే ఈ పట్టు పరికిణీ వేయాల్సిందే! పింక్ కలర్ బెనారస్ పట్టు ఫ్యాబ్రిక్‌ని లెహంగాగా కుట్టాం. దానికి బార్డర్ జరీని జత చేశాం. మధ్యలో పింక్ కలర్ లేస్‌తో మెరిపించేశాం. ఇక గళ్లు వచ్చిన పింక్ కలర్ సిల్క్ బ్లౌజ్‌ని హై నెక్, ఫుల్ హ్యాండ్స్ బ్లౌజ్‌గా డిజైన్ చేశాం. కాంట్రాస్ట్‌గా ఉండాలని నెట్ దుపట్టాని ఎంచుకున్నాం. దీని చివరన, మధ్యలో మగ్గం వర్క్ కూడా చేశాం.

పవులూరి నాగతేజ
ఫ్యాషన్ డిజైనర్, తేజ శారీస్
కూకట్‌పల్లి, హైదరాబాద్
tejasarees@yahoo.com
www.facebook.com/TejaSarees

స్టైలిష్ లుక్‌తో అదిరిపోవాలా? అయితే ఆకుపచ్చని కంచి ఆర్గంజా లెహంగాని ఎంచుకోండి. దీనికి పెద్ద బార్డర్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఇక బ్లౌజ్‌కి షిమ్మర్ ఫ్యాబ్రిక్‌ని ఎంచుకొని మొత్తం గోల్డెన్ జర్దోసీ వర్క్‌తో మెరిపించేశాం. పింక్ కలర్ నెట్ దుపట్టా మీద కూడా జర్దోసీతోనే ఫుల్‌గా వర్క్ చేయించడంతో మరింత మెరిసిపోతున్నది.

వరలక్ష్మీ వ్రతం రోజు.. ఆ లక్ష్మీదేవే దిగివచ్చిందా అన్నట్లు కనిపంచాలంటే పట్టుతో కనికట్టు చేయాలి.. పెళ్లయిన వాళ్లు పట్టు పీతాంబరాలతో మెరిసిపోతే.. అమ్మాయిలు పరికిణీలు వేసి ముచ్చట తీర్చుకుంటారు.. ఈరోజున ఆ అమ్మాయిల కోసమే పట్టు పరికిణీలను తీసుకొచ్చాం.. కాస్త మోడ్రన్ టచ్ ఇస్తూ ఉన్న ఈ పట్టు లంగాలు మీకూ నచ్చుతాయి..

పింక్, బ్లూ ఎవర్ గ్రీన్ కాంబినేషన్. పింక్ కలర్ ఫుల్‌గా బూటీలు వచ్చిన బెనారసీ పట్టుని లెహంగాగా కుట్టాం. దానికి బ్లూ కలర్ పట్టు బార్డర్‌ని జతచేశాం. బ్లూ కలర్ ప్యూర్ రాసిల్క్ బ్లౌజ్ పైన జర్దోసీతో మగ్గం వర్క్ చేశాం. క్రీమ్ కలర్ నెట్ దుపట్టా మీద కూడా ఇదే వర్క్ కంటిన్యూ చేశాం. బార్డర్స్‌కి మాత్రం గోల్డెన్ లేస్ వేయడంతో మరింత గ్రాండ్ లుక్ వచ్చేసింది.

పెద్ద బార్డర్ వచ్చిన కాంజీవరం ఆర్గంజా మెటీరియల్‌ని లెహంగాగా కుట్టాం. క్రీమ్ కలర్ లెహంగాకి.. ఎరుపు, ఆకుపచ్చ కాంబినేషన్‌లో వచ్చిన బార్డర్ మరింత అందంగా కనిపిస్తున్నది. ఆకుపచ్చని రాసిల్క్ బ్లౌజ్ మీద జర్దోసీతో మగ్గం వర్క్ చేశాం. ఎరుపు రంగు నెట్ దుపట్టా మీద కూడా మగ్గం వర్క్‌తో మెరిపించాం.

మోడ్రన్ మహాలక్ష్మి అవ్వాలనుకుంటే ఈ కాంబినేషన్ కరెక్ట్. గళ్లు వచ్చిన నీలం రంగు ఆర్గంజా ఫ్యాబ్రిక్‌ని లెహంగాగా కుట్టాం. దానికి ఆరెంజ్ కలర్ కంచి పట్టుని బార్డర్‌గా వేశాం. క్రాప్ టాప్‌గా ఆరెంజ్ కలర్ పట్టు ఫ్యాబ్రిక్‌నే ఎంచుకున్నాం. బార్డర్‌కి వేసిన మెటీరియల్‌నే చేతులకు వాడాం. బ్లౌజ్ మీద జర్దోసీ, స్టోన్స్‌తో బార్డర్‌కి మ్యాచ్ అయ్యేలా హెవీగా వర్క్ చేశాం.

మోడల్ : వర్షిణి

శిరోభారం తీరేదెలా?



అడుగండి చెబుతా

నా వయసు 30 సంవత్సరాలు. ఓ ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నాను. గడిచిన ఏడాదిగా తలబరువుతో బాధపడుతున్నాను. అందువల్ల ఏ విషయం మీద ఆసక్తి ఉండడం లేదు. తొందరగా ఓపిక నశిస్తున్నది. అక్షరాలు సక్రమంగా చదువలేకపోతున్నాను. రాత్రుళ్లు నిద్రపట్టడం లేదు. అల్ప్రాజోలం 0.5 టాబ్లెట్ వేసుకుంటే నిద్రపోగలుగుతున్నాను. అయినా శిరోభారం వదులడం లేదు. దయచేసి నా అనారోగ్యానికి కారణం, పరిష్కారం తెలియజేయగలరు.

కె. భీమ్‌రావు, జగిత్యాల

ప్రపంచ జనాభాలో తొంభై శాతం మంది జీవితంలో ఏదో ఒక సమయంలో శిరోభారాన్ని అనుభవిస్తారు. కొందరిని ఈ సమస్య ఎక్కువగా వేధిస్తుంది. తరుచుగా మద్యం తీసుకుంటూ ఉండడం, సైనస్ వల్ల కూడా తలబరువుగా ఉంటుంది. వీరికి ఎటువంటి చికిత్స అవసరం లేదు. శిరోభారం దానికదే తగ్గిపోతుంది. కానీ కొద్ది మందిలో మాత్రం నిరంతరాయంగా తలభారంగా ఉంటుంది. చాలా సార్లు తీవ్రమైన మానసిక ఒత్తిడి, ఆందోళన ఈ విధమైన శిరోభారానికి దారితీస్తుంది. అదే విధంగా వెర్టిగో వ్యాధిలో కూడా ఇలాంటి స్థితి ఉంటుంది.



డాక్టర్ ఆనంద్ బాలసుబ్రమణ్యం
సీనియర్ న్యూరోసర్జన్
యశోద హాస్పిటల్స్
సికింద్రాబాద్

తల మీద ఏదో బరువు మోస్తున్నట్టు, తల వంచి చూడడం కష్టంగా ఉండడం, మైకంగా ఉండడం, శరీరం సంతులనం తప్పడం వంటి లక్షణాలు వెర్టిగోలో కనిపిస్తాయి. తల పక్కకు తిప్పినప్పుడు, పడుకుని లేచినప్పుడు తలలో తిరిగినట్టు అవుతుంది. పోషకాహారం లోపంతో బలహీనపడినపుడు సమస్య మరింత ఎక్కువవుతుంది. మీరు తెలిపిన వివరాల ప్రకారం మీలో వెర్టిగో లక్షణాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మీరు ప్రస్తుతం వాడుతున్న మందు ఆందోళన, ఒత్తిడిని అదుపు చేసేందుకు ఉద్దేశించినదే. అయితే దాని వాడకాన్ని సమీక్షించటంతో పాటు, మీ పరిస్థితిని పరిశీలించి తగిన చికిత్స తీసుకోవడం అవసరం. మీరు వీలైనంత త్వరగా న్యూరాలజిస్ట్‌ను సంప్రదించి ముందుగా సమస్యను నిర్ధారించుకోవడం తప్పనిసరి. ఆహారం విషయంలో కూడా కొంచెం జాగ్రత్తగా ఉండండి. శరీరంలో పోషకాలు తగ్గకుండా జాగ్రత్త పడాలి. కళ్లకు అలసట కలిగించే పనులు ఎక్కువగా చెయ్యకూడదు. యోగా, ధ్యానం వంటివి సాధన చెయ్యడం కూడా మీకు అవసరమే.

మాకు రాయండి

మీకు ఆరోగ్యపరమైన సమస్యలు, సందేహాలున్నాయా? అయితే మాకు రాయండి. నిపుణులతో సలహాలు ఇప్పిస్తాం.
మా అడ్రస్ : నమస్తే తెలంగాణ - అడుగండి చెబుతా(హెల్త్‌డెస్క్)
#8-2-3\1\7\8\9, క్రిష్ణాపురం,
రోడ్ నెం.10, బంజారాహిల్స్,
హైదరాబాద్-500034. health@ntdaily.news

ఆరోగ్య చిట్కాలు



- వంకాయ వాతానికి, జ్వరానికి మంచి ఔషధంగా పనిచేస్తుంది. గ్రాస్టిక్ ట్రబుల్‌ను నివారిస్తుంది.
- కంటి వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఇది మేలు చేస్తుంది. తేలికగా జీర్ణమయ్యే కాయగూర ఇది.
- వంకాయలు ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. మూత్ర సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనేవారు వీటిని తినడం అంత మంచిది కాదు.



హర్షిణి.. ది ఫైర్ లేడీ

దశాబ్దాలుగా వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పురుషాధిక్యం కొనసాగుతున్నది. ఫైర్ సర్వీసుల్లాంటి విభాగాల్లో అది రికార్డు స్థాయిలో ఉంటుంది. ఆ రికార్డును తిరుగరాసింది నాగ్‌పూర్‌కు చెందిన హర్షిణి.

2002 వరకు నాగ్‌పూర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజీలో ఒక్క మహిళ కూడా చదువుకున్న దాఖలాలు లేవు. ఎందుకంటే అక్కడ నేర్పించేవన్నీ అగ్నిమాపక సంబంధిత కోర్సులే. అలాంటి కోర్సులు చేసేందుకు సాధారణంగానే మహిళలు భయపడుతుంటారు. అందుకే అప్పటి వరకు ఫైర్ సర్వీసుల్లో మహిళలెవ్వరూ చేరలేదు. 26 ఏళ్ల హర్షిణి మాత్రం చరిత్రను తిరుగరాసింది. ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో పాసై కాలేజీలో అడుగుపెట్టింది. అక్కడ ఒక్క ఆడపిల్ల కూడా లేకపోవడం చూసి ఆశ్చర్యపోయింది. ఏమాత్రం భయపడకుండా తన కోర్సు పూర్తి చేసింది. యూపీఎస్సీ ప్రవేశ పరీక్షలోనూ పాసైంది. మెడికల్ ఎగ్జామినేషన్ రౌండ్‌లోనూ డాక్టర్లు ఆమెను 'బేటా, ఇది చాలా కష్టతరమైన కోర్సు చేయగలవా?' అని ప్రశ్నించారట. హర్షిణి ధైర్యంగా అవునని చెప్పింది. ఫైనల్ ఇంటర్వ్యూలో ప్రశ్నించిన అధికారులు, ఫైర్ సర్వీసెస్‌లో కిరణ్‌బేడీ అవుతారంటూ హర్షిణిని ఎంపిక చేశారు. అలా 2006లో గుజరాత్ మెహసానా ఫైర్ స్టేషన్‌లో ఫైర్ ఫైటర్‌గా జాయిన్ అయ్యింది. 2010లో ముంబైకి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. సహచరులంతా పురుషులే అయినా, వారికేమాత్రం తీసిపోకుండా ధైర్యంగా ముందుకు సాగుతున్నది. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని నిరూపిస్తున్నది.

జిడ్డు పోవాలంటే..



- నిమ్మరసం, మినరల్‌వాటర్‌ను సమపాళ్లలో తీసుకుని అందులో దూదిని ముంచి ముఖానికి మర్దన చేయాలి. పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగితే ఆయిల్ స్కిన్ పోతుంది.
- రెండు చెంచాల పెరుగులో కొద్దిగా ఓట్‌మిల్ పొడి, చెంచా గోరువెచ్చని తేనె కలిపి ముఖానికి మర్దన చేసుకోవాలి. పావుగంట తర్వాత కడిగితే ముఖం మృదువుగా ఉంటుంది.
- టమాట ముక్కలను ముఖానికి మర్దన చేసుకోవచ్చు. వీలుంటే టమాట రసంలో కాస్త తేనె కలిపి ముఖానికి మర్దన చేస్తే మంచి ఫలితం ఉంటుంది.
- స్నానానికి ముందు యాపిల్ గుజ్జులో కొద్దిగా పెరుగు, నిమ్మరసం కలిపి రాసుకోవాలి. అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో కడిగితే ముఖంపై జిడ్డు పేరుకోకుండా ఉంటుంది.
- కీరదోస గుజ్జును చర్మానికి పూతలా రాసుకుంటే మంచిది. అలాగే కీరదోస రసం, నిమ్మరసం సమపాళ్లలో తీసుకుని ముఖానికి రాసుకుంటే జిడ్డు పోతుంది.

అడుగు దూరంలో..

ఓ విద్యార్థినిగా, బాధ్యతకలిగిన కూతురిగా, భార్యగా, నటిగా.. ఇప్పుడు తల్లిగా ప్రయాణం కొనసాగించింది. ప్రతి అడుగులోనూ కష్టాలను ఎదుర్కొంటూనే జీవితాన్ని పూల పాన్పు చేసుకున్నది. ఇప్పుడు మిసెస్ ఇండియా ఎర్త్ - 2017 కిరీటానికి అడుగు దూరంలో ఉంది. ఇంతకీ ఎవరీమె..?



వారణాసికి చెందిన శ్వేతా చౌదరి.. వచ్చే అక్టోబర్ 6న ఢిల్లీలో జరిగే మిసెస్ ఇండియా ఎర్త్ ఫైనల్స్‌లో పోటీ పడనున్నది. తాను ఈ స్థాయికి రావడానికి కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే కారణం అంటున్నది. తన జీవిత ప్రయాణం సమస్యల సుడిగుండం. శ్రీవాస్తవ కుటుంబంలో పుట్టిన శ్వేతా చౌదరి.. అహ్రూర అనే చిన్న గ్రామంలో చదువు ప్రారంభించింది. తండ్రి ఉద్యోగరీత్యా బదిలీకావడంతో వారి కుటుంబం వారణాసిలో స్థిరపడింది. బీఏ డిగ్రీ చేసిన తర్వాత.. మోడలింగ్, నటనవైపు అడుగులేసింది. తన కల నేరవేరే సమయానికి తండ్రి చనిపోయాడు. కుటుంబ భారాన్ని నెత్తినవేసుకున్న శ్వేతా.. ఓ ఇంజినీరింగ్ సంస్థలో ఉద్యోగం సంపాదించింది. అక్కడ అమిత్‌తో పరిచయం పెళ్లి వరకూ వెళ్లింది. తన కోరికను భర్తకు చెప్పడంతో అతను కూడా శ్వేతా సినిమాల్లో నటించేందుకు అంగీకరించాడు. దీంతో దక్షిణాదిన రెండు సినిమాల్లో నటించింది. అనంతరం ఇద్దరు పిల్లలు స్వాద, అగస్త్య పుట్టిన తర్వాత.. మళ్లీ మోడలింగ్‌వైపు మనసుపెట్టింది. ఈ ఏడాది మిసెస్ ఇండియాలో పోటీల్లో పాల్గొని ఫైనల్‌కు చేరింది.

వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలో
కొత్త సాంకేతికత



రైతులు పంటలకు సరైన ధర లేనప్పటికీ నిల్వ చేసుకునే సౌకర్యంలేక తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో శీతల గిడ్డంగులు ఉన్నాయి. అయితే ప్రయాణ ఖర్చులు, గిడ్డంగుల కిరాయ వల్ల స్థానికంగా తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. రైతుల ఈ కష్టాలను తీర్చేందుకు ఐఐటీ ఖరగ్‌పూర్ విద్యార్థులు సోలార్‌తో నడిచే మినీ శీతల గిడ్డంగులను తయారు చేశారు. కొత్త సాంకేతికతను జోడించి ఆటోమేషన్ కంట్రోల్‌తో బ్యాటరీలు లేకుండా 30 గంటల పాటు పని చేసే శీతల గిడ్డంగి మార్కెట్‌లో దొరుకుతున్నది. ముగ్గురు లేదా నలుగురు చిన్న రైతులు కలిసి కొనుక్కుంటే లాభదాయకమని వ్యవసాయవేత్తలు చెబుతున్నారు. శీతల గిడ్డంగి పని చేసే విధానం, దాని ఉపయోగాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రైతులు వినియోగించుకోవాలి.

పని చేసే విధానం

ఈ శీతల గిడ్డంగులు పూర్తిగా సోలార్ కరెంటు, ఆటోమేషన్, కూలింగ్ యూనిట్లతో పని పనిచేస్తాయి. సాధారణ శీతల గిడ్డంగుల కన్నా మెరుగైన సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. సాధారణంగా మన ప్రాంతాల్లో కనిపించే వాటిలో వివిధ రైతులు పండించిన అనేకరకాల ఉత్పత్తులు ఉంటాయి. వీటన్నింటికి కలిపి ఒకే ఉష్ణోగ్రత ఉండే విధంగా అమర్చుతారు. కానీ సోలార్ గిడ్డంగుల్లో ఒకే రైతుకు సంబంధించిన కూరగాయలు, పండ్లు, ధాన్యం మాత్రమే ఉంటాయి. దీనిద్వారాఏ కూరగాయలకు ఎంత చల్లగా ఉండాలో స్మార్టు పరికరం ద్వారా రైతు సొంతంగా పెట్టుకోవచ్చు. దీనిలో ప్రీ కూలింగ్ యూనిట్ సౌకర్యమూ ఉన్నది. ఈ సౌకర్యంతో రైతు పంట నుంచి కోసిన కూరగాయలు సుమారు 20 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉంటాయి. ఈ ఉష్ణోగ్రతను 2 – 3 డిగ్రీల వరకు తగ్గించేందుకు ప్రీ కూలింగ్ ఉపయోగపడుతుంది. దీనివల్ల పండ్లు, కూరగాయలు మనం పంట నుంచి వేరు చేసినపుడు ఏ విధంగానైతే తాజాగా ఉంటాయో తీసేటప్పుడు కూడా అంతే తాజాగా ఉంటాయి. ఈ యూనిట్‌తో పాటు తేమ శాతాన్ని అరికట్టేందుకు ప్రత్యేక హ్యుమిడిఫైయర్ ఉంటుంది. వీటితోపాటు దీనిలో సెన్సార్‌లు ఉంటాయి. ఈ సెన్సార్ల ద్వారా ఉష్ణోగ్రతను రైతు ఎప్పటికప్పుడు స్మార్టు పరికరంలో చూసుకోవచ్చు. సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన కరెంటు సామర్థ్యం, నిల్వ చేసిన పదార్థాల స్థితిని తెలుసుకోవచ్చు. రైతులతో పాటు కంపెనీ సర్వీసింగ్ టీం సర్వర్‌లో రైతు వివరాలు, శీతల గిడ్డంగి స్థితిగతులు తెలుసుకునేందుకు వీలుగా సెన్సార్‌లు పనిచేస్తాయి.

50 శాతం సబ్సిడీ

గత ఫిబ్రవరి నెలలో వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఈ టెక్నాలజీని ఆవిష్కరించారు. దీనివల్ల రాష్ట్రంలో పాలీహౌజ్‌లో కూరగాయలు, పండ్లు పండిస్తున్న రైతులకు ఉపయోగం ఉంటుంది. కేంద్ర మంత్రి రాధామోహన్ సింగ్‌ను కలిసి సబ్సిడీ ఇవ్వాలని కోరారు. దీతో కేంద్ర ఉద్యానవన అభివృద్ధి (మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ హార్టీకల్చర్) నిధుల ద్వారా 50 శాతం అందించేందుకు అనుమతినిచ్చారు. ఇప్పటికే 75 యూనిట్లకు సబ్సిడీ మంజూరు కాగా మరో 800 యూనిట్లకు సంబంధించి అనుమతులు వచ్చే అవకాశం ఉన్నది. దీంతో రాష్ట్రంలో రైతులకు 7 లక్షల 50 వేల రూపాయలకు రాయ సోలార్ కంపెనీ ద్వారా ఈ యూనిట్లను అందిస్తున్నరు.

లాభాలు

శీతల గిడ్డంగి పూర్తిగా ఒక కంటైనర్ రూపంలో ఉంటుంది. దీనీలో 5 మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చు. కంటైనర్‌ను రైతులు తమ పోలాల దగ్గర పెట్టుకునేందుకు, ఒక చోటు నుంచి ఇంకో చోటుకు తీసుకపోయేందుకు అనువుగా ఉంటది. దీనివల్ల రైతులు తమకు అవసరం లేనప్పుడు వేరే రైతులకు కిరాయికి ఇవ్వవచ్చు. రిమోట్ సెన్సార్ల ద్వారా రైతు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవచ్చు.

–ఆకుల హరీశ్, 9704848731

చిన్న రైతులకు ఉపయోగకరం

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై ఈ ఈ యంత్రాన్నిఅందిస్తున్నది. త్వరలోనే రైతులకు అందజేస్తాం. రైతుల ఉపయోగం కోసం శీతల గిడ్డంగులను ప్రవేశపెట్టాం. రైతులు పండించిన ఉత్పత్తులను నిల్వ చేసుకుంటే 30 నుంచి 40 శాతం వరకు అధిక ధరలు పొందవచ్చు. చిన్నకారు రైతులకు ఇదిఎంతో ఉపయోగకరం. మా సర్వీస్ టీం ఎప్పటికప్పుడు శీతల గిడ్డంగుల పని తీరును పర్యవేక్షిస్తుంది.

– మార్కెటింగ్ పార్టనర్ రాయసోలార్ కంపెనీ ఏండీ, మహేందర్‌రెడ్డి

మునగ సాగులో మెళకువలు

అత్యంత విలువైన పోషకాలు మునగ సొంతం. మునగ కాయలు, ఆకులు, పూల కోసం ఈ పంటను దేశంలో, రాష్ట్రంలో సాగు చేస్తున్నారు. విత్తన జిగురు, విత్తన నూనె, విత్తనాలు వివిధ ఔషధ పరిశ్రమలలో వాడుతారు. 20 గ్రాముల మునగ ఆకులు ఒక వ్యక్తికి అవసరమయ్యే ఏ,సీ విటమిన్లను అందిస్తాయి. 100 గ్రాములు ఉడకబెట్టిన ఆకులు వ్యక్తికి రోజూ కావలసిన కాల్షియం, 75 శాతం ఇనుము, సగం ప్రోటీన్, ఇతర అమైనోఆమ్లాలు అందిస్తాయి. అందుకే కూరగాయ పంటగా మునగకు రోజురోజుకు ఆదరణ పెరుగుతున్నది.

మునగ బహువార్షిక రకాలు పూత, కాతకు ఎక్కువ సమయం తీసుకోవడం, దిగుబడులు తక్కువగా ఇవ్వడంతో రైతులు ఈ సాగుకు మొగ్గు చూపడం లేదు. ఇటీవలి పరిశోధనతో ఏకవార్షిక రకాలు అంటే ఆరు నెలలలోనే పూతకు, కాతకు వచ్చే రకాలు అందుబాటులోకి వచ్చినయి. ఈ రకాల విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నయి. మేలైన దిగుబడులకు సాగులో మెళకువలు పాటించాలి.

నేలలు: అన్నిరకాల నేలల్లో మునగ సాగు చేసుకోవచ్చు. అయితే 6.5–8 ఉదజని సూచిక కలిగిన ఇసుక రేగడి నేలలు ఎక్కువ అనుకూలం.

పంట సీజన్: జూలై నుంచి అక్టోబర్ వరకు విత్తనాలు వేసుకోవచ్చు. అయితే ఏడాది పొడుగూతా ఏ సమయంలో విత్తనాలు వేసినా జనవరి–ఏప్రిల్ మధ్య పూతకు వస్తది. ఫిబ్రవరిలో ఎక్కువ పూత, కాత ఉంటది.

విత్తనమోతాదు: ఎకరాకు 200 గ్రాముల విత్తనం అవసరం. ఒక గుంటకు రెండు విత్తనాల లెక్కన 2.5–3 సెం.మీ లోతులో వేయాలి. లేదంటే ముందుగా పాలీ బ్యాగులలో పెంచి, 35–40 రోజుల సమయంలో గుంటలల్ల నాటాలి. గుంటలను 2–2.5 మీటర్ల దూరంలో 45 సెం.మీ పొడవు, 45 సెం.మీ వెడల్పు, 45 సెం.మీ లోతులో తవ్వాలి. ఒక్కో గుంటకు 15 కిలోల చొప్పున కంపోస్టు లేదా బాగా చివికిన పశువుల ఎరువు వేయాలి.

అంతర సేద్యం: ఒక నెల వ్యవధిలో మొలకలను పరిశీలించి, మొలకలు లేని గుంటల్లో మళ్ళా విత్తనాలు నాటాలి. మొక్కలు 75 సెం.మీ ఎత్తు పెరిగినప్పుడు మొదలు పై చివర్లను తుంచితే, పక్క కొమ్మలు ఎక్కువ సంఖ్యలో వస్తయి. టమాటా, మిరప, బెండ, బొబ్బర్ల పంటలను అంతర పంటలుగా సాగు చేసుకోవచ్చు. అయితే మక్కజొన్నను అంతరపంటగా అసలే వేయవద్దు.

ఎరువులు: విత్తిన మూడు నెలల్లో గుంటకు 45:15:30 గ్రాముల లెక్కన నత్రజని, భాస్వరం, పొటాష్‌లను ఇచ్చే ఎరువులు వేయాలి. ఆరు నెలలకు పంట పూత సమయంలో మరో దఫాగా 45 గ్రాముల నత్రజని ఒక్కో గుంటల వేయాలి. విత్తనాలు వేసిన మూడో రోజు మొదటి తడిని, ఆ తర్వాత 10–15 రోజుల వ్యవధిలో నీటి తడులివ్వాలి.

సస్యరక్షణ

కాయ పండు ఈగ యాజమాన్యం: నాటిన 150, 180, 210 రోజుల్లో ఎకరాకు 80 గ్రాముల 'థయోమిథాక్సోమ్ 25 డబ్ల్యూజీ'ని నేలలో వేయాలి. ఎకరాకు 10 కుళ్లిన టమాటాలతో కూడిన ఫ్రూట్ ట్రాప్‌ను ఏర్పాటు చేయాలి. ఎకరాకు స్పైనోశాడ్ 45 ఈసీని 22 గ్రాముల చొప్పున 500 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మరోదఫా ఎకరాకు 500 లీటర్ల నీటిలో 100 గ్రాముల ప్రొఫైనోఫాస్ కలిపి పిచికారీ చేయాలి.

బొంత పురుగు యాజమాన్యం: ఈ పురుగులు మునగ కాండంపై గుంపులుగా చేరి, బెరడును తొలిచి తింటాయి. ఆకులను తొలిచి వేస్తాయి. ఆకు విపరీతంగా రాలిపోతుంది. పురుగు గుడ్లను, లార్వాలను సేకరించి ఏరివేయాలి. వర్షాల తర్వాత పెద్ద పురుగులను నివారించడానికి హెక్టారుకు ఒక దీపపు ఎరను ఉంచాలి. లార్వాలను చంపే 'బర్నింగ్ టార్చ్' వాడాలి. లీటరుకు రెండు గ్రాముల చొప్పున లేదా ఎకరాకు 10 కిలోల చొప్పున కార్బరిల్ పౌడర్‌ను వాడి నివారించవచ్చు.

కార్శి పంట: మొదటి కాయ కోత తర్వాత భూమట్టం నుంచి 90 సెం.మీ ఎత్తులో కాండాన్ని కత్తిరించాలె. 4,5 నెలల్లో చెట్టు కాపు కొస్తది. మూడు సంవత్సరాల వరకు కార్శి పంట తీసుకోవచ్చు. కత్తిరించిన వెంటనే మొక్కకు 45,15,30 గ్రాముల చొప్పున నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు వేయాలె. ప్రతి సంవత్సరం



30 గ్రాముల చొప్పున నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు వేయాలె. ప్రతి సంవత్సరం 25 కిలోల చొప్పున బాగా చివికిన పశువుల ఎరువు వేయాలి.

దిగుబడి: హెక్టారుకు 50–55 టన్నుల కాయలు, సాలీనా చెట్టుకు 220 మునగ కాయల దిగుబడి వస్తుంది.

ఏక వార్షిక మునగ రకాలు

కేఎం–1: ఈ రకాన్ని విత్తనాలతో సాగు చేసుకోవచ్చు. ఏటా ఒక చెట్టుకు సరాసరిన 400–500 కాయలు వస్తాయి. నాటిన ఆరు నెలలకే కాపుకొస్తుంది. కాయలు 25–30 సెం.మీ పొడవు ఉంటా యి. మొక్కలు పొదలుగా ఎదుగుతాయి. కనుక కాయ కోత చాలా సులభం. మొదటి కోత తర్వాత భూ మట్టానికి ఒక మీటరు వరకు మిగతా కాండం భాగం కత్తిరించాలి. కార్శి పంటగా 2–3 సంవత్సరాలు దిగుబడిని ఇస్తుంది.

పీకేఎం–1: ఈ రకం విత్తనం వేసిన 5–6 నెలలకు పూతకొస్తుంది. 7–8 నెలల్లో కోతకొస్తుంది. మార్చి–ఆగస్టు మధ్యలో దిగుబడి ఎక్కువ. ఏడాదిలో 4–6 మీటర్ల పొడవు పెరుగుతుంది. 6–12 కొమ్మలు వస్తయి. కాయలు 75 సెం.మీ పొడవు, 6.3 సెం.మీ వ్యాసార్థంతో ఉండి, 150 గ్రాముల బరువు తూగుతాయి. సాలీనా మొక్కకు 220 కాయలు వస్తాయి. హెక్టారుకు 52 టన్నుల కాయల దిగుబడి ఉంటుంది. ఈ రకం మునగ తోటల్లో మిరప, వేరుశనగ, ఉల్లి పంటలను అంతరపంటలుగా వేసుకోవచ్చు.

పీకేఎం–2: ఇది సంకర రకం. విత్తనాల ద్వారా సాగు చేసుకోవాలి. నాటిన ఆరు నెలల్లో కాత కొస్తది. వివిధ పంటల సరళిలో సాగుకు అనుకూలం. కాయలు 120 సెం.మీ పొడవు, 8.3 సెం.మీ వ్యాసార్థంతో ఉండి 70 శాతం కండతో 280 గ్రాముల బరువు తూగుతుంది. కాయలలో విత్తనాలు తక్కువ. కండ ఎక్కువగా ఉంటంది. సాలీనా చెట్టుకు సరాసరిన 220 కాయలు వస్తయి. హెక్టారుకు 98 టన్నుల దిగుబడి వస్తుంది. కార్శి పంటను మూడేండ్ల వరకు సాగు చేయవచ్చు.

అధిక సాంద్ర పద్ధతిలో సాగు

మొక్కల సంఖ్య పెంచటం ద్వారా అధిక దిగుబడిని పొందే అధునాతన పద్ధతి 'అధిక సాంద్ర పద్ధతిలో సాగు'. సాధారణ పద్ధతికి బదులుగా గుంటలు 1.5 మీటర్ల వరుసలు, ఒక మీటరు దూరంలో వరుసగా మొక్కలు ఉండేలా చూసుకోవాలి. దీంతో హెక్టారుకు 13,333 మొక్కలు ఉంటాయి. మొక్కల సాంద్రత పెరుగుతది. దీంతోపాటు బిందు సేద్యం పాటించి, ఒక మొక్కకు ఫెర్టిగేషన్ ద్వారా 135:23:45 గ్రాముల లెక్కన నత్రజని, భాస్వరం, పొటాష్‌లను అందిస్తే దిగుబడులు పెరుగుతాయి. నత్రజనిని యూరియా రూపంలో, పొటాష్‌ను మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రూపంలో డ్రిప్ ద్వారా అందించాలి.

విత్తనాల తయారీ:

రైతులు సొంతంగా ఈ రకాలలో విత్తనాలు తయారు చేసుకోవచ్చు. పూత సమయంలో వర్షాలు రాకుండా ఉండే విధంగా విత్తన పంట కోసం విత్తనం నాటాలె. ఒక రకం నుంచి మరో రకానికి 500 మీటర్ల దూరం ఉండాలె. అలాగే పూత సమయంలో వేడి వాతావరణం అనుకూలం. మొక్క కాండం లక్షణాలు, కాయ అభివృద్ధి ముదిరే దశలలో రకం లక్షణాల ఆధారంగా కల్తీలు ఏరివేయాలి. సంవత్సరం చెట్టుకు 200–250 కాయలు వస్తయి. ఒక్కో కాయలో 10–13 విత్తనాలుంటాయి. అంటే ఒక్కో చెట్టుకు 600 గ్రాముల నుంచి 1000 గ్రాముల వరకు విత్తన దిగుబడి ఉంటది. కాయలు కోసి రెండు రోజుల పాటు ఎండలో ఆరబెట్టాలి. ఆ తర్వాత కాయలు పగులగొట్టి విత్తనాల సేకరించాలి. 8–10 శాతం తేమ వరకు ఆరబెట్టి, ఏడాది వరకు నిల్వ ఉంచుకుని విత్తనంగా వాడుకోవచ్చు. ఒక కిలో విత్తనానికి రెండు గ్రాముల బావిస్టిన్ విత్తనశుద్ధి చేసి నిల్వ ఉంచుకోవాలి. పాలథీన్ బ్యాగులలో ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి.

చిన్న, సన్నకారు రైతులకు లాభం

- ఏకవార్షిక మునగ సాగుకు తక్కువ మొత్తంలో నీరు అవసరం.
- ఎక్కువ మంది కూలీల అవసరం లేదు. కుటుంబ సభ్యులే వివిధ పనులు పూర్తిచేసుకోవచ్చు.
- ఎరువులు, పురుగు మందులు తక్కువే అవసరం.
- ఒక హెక్టారు కంటే తక్కువే సాగు విస్తీర్ణం. కాబట్టి దిగుబడిగా వచ్చే మునగ కాయలను సులభంగా, తక్కువ కాలంలోనే స్థానిక మార్కెట్లకు తరలించవచ్చు.
- మునగ చెట్టు వ్యర్థాలు, కత్తిరిం చిన కొమ్మలు, ఇతరాలను గుజ్జు పరిశ్రమ, కాగితం పరిశ్రమల్లో వాడుతారు. దీంతో అదనపు ఆదాయం వస్తుంది



–డాక్టర్ పిడిగెం సైదయ్య
శాస్త్రవేత్త, రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం
77805 09322

కష్టం తీర్చిన కాయగూరలు






- సాగునీటి సమస్యను అధిగమించి..
- సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని..
- కూరగాయలతో మార్కెట్‌ను ముంచెత్తుతూ..
- ఆధునిక పద్ధతులతో మేలైన దిగుబడులు..
- వీరంపల్లి రైతుల విజయగాథ..

చుట్టూత కొండలు, గుట్టలు.. నీళ్లులేక బీడువడిన పొలాలు.. 480 ఫీట్లు వేసినా చుక్కనీరు రాని బోర్లు.. ఇదీ పాలమూరులో జిల్లాలోని కోయిలకొండ మండలంలోని పరిస్థితి. అయితే అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటిని ఉపయోగించుకొని ఆధునిక పద్ధతులతో మేలైన దిగుబడి సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు కొంతమంది రైతులు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ఆసరాగా చేసుకొని మేలైన దిగుబడి సాధిస్తూ లాభాలను పొందుతున్నారు. కోయిలకొండ మండలం వీరంపల్లి రైతుల విజయగాథ గురించి తెలుసుకుందాం..

మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండలంలో చిన్న ఊరు వీరంపల్లి.. అయితే మహబూబ్‌నగర్ మార్కెట్‌కు పెద్దమొత్తంలో కూరగాయలను సరఫరా చేస్తూ రైతు బజారులో ప్రత్యేకతను సంతరించుకుంటున్నారు ఆ ఊరి రైతులు. వీరంపల్లిలో దాదాపు ముప్పై మంది రైతులు వివిధరకాల కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. వీరిలో మాజీ సర్పంచ్ హన్మంతరెడ్డి ఆధునిక సేద్యం వైపు దృష్టిసారించి లాభాల బాటలో పయనిస్తుండటంతో మిగతా రైతులు కూడా అదేబాట పట్టారు. అంతేకాకుండా మల్చింగ్ విధానాన్ని ఎంచుకొని కూరగాయల సాగు చేపట్టడంతో కలుపు మొక్కల బాధ తప్పిందని, దీనికితోడు నీటి వినియోగం కూడా తక్కువగా ఉంటున్నట్లు చెబుతున్నారు. అయితే పందిరి సాగులో పురుగుల మందు పిచికారీ చేయడానికి సమస్యగా ఉందంటున్నారు. ఎత్తుగా పందిరి ఉండటంతో మొక్కలు ఏపుగా పెరిగి, పిచికారీ చేయడానికి కుదరడం లేదని రైతు వెంకట్‌రెడ్డి తెలిపారు. మరో రైతు కేసిరెడ్డి తనకున్న 15 ఎకరాల్లో కంది, వరి సాగు చేస్తున్నట్లు తెలిపారు. మిగతా రెండెకరాల్లో మల్చింగ్, పందిరిసాగు విధానంతో ఆనిగె, కాకర, బీర వంటి తీగజాతి రకాలతో పాటు అంతరపంటగా మిర్చీ వేశారు. దీనికోసం 3 లక్షల ఖర్చు పెట్టగా ప్రభుత్వం నుంచి లక్షా యాభై వేల సబ్సిడీ అందిందని, సీఎం కేసీఆర్ చొరవ వల్ల వ్యవసాయశాఖాధికారులు వచ్చి సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. తన కొడుకు వెంకట్‌రెడ్డి, అల్లుడు నర్సిరెడ్డి కూడా మాతోటే ఉండటంతో పూర్తిస్థాయిలో కూరగాయల సాగుచేపట్టినట్లు తెలిపారు. రోజూ 4 – 5 టన్నుల కూరగాయలు మార్కెట్‌కు తీసుకెళ్తామన్నారు. పంట తొలిసారి దిగుబడిలోనే తొంభై వేల ఆదాయం గడించినట్లు తెలిపారు. ఇంకా రెండు, మూడు పంటలు వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. మరో విడుతలో బీర, టమాటా, బెండ పంటలు వేయనున్నట్లు వివరించారు. మరో రైతు ఈడిగ అంజిలయ్య తనకున్న మూడెకరాల్లో 10 గుంటల్లో బెండ సాగు, మరో పది గుంటల్లో గోరుచిక్కుడు సాగుచేస్తున్నాడు. మరో అర ఎకరంలో వం కాయ సాగుకోసం చెలుక దున్ని సిద్ధం చేసుకుంటున్నాడు. ప్రభుత్వం అందించిన సబ్సిడీ వల్ల డ్రిప్ వేశానని, మరింత సాయం చేస్తే కూరగాయల సాగు కోసం విస్తీర్ణం పెంచుతానన్నాడు. భార్య, పిల్లలతో కలిసి సొంతంగా పనిచేసుకోవడం వల్ల పెద్దగా ఖర్చు కూడా ఉండదని, దినం తప్పిచ్చి దినం మహబూబ్‌నగర్ మార్కెట్‌కు తీసుకెళ్లి రైతుబజార్‌లో అమ్ముకుంటామని తెలిపారు. మూడేండ్లుగా కూరగాయల పంటలు సాగు చేస్తున్నానని, ఇటువైపు పెద్దగా వానలు లేకపోవడంతో బోరుమోటర్లతో వచ్చే కొద్దిపాటి నీళ్లతోనే కూరగాయలు పండిస్తున్నట్లు తెలిపారు. ఇతర పంటల మీద ఆశపడి నష్టపోవడం కంటే ప్రత్యామ్నాయంగా లాభాలు తెచ్చే పంటలు సాగుచేసుకోవడమే మంచిదని తమ అనుభవాలను తెలియజేస్తున్నారు. కోయిలకొండ మండలం దమ్మాయిపల్లి, గార్లపాడు, అభంగపట్నం, పెరికివీడు, కేశవాపూర్‌లోనే కూరగాయ ల పంటలు పెద్దమొత్తంలో సాగులో ఉండటం ఇక్కడి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

– నాగరాజు చంద్రగిరి, 94940 99789


సర్కారు సాయం మరిచిపోలేము..



మేం గతంలో వరి పంట వేసేటోళ్లం.. మా మనుమడు ఇంజినీరింగ్ చదివిండు. కూరగాయల సాగువల్ల మంచి లాభాలుంటయని చెప్పడంతో కొత్త పద్ధతిలో సాగుచేస్తున్నం. సీఎం కేసీఆర్ కూడా మంచిగనే ఆదుకుంటండు. సబ్సిడీ కూడా వచ్చింది. మొదటిసారి మల్చింగ్ విధానం వల్ల పంట దిగుబడి కూడా బాగనే వచ్చింది. సర్కారు చేసిన సాయం మరిచిపోలేం.

– సాదర్‌పల్లి వెంకట్‌రెడ్డి, వీరంపల్లి రైతు (9949549159)

మూడేండ్లుగా కూరగాయల సాగు..



ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీతో డ్రిప్ విధానంతో నీటిని వాడుకుంటున్న. బోరు మోటరు ద్వారా వచ్చిన కొద్దిపాటి నీటిని వాడుకొని కూరగాయలు పండిస్తున్నా.. మూడేండ్లుగా పలురకాల కాయగూరలు పండిస్తున్న. ఈసారి టమాటాకు మంచి డిమాండ్ ఉన్నది. కానీ గతేడాది నష్టం వచ్చిందని ఈ సారి వేయ లే. వంకాయ, గోరుచిక్కుడు, బెండ పంటలు మంచి దిగుబడి వస్తున్నయి.

– ఈడిగ అంజిలయ్య, వీరంపల్లి రైతు

పోషకాలు లోపిస్తే...

- **పోషకాలు తగు మోతాదులో అందితేనే మొక్కలలో పెరుగుదల సాధ్యం**
- **మొక్కలలో పోషక లోప లక్షణాలపై రైతులకు అవగాహన అవసరం**

మొక్కలకు తగు మోతాదులో పోషకాలు అందనప్పుడు పెరుగుదల సక్రమంగా జరుగక దిగుబడులు తగ్గుతాయి. మొక్కల్లో కనిపించే లక్షణాలను బట్టి పోషకాల లోపాన్ని గుర్తించాలి. ఆయా పోషకాలు గల ఎరువులు అందించాలి.

నత్రజని లోపిస్తే ఆకులు పసుపు రంగుకు మారి రాలిపోతయి. లోపం తీవ్రత ఎక్కువైతే పొలం ఎండిపోయినట్లు కన్పిస్తుంది.

భాస్వరం లోపిస్తే మొక్క పెరుగుదల తగ్గి ముదురు ఆకు పచ్చరంగు కన్పిస్తుంది. ఆకులు చిన్నవిగా మారుతాయి. లోపం తీవ్రత ఎక్కువైతే ఆకుల అడుగుభాగాన గోధుమ రంగు మచ్చలేర్పడుతాయి. **పొటాష్** లోపిస్తే ముదురు ఆకులు పసుపు పచ్చరంగులోకి మారుతాయి. ఆకుల చివర్లో తుప్పు మచ్చలేర్పడి ఆకుల అంచులు, కొనలు ముడుతపడి తర్వాత ఇరిగిపోతాయి. **కాల్షియం** లోపించినప్పుడు మొక్కలు ముదురు ఆకుపచ్చగా ఉంటాయి. కొత్తగా వచ్చే మొగ్గ ఆకులు పసుపు రంగుకు మారుతాయి. లోపం ఎక్కువైతే ఆకు అంచుల నుంచి ఎండటం మొదలవుతాయి. **మెగ్నీషియం** లోపించినప్పుడు ఆకుల అంచుల నుంచి పసుపు రంగుకు మారడం మొదలై తర్వాత ప్రధాన ఈనెకు ఇరువైపులా పసుపు పచ్చ మచ్చలేర్పడి ఇవి క్రమేపీ పెద్దవై ఆనెకు ఇరువైపులా తిరుగబడిన 'వి' ఆకారంలో ఆకుపచ్చ భాగం మిగులుతుంది. లోపం తీవ్రత ఎక్కువైతే ఆకులు రాలిపోతాయి.

గంధకం లోపిస్తే ఆకుల మీద పసుపు పచ్చ మచ్చలేర్పడుతాయి. ఆకులు పసుపురంగులోకి మారి ముడుచుకొని చిన్నగా అవుతాయి. మొక్కల్లో వేర్ల అభివృద్ధి ఆగిపోతుంది. **జింక్** లోపిస్తే మొక్కల్లో ఈనెలు ఆకుపచ్చగా ఉండి ఈనెల మధ్య భాగం పసుపు రంగుకు మారుతుంది. కొత్త ఆకులు చిన్నవై మొక్క కణుపుల మధ్య దూరం తగ్గుతుంది. ఆకులపై తుప్పు రంగు మచ్చలేర్పడుతాయి.

ఇనుము లోపిస్తే లేత ఆకులు పసుపు రంగులోకి, ఈనెలు ఆకుపచ్చ రంగులోకి మారిపోతాయి. లోపం మరీ ఎక్కువైతే ఆకుల ఈనెలు కూడా తెల్లగా పాలిపోతాయి. **బోరాన్** లోపం వల్ల కొత్తగా



వచ్చే లేత ఆకులు మొదటి భాగంలో ఆకుపచ్చ రంగు కోల్పోవడం తెల్లని చారలు ఏర్పడటం, చిగురు ఆకులు చనిపోవడం, ఆకులు మెలికలు తిరుగడం మందంగా తయారవ్వడం ఉంటుంది. లోపం బాగా ఎక్కువుంటే మొక్క చివరి భాగంలోని మొగ్గలు చనిపోతాయి. మొగ్గలు, లేత కాయల అడుగుభాగంలో పగుళ్ళు ఏర్పడుతాయి.


మాంగనీస్ లోపిస్తే ఆకులు పసుపు రంగులోకి మారుతాయి. ఈనెలను ఆనుకొని ఉన్న భాగం మాత్రం ఆకుపచ్చగా ఉంటుంది.

మాలిబ్డినం లోపిస్తే ఆకులు లేత పసుపురంగులోకి మారుతాయి. ఈనెలు తప్ప మిగిలిన ఆకు భాగం మీద పసుపునుంచి నారింజ రంగు మచ్చలేర్పడుతాయి. లోపం ఉన్న చోట బంక కారుతుంది.

రాగి ఇది లోపిస్తే ఆకుల ఈనెల మధ్య భాగం పసుపురంగులోకి మారుతుంది. కొమ్మల చివర్ల నుంచి లేత ఆకులు రాలిపోతాయి. కొమ్మ ఎండిపోయి కాయలపై ఇటుక రంగు మచ్చలేర్పడుతాయి.

– నట్టె కోటేశ్వరరావు, గరిడేపల్లి
99899 44945

లోపాలు గుర్తించి మందులు వేయాలి



మొక్కల్లో కన్పిస్తున్న లోప లక్షణాలను గుర్తించి అవసరమైన మందులను సరైన మోతాదులో పంట మొక్కలపై పిచికారీ చేసుకోవాలి. పంట మొక్కల్లో వచ్చిన లక్షణాన్ని బట్టి లోపాన్ని గుర్తించి తగిన పోషకాన్ని తగు మోతాదులో పిచికారీ చేస్తే ఖర్చును తగ్గించుకోవడంతో పాటు మంచి దిగుబడులు పొంది రైతులు ఆర్థికంగా అభివృద్ధిని సాధించగలుగుతారు.

–టి.యాదగిరిరెడ్డి, కేవీకే శాస్త్రవేత్త, గడ్డిపల్లి

ఐరాస అంచనాలు- ప్రపంచ జనాభా



- భారత జనాభా 2024 నాటికి చైనాను మించిపోతుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. 2030 నాటికి 150 కోట్లకు చేరుతుందని పేర్కొంది. ఐరాసకు చెందిన ఆర్థిక, సామాజిక, వ్యవహారాల విభాగం 'ప్రపంచ జనాభా భావి అంచనాలు, 2017 సవరణ' పేరుతో నివేదికను వెలువరించింది. ఇవి 25వ అధికారిక అంచనాలు. 2015లో 24వ అంచనాలను విడుదల చేసింది. 2022 నాటికే చైనా జనాభాను భారత్ మించిపోతుందని అప్పటి అంచనాల్లో పేర్కొనగా తాజా అంచనాల్లో 2024గా సవరించింది.
- చైనా ప్రస్తుత జనాభా 141 కోట్లు (ప్రపంచ జనాభాలో 19 శాతం)
- భారత ప్రస్తుత జనాభా 134 కోట్లు (ప్రపంచ జనాభాలో 18 శాతం)
- 2024 నాటికి రెండు దేశాలు కూడా దాపు 144 కోట్ల చొప్పున జనాభాను కలిగి ఉంటాయి.
- భారత జనాభా 2030 నాటికి దాదాపు 150 కోట్లకు, 2050 నాటికి 166 కోట్లకు చేరుతుంది.
- 2050 నుంచి 2100 మధ్య 50 ఏండ్ల కాలంలో భారత జనాభా తగ్గి 151 కోట్లు కావచ్చు. అయినా ప్రపంచంలో అత్యంత జనాభా గల దేశంగా ఉంటుంది.
- జనన కాలంలో ఉన్న పరిస్థితులను బట్టి భారత్‌లో జీవిత కాలం (లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ ఎట్ బర్త్) 2025-30లో 71 ఏండ్లు. 2045-50కి 74.2 ఏండ్లకు పెరుగుతుంది.
- ఐదేండ్ల వయసు లోపే మరణాల రేటు 2025-30లో 32.3 (ప్రతి 1000 మంది పిల్లలకు). 2045-2050 నాటికి ఈ రేటు 18.6.
- 2030 వరకు చైనా జనాభా స్థిరంగానే ఉంటుంది. ఆ తర్వాత కొంత తగ్గడం మొదలు కావచ్చు.
- ప్రస్తుత ప్రపంచ జనాభా 760 కోట్లు కాగా 2030 నాటికి 860 కోట్లకు , 2050 నాటికి 980 కోట్లకు, 2100 నాటికి 1120 కోట్లకు చేరుతుంది.
- భారత్, నైజీరియా, కాంగో, పాకిస్థాన్, ఇథియోపియా, టాంజానియా, అమెరికా, ఉగాండా, ఇండోనేషియా, ఈజిప్టులు ప్రపంచంలో సగానికి పైగా జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తాయి.
- 2015-50 మధ్య వలసల గమ్యస్థానం ఎక్కువగా (ఏడాదికి లక్ష మందికిపైగా) ఉండే దేశాలు అమెరికా, జర్మనీ, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, రష్యా.
- ఏడాదికి లక్ష మందికిపైగా వలసలను పంపించే దేశాలు భారత్, బంగ్లాదేశ్, చైనా, పాకిస్థాన్, ఇండోనేషియా.

పాల ఉత్పత్తిలో భారత్‌దే పైచేయి

- భారత్ 2026 నాటికి ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి దేశంగా అవతరిస్తుందని ఐరాస నివేదిక తాజాగా వెల్లడించింది. గోధుమ, వరి ఉత్పత్తుల్లోనూ అనూహ్యమైన ప్రగతి కనబరుస్తుందని పేర్కొంది. ఐరాసకు చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏవో), ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ (ఓఈసీడీ) రూపొందించిన 2017-26 అంచనాల నివేదిక పలు ఆసక్తికర అంశాలను వెల్లడించింది.
- 21వ శతాబ్దపు తొలి భాగంలో భారత్‌లో పాల ఉత్పత్తి దాదాపు మూడింతలు పెరుగనుంది. 2026 నాటికి 49 శాతం పెరుగుదల ఉంటుందని అంచనా. పాల ఉత్పత్తిలో యూరోపియన్ యూనియన్ ప్రపంచంలో రెండో స్థానంలో నిలుస్తుంది.
- ప్రపంచ వ్యాప్తంగా గోధుమ ఉత్పత్తి 11 శాతం పెరుగుతుంది. సాగు విస్తీర్ణం 1.8 శాతం పెరుగనుంది. అత్యధికంగా ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లో దిగుబడులు ఉంటాయి. ఇక్కడే 46 శాతం అదనపు ఉత్పత్తి ఉంటుందని అంచనా. భారత్ (15 మిలియన్ టన్నులు) పాకిస్థాన్ (6మి.ట.), చైనా (5.5మి.ట.)ల్లో అదనపు దిగుబడులు ఉంటాయి.
- వరి ఉత్పత్తిలో 66 మిలియన్ టన్నుల వృద్ధి ఉంటుంది. భారత్, ఇండోనేషియా, మయన్మార్, థాయ్‌లాండ్, వియత్నాంల్లోనే 15 శాతానికి పైగా వృద్ధి కనిపిస్తుంది.

న్యాయసమీక్ష అధికారం

భారత రాజ్యాంగకర్తలు దేశంలో శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలతోపాటుగా న్యాయశాఖ కూడా సమాన ప్రాధాన్యం కల్గి ఉండేలా కట్టుదిట్టమైన నియమాలను రూపొందించారు. ఒక్కోసారి మొదటి రెండు వ్యవస్థలు తమ పరిధులు దాటే ప్రయత్నం చేసినప్పుడు తప్పులను సరిదిద్దేందుకు న్యాయశాఖలో అత్యున్నతమైన సుప్రీంకోర్టుకు అధికారాన్ని కట్టబెట్టారు. అదే న్యాయసమీక్ష. అమెరికా రాజ్యాంగం నుంచి స్వీకరించిన ఈ భావన భారత్‌లో స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో పెద్దగా ఉపయోగించనప్పటికీ తర్వాత కాలంలో సుప్రీంకోర్టు అనేకసార్లు ఉపయోగించి కీలకమైన తీర్పులను వెల్లడించింది. పోటీపరీక్షల్లో న్యాయసమీక్ష అధికారాలపై తప్పనిసరిగా ప్రశ్నలు అడుగుతున్నందున ఆ అంశంపై నిపుణ పాఠకులకోసం ప్రత్యేకం..



గ్రూప్-1 ప్రత్యేకం

- న్యాయసమీక్ష అనే భావన అమెరికా రాజ్యాంగం నుంచి వచ్చింది. 1803లో మార్బరీ, మాడిసన్‌ల మధ్య జరిగిన వివాదంలో అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జాన్ మార్షల్ చేసిన ప్రసిద్ధ నిర్ణయం నుంచి న్యాయసమీక్ష సూత్రం పుట్టింది.
- రాజ్యాంగ పరిషత్తు సభ్యులు కేఎం మున్షీ అభిప్రాయం ప్రకారం శాసనం చేత నిర్ణయించిన పద్ధతిలో ప్రాథమిక హక్కుల పరిరక్షణకు న్యాయసమీక్షాధికారం అనివార్యం. రాజ్యాంగంలోని ప్రకరణ 13(2)లో న్యాయ సమీక్షాధికాన్ని న్యాయ వ్యవస్థకు కల్పించారు. శాసనాలు, ఆదేశాలు, ఇతర నోటిఫికేషన్లు ప్రకరణ 13 ప్రకారం ప్రాథమిక హక్కులకు విరుద్ధమైతే సుప్రీంకోర్టు వాటిని కొట్టివేస్తుంది. దీనినే న్యాయసమీక్షాధికారం అంటారు. కేంద్ర చట్టాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు రాజ్యాంగవిరుద్ధంగా ఉన్నట్లయితే వాటిని చట్టవిరుద్ధమైనవిగా తీర్పు ఇచ్చి వాటిని కొట్టివేసే అధికారాన్ని న్యాయసమీక్షాధికారం అంటారు.

న్యాయసమీక్ష -ముఖ్యవివాదాలు

- 1951లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో వైద్య కళాశాలలో కొన్ని కులాలకు రిజర్వేషన్ కోసం చేసిన చట్టాలను హైకోర్టు కొట్టివేస్తే హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. కొన్ని కులాలకు సాయం చేసే ఉద్దేశంతో ఇతర కులాలకు అన్యాయం జరుగకుండా చూడాలని పేర్కొంది. 1951లో ఏకే గోపాలన్ VS స్టేట్ ఆఫ్ మద్రాస్ వివాదంలో సెమినార్ పత్రిక సంపాదకుడైన రమేశ్‌థాపర్‌ను కారణాలు చెప్పకుండా నిర్బంధించడం వ్యక్తి స్వేచ్ఛకు భంగమని, వెంటనే విడుదల చేయమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.
- 1952లో శంకరీప్రసాద్ వివాదం, 1956లో సజ్జన్‌సింగ్ వివాదంలో పార్లమెంట్‌కు ప్రాథమిక హక్కులను సవరించే అధికారం ఉందని, తద్వారా జమిందారీ, జాగీర్దారీ విధానాలను రద్దు చేసిన పార్లమెంటరీ అధికారాన్ని కోర్టు సమర్థించింది.
- 1967లో గోలక్‌నాథ్, స్టేట్ ఆఫ్ పంజాబ్ వివాదంలో ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రకరణ 13కు సంబంధించిన సవరణ గురించి తీర్పు చెబుతూ నిబంధన 368 ప్రకారం చేసే రాజ్యాంగ సవరణలు, ప్రకరణ 13 పరిధిలోకి వస్తాయి కాబట్టి అవి చెల్లవని తీర్పు చెప్పింది. పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరించే అధికారం లేదని పేర్కొంది.
- 1969లో బ్యాంకుల జాతీయీకరణ, రాజాభరణాల రద్దు కోసం చేసిన ఆర్డినెన్సులు ప్రాథమిక హక్కుల పరిరక్షణ దృష్ట్యా చెల్లవని తీర్పు చెప్పింది.
- 1973లో కేశవానందభారతి VS స్టేట్ ఆఫ్ కేరళ వివాదంతో రాజ్యాంగానికి చేసిన 24, 25వ సవరణలు పరిశీలనకు వచ్చాయి. ఈ కేసులో సుప్రీంకోర్టు గోలక్‌నాథ్ వివాదంలో ఇచ్చిన తీర్పును మార్పు చేసి పార్లమెంట్‌కు ప్రాథమిక హక్కులను సవరించే అధికారం ఉందని, అయితే రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చరాదని 13 మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనంలో 9 మంది న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తి ఎస్ఎస్ సిక్రీ ఆధ్వర్యంలో తీర్పు ఇచ్చారు.
- 1980లో మినర్వామిల్స్ వివాదంలో 42వ రాజ్యాంగ సవరణ సుప్రీంకోర్టు పరిశీలనకు వచ్చినప్పుడు రాజ్యాంగ మౌలిక సూత్రాన్ని మళ్లీ నొక్కి చెప్పి, రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంట్‌కు పరిమిత అధికారమే ఉందని స్పష్టం చేసింది. అలాగే న్యాయసమీక్షాధికారం రాజ్యాంగ మౌలిక లక్షణాల్లో అంతర్భాగమని, దానిని పరిమితం చేయడం లేదా మొత్తానికి తీసేయడం జరుగదని సుప్రీంకోర్టు తన తీర్పును వెలువరించింది.
- చంద్రకుమార్ కేసు (1997)లో న్యాయసమీక్షాధికారం అనేది మౌలిక స్వరూప సిద్ధాంతంలో అంతర్భాగమేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

న్యాయ సమీక్షకు అవకాశం లేని అంశాలు

- షెడ్యూల్-IIలో పేర్కొన్న జీతభత్యాలు
- షెడ్యూల్-IV ప్రకారం రాజ్యసభలో రాష్ట్రాలకు కల్పించే ప్రాతినిధ్యం.
- షెడ్యూల్-IX లో పేర్కొన్న భూసంస్కరణలకు సంబంధించిన విషయాలు.
- ప్రకరణ 53 ప్రకారం రాష్ట్రపతి సర్వోన్నత కార్యనిర్వాహణాధికారిగా ఉండటం.
- ప్రకరణ 74(1) ప్రకారం దేశ పాలనలో ప్రధాన మంత్రి అధ్యక్షతన ఉండే మంత్రిమండలి రాష్ట్రపతికి ఇచ్చే సలహాలు.
- ప్రకరణ 77 (1) ప్రకారం దేశ పరిపాలన మొత్తం రాష్ట్రపతి ద్వారానే నిర్వహించడం.
- ప్రకరణ 105 ప్రకారం పార్లమెంట్ సభ్యులకు, సభకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలు/ హక్కులు.
- ప్రకరణ 122 ప్రకారం పార్లమెంట్ వ్యవహారాలపై న్యాయస్థానాలు విచారణ జరుపరాదు.
- ప్రకరణ 154 ప్రకారం రాష్ట్రాల పరిపాలన మొత్తం గవర్నర్‌ల పేరు మీదుగా నిర్వహించడం.
- ప్రకరణ 163(1) ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షతన ఉండే మంత్రిమండలి రాష్ట్రపాలనలో గవర్నర్లకు ఇచ్చే సలహాలు.
- ప్రకరణ 166(1) ప్రకారం రాష్ట్రాల పరిపాలన మొత్తం గవర్నర్ల పేరు మీద నిర్వహించటం.
- ప్రకరణ 194 ప్రకారం శాసనసభ సభ్యులకు, సభకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలు/హక్కులు.
- ప్రకరణ 212 ప్రకారం రాష్ట్ర శాసనసభ ముందు చర్చించిన సభా వ్యవహారాలకు సంబంధించిన అంశాలు.
- ప్రకరణ 361 ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్లకు కల్పించిన ప్రత్యేక మినహాయింపులు.
- ప్రకరణ 392(2) ప్రకారం 1935 చట్టానికి సంబంధించి ఏవైనా అంశాలను ప్రస్తుత రాజ్యాంగంలోకి తీసుకోవడానికి సంబంధించిన రాష్ట్రపతి జారీ చేసే ఉత్తర్వులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి సంబంధించిన విషయాలు.

న్యాయవ్యవస్థ - క్రియాశీలత

- న్యాయశాఖ క్రియాశీలత అనేది న్యాయసమీక్ష అధికారంలో అంతర్భాగం. న్యాయశాఖ క్రియశీలత అంటే న్యాయవ్యవస్థ తన అధికార విధులను మరింత చొరవగా, క్రియాశీలకంగా, ఉదారంగా వినియోగించడం. న్యాయాన్ని ప్రజలకు అందించే క్రమంలో అనేక నూతన పద్ధతులను, ప్రక్రియలను వినియోగించి సమన్యాయ పాలనకు అవసరమైన అన్ని చర్యలను చేపడుతుంది. సామాజిక హక్కులను రక్షిస్తూ సామాన్య ప్రజలకు న్యాయం అందుబాటులోకి తేవడానికి అమెరికాలో ఉద్భవించిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలు ఆస్ట్రేలియాలో మరింత ప్రజామోదం పొందాయి. ఇవి జస్టిస్ పీఎన్ భగవతి (1985), జస్టిస్ వీఆర్ కృష్ణయ్యర్, జస్టిస్ చంద్రచూడ్‌ల హయాంలో విస్తృతంగా వాడుకలోకి వచ్చాయి.

కారణాలు

- శాసన, కార్యనిర్వాహక శాఖలు తమ విధుల నిర్వహణలో వైఫల్యం చెంది ప్రజల నమ్మకాన్ని కోల్పోవడం.
- ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల దీర్ఘకాలిక, నిర్మాణాత్మక, కఠినమైన నిర్ణయాలు చేయకపోవడం వల్ల ప్రజల కనీస అవసరాలు కూడా మెరుగుపర్చని స్థితిలో ప్రభుత్వాలు కొనసాగడం.
- ప్రజాప్రయోజనాల వ్యాజ్యం ద్వారా మూడో వ్యక్తి కూడా కోర్టును ఆశ్రయించే అవకాశాన్ని కల్పిచడం ద్వారా స్వచ్ఛంద సంస్థలు, పౌర హక్కుల సంఘాలు వందల సంఖ్యలో ప్రజాప్రయోజనాలు ఉన్న కేసులను హైకోర్టు, సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చాయి.
- న్యాయస్థానాలు స్వయంప్రేరిత (సుమోటో) కేసులను ప్రవేశపెట్టి ప్రజల హక్కుల కోసం తగిన ఆదేశాలను జారీ చేయడం.

ముఖ్య వివాదాలు

- ఫరీదాబాద్ గనుల్లో పనిచేసే బాలకార్మికుల స్థితిగతులపై బందువా ముక్తి మోర్చా వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు.
- లక్ష్మీకాంత్ VS యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న మోసాలు, చిన్న పిల్లల దత్తత వివాదంలో సుప్రీంకోర్టు తీర్పులు.
- తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో కాలుష్యం, తద్వారా తాజ్‌మహల్‌కు ఉన్న ముప్పు కేసులు
- బీహార్ పశుగ్రాసం కేసు
- జార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి వివాదం
- కర్ణాటక ముఖ్యమంత్రి ఎస్ఆర్ బొమ్మై కేసులో 356వ ప్రకరణ దుర్వినియోగాన్ని అరికట్టడానికి సూచనలు.

న్యాయ ప్రవర్తన

- న్యాయ ప్రవర్తన అనే ప్రక్రియ ఇటీవల కాలంలో ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది. సమాచార హక్కు చట్టం, రాజకీయ ప్రక్రియలపై అధ్యయనంలో ప్రవర్తనా పద్ధతిని అనుసరించడం వల్ల న్యాయమూర్తులను ప్రభావితం చేస్తున్న అంశాలైన క్రమశిక్షణ, పని తీరు, నిబద్ధత మొదలైన విషయాలు ప్రజా సమీక్షకు గురవుతున్నాయి. న్యాయమూర్తులు శీఘ్రగతిన కేసులను విచారించడం, విచారణ సమయంలో విపరీత జాప్యానికి బాధ్యత వహింపజేయడం, న్యాయమూర్తుల ప్రవర్తన ఆదర్శంగా ఉండేలా చేయడం మొదలైన అంశాల పరిశీలనను న్యాయవ్యవస్థ ప్రవర్తన అంటారు. న్యాయమూర్తులు రకరకాల ప్రభావాలకు, ప్రలోభాలకు దూరంగా ఉండటం, వృత్తి నిబద్ధతను, నిష్పాక్షికతను అత్యున్నతమైన వ్యక్తిత్వాన్ని, జాతి, మత, కుల ప్రాంతాలకు అతీతంగా తీర్పులను వెలువరించే గొప్ప లక్షణాలను కలిగి ఉండాలి. అప్పుడే ప్రజలకు న్యాయవ్యవస్థపైన విశ్వాసం ద్విగుణీకృతం అవుతుంది.

కొన్ని కీలకాంశాలు

- భారత ప్రభుత్వ చట్టం (1935), భారత స్వాతంత్ర్య చట్టం (1947)ల కింద చేసిన శాసనాల అన్వయార్థాన్ని వివరిస్తుంది.
- ప్రకరణ 135 ప్రకారం ఫెడరల్ కోర్టు అధికారాలన్నింటిని సుప్రీంకోర్టుకు బదలాయించారు.
- ప్రకరణ 138 ప్రకారం పార్లమెంట్ ఒక చట్టం ద్వారా సుప్రీంకోర్టు అధికార పరిధిని విస్తృతం చేయవచ్చు.
- ప్రకరణ 139 ప్రకారం ప్రాథమిక హక్కులకు సంబంధించిన ఇతర అంశాలపై కూడా రిట్లను జారీ చేసే అధికారాలను పార్లమెంట్ సుప్రీంకోర్టుకు సంక్రమింపజేయవచ్చు.
- ప్రకరణ 139ఏ ప్రకారం సుప్రీంకోర్టులో ఉన్న ఒకే అంశానికి సంబంధించిన కేసులను, అలాగే రాష్ట్ర హైకోర్టుల్లో విచారణలో ఉన్న ఒకే అంశానికి చెందిన వివిధ కేసులన్నింటిని సమీకృతం చేసి విచారించవచ్చు.
- ప్రకరణ 140 ప్రకారం సుప్రీంకోర్టుకు గల అధికారాలను సమర్థవంతంగా నిర్వర్తించటానికి అవసరమైన ఇతర అధికారాలను సుప్రీంకోర్టుకు సంక్రమింపజేస్తూ పార్లమెంట్ తగిన శాసనాలను రూపొందించవచ్చు.
- ప్రకరణ 141 ప్రకారం సుప్రీంకోర్టు ధ్రువీకరించిన లేదా ప్రకటించిన అన్ని అంశాలను దేశంలోని దిగువ న్యాయస్థానాలు తప్పనిసరిగా పాటించాలి.
- ప్రకరణ 142 ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు, ఆదేశాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. వాటికి సంబంధించి పార్లమెంటు విధి విధానాలను రూపొందించాలి. అంతవరకు రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా వివరించిన విధానంలో చర్యలు తీసుకోవాలి.
- ప్రకరణ 144 ప్రకారం దేశంలో ఉన్న అన్ని అధికార సంస్థలు, సివిల్, క్రిమినల్ కోర్టులు, సుప్రీంకోర్టుకు సహాయపడేలా వ్యవహరించాలి.
- ప్రకరణ 145 ప్రకారం పార్లమెంటు రూపొందించిన చట్టాలకు అనుగుణంగా సుప్రీంకోర్టు రాష్ట్రపతి పూర్వానుమతితో న్యాయప్రక్రియలో తాను పాటించాల్సిన నియమాలను, పద్ధతులను నిర్దేశించుకోవచ్చు.
- ప్రకరణ 146 ప్రకారం సుప్రీంకోర్టులో పనిచేసే అధికారులు, ఇతర సిబ్బంది ప్రధాన న్యాయమూర్తి నియంత్రణలో పనిచేస్తారు. వీరి జీతభత్యాలను కేంద్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు.
- ప్రకరణ 147 ప్రకారం రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం, దాని అర్థ వివరణను తెలిపే అధికారం సుప్రీంకోర్టుకు మాత్రమే ఉంటుంది.

తెలంగాణ రచయితలు - రచనలు

రచన - రచయిత - ప్రక్రియ

- యాభై సంవత్సరాల జ్ఞాపకాలు - దేవులపల్లి రామానుజారావు - ఆత్మకథ
- వ్యాస మంజూష, నా సాహిత్యోపన్యాసాలు, సారస్వత నవనీతం, నవ్యకవితా నీరాజనం - దేవులపల్లి రామానుజారావు - సాహిత్య విమర్శ
- సారస్వత వ్యాస ముక్తావళి - బూర్గుల రామకృష్ణారావు - పరిశోధన
- తెలంగాణ ప్రజల సాయుధ పోరాట చరిత్ర - దేవులపల్లి వెంకటేశ్వరరావు - చరిత్ర
- వీరతెలంగాణ పోరాటం - రావి నారాయణరెడ్డి - ఆత్మకథ
- ప్రాచీనాంధ్ర నగరాలు, షితాబుఖాను అను సీతాపతిరాజు, మన తెలంగాణము - ఆదిరాజు వీరభద్రరావు - చరిత్ర
- తెలంగాణ ఆంధ్రోద్యమం - మాడపాటి హనుమంతరావు - సాంస్కృతిక చరిత్ర
- సాహిత్య ధార - జువ్వాడి గౌతమరావు - సాహిత్య విమర్శ
- అభ్యుదయ తెలంగాణ అంశాలు - మాదిరాజు రామకోటేశ్వరరావు - ఆత్మకథ
- చిల్లరదేవుళ్లు, మోదుగుపూలు, మాయజలతారు, శరతల్పం, జనపదం - దాశరథి రంగాచార్య - నవలలు
- చిత్రాంగధ - దాశరథి - నాటకం
- జీవనయానం - దాశరథి - ఆత్మకథ
- అగ్నిధార, రుద్రవీణ, మహాంధ్రోదయం, గాలిబ్ గీతాలు, ఆలోచనాలోచనాలు, కవితాపుష్పకం - దాశరథి - కవిత్వం
- యాత్రాస్మృతి - దాశరథి కృష్ణమాచార్య - ఆత్మకథ
- అంతస్స్రవంతి, అంపశయ్య, బాంధవ్యాలు, ముళ్లపొదలు - నవీన్ - నవలలు
- భూమిస్వప్నం, ప్రాణహిత - నందిని సిధారెడ్డి - కవిత్వం
- ఇగురం - నందిని సిధారెడ్డి - సాహిత్య విమర్శ
- కళ్యాణ మంజీరాలు - కౌముది - నవల
- శోభ - కవిరాజమూర్తి - నవల
- మహైక - కవిరాజమూర్తి - కవిత్వం
- ఇసిత్రాం - పీ లక్ష్మణ్ - కవిత్వం
- దూదిమేడ - నాళేశ్వరం శంకరం - కవిత్వం
- ఖడ్గ తిక్కన - పులిజాల గోపాలరావు - కవిత్వం
- కొలిమంటుకుంది - అల్లం రాజయ్య - నవల
- ఊరికి ఉప్పలం, జిగిరి - పెద్దింటి అశోక్ కుమార్ - నవల



- పాంచజన్యము - గడియారం రామకృష్ణ శర్మ - కవిత్వం
- వయొలిన్ రాగమో-వసంత మేఘమో - కందుకూరి శ్రీరాములు - కవిత్వం
- మంజీర నాదాలు - వేముగంటి నరసింహాచార్యులు - కవిత్వం
- తెలుగు సాహిత్యం-మరో చూపు - రంగనాథాచార్యులు - సాహిత్య విమర్శ
- ఆరో జానపద సాహిత్యం-తెలుగు ప్రభావం - పేర్వారం జగన్నాథం - పరిశోధన
- రుద్రమదేవి - వద్దిరాజు సోదరులు - నవల
- పావని - కోకల సీతారామ శర్మ - నవల
- బతుకుపోరు - బీఎస్ రాములు - నవల
- తెలంగాణ కథకులు, కథనరీతులు - బీఎస్ రాములు - సాహిత్య విమర్శ
- వాగ్భూషణం - ఇరివెంటి కృష్ణమూర్తి - వ్యాసం
- కన్యాశుల్కం-మరోచూపు - కోవెల సంపత్ కుమారాచార్య - సాహిత్య విమర్శ
- పూర్వకవుల కావ్యదృక్పథాలు, తెలుగు ఛాందోవికాసం, మన పండితులు-కవులు-రచయితలు, ఆంధునిక సాహిత్య విమర్శ-సాంప్రదాయక రీతి - కోవెల సంపత్‌కుమారాచార్య - సాహిత్య పరిశోధన
- చెలినెగళ్లు, సముద్రం - వరవరరావు - కవిత్వం
- తెలంగాణ విమోచనోద్యమం-తెలుగు నవల - వరవరరావు - సాహిత్య విమర్శ
- జ్యోత్స్నా పరిధి - కోవెల సుప్రసన్నాచార్య - నాటకం
- సహృదయ చక్రం, భావుకసీమ, అధ్యయనం, అంతరంగం, చందనశాఖ - కోవెల సుప్రసన్నాచార్య - సాహిత్య విమర్శ
- జీవనగీతి, నా గొడవ - కాళోజీ నారాయణరావు - కవిత్వం
- ఇది నా గొడవ - కాళోజీ - ఆత్మకథ
- ఆదర్శ లోకాలు - కేవల్ నరసింహారావు - నాటకం
- నవ్వని పువ్వు, రామప్ప, వెన్నెలవాడ - సినారె - గేయనాటికలు
- మంటలు మానవుడు - సినారె - కవిత్వం
- ఆధునికాంధ్ర కవిత్వం-సంప్రదాయం, ప్రయోగాలు - సినారె - పరిశోధన
- సమీక్షణం, వ్యాసవాహిని - సినారె - సాహిత్య విమర్శ
- మందార మకరందాలు - సినారె - సాహిత్య విశ్లేషణ
- మా ఊరు మాట్లాడింది - సినారె - మాండలికం
- విశ్వంభర, మట్టీ మనిషీ ఆకాం, భూమిక, జలపాతం, విశ్వనాథనాయకుడు, ఋతుచక్రం - సినారె - కవిత్వం
- కర్పూర వసంతరాయలు - సినారె - గేయ నాటిక
- మాయాజూదం - వల్లంపట్ల నాగేశ్వరరావు - నాటకం
- గోవా పోరాటం - పాములపర్తి సదాశివరావు - నాటకం
- భిషగ్విజయం - చొల్లేటి నృసింహాశర్మ - నాటకం
- చలిచీమలు - పీవీ రమణ - నాటకం
- రుద్రమదేవి - అడ్లూరి అయోధ్యరామయ్య - నాటకం
- హాలికుడు - చలమచర్ల రంగాచార్యులు - నాటకం
- విచిత్ర వివాహం, పాపారాయ నిర్యాణం అనుబొబ్బిలి సంగ్రామం - శేషాద్రి రమణ కవులు - నాటకాలు
- వైశాలిని - వానమామలై వరదాచార్యులు - నాటకం
- మణిమాల, విప్రలబ్ధ, పోతన చరిత్రము, ఆహ్వానం - వానమామలై వరదాచార్యులు - కవిత్వం
- కీచక వధ - బీవీ శ్యామరాజు - నాటకం
- అర్జున పరాభవం, పాదుకా పట్టాభిషేకం, ప్రచండ భార్గవం, ఉత్తర గోగ్రహణం - శేషాద్రి రమణ కవులు - నాటకాలు
- ఉషా పరిణయం - బోడవరపు విశ్వనాథకవి - నాటకం
- గొల్ల రామవ్వ - పీవీ నరసింహారావు - కథ
- మంగయ్య అదృష్టం - పీవీ నరసింహారావు - నవల
- ముంగిలి - సుంకిరెడ్డి నారాయణరెడ్డి - సాహిత్య విమర్శ
- సంవిధానం - గుడిపాటి - సాహిత్య విమర్శ
- షబ్నవీసు - సంగిశెట్టి శ్రీనివాస్ - సాహిత్య విమర్శ
- తెలుగు కవిత-సాంఘిక సిద్ధాంతాలు, నవల-నవలా విమర్శకులు - ముదిగొండ వీరభద్రయ్య - సాహిత్య విమర్శ
- ఆంధ్ర సాహిత్య విమర్శ - ఆంగ్లప్రభావం - జీవీ సుబ్రమణ్యం - సాహిత్య విమర్శ
- తెలుగులో హరివంశాలు - పీ యశోదారెడ్డి - సాహిత్య పరిశోధన
- నన్నెచోడుని కవిత్వం - అమరేశం రాజేశ్వర శర్మ - సాహిత్య విమర్శ
- అభివీక్షణం, అన్వీక్షణం, సమవీక్షణం - ఎస్వీ రామారావు - సాహిత్య విమర్శ
- తెలుగు సాహిత్య విమర్శ-అవతరణ వికాసం - ఎస్వీ రామారావు - పరిశోధన
- తెలుగు సాహిత్యం-పరిశోధన, ఆంధ్ర వచన వాఙ్మయం-వ్యుత్పత్తి వికాసాలు - ఎం కులశేఖర్‌రావు - పరిశోధన
- ప్రబంధ వాఙ్మయ వికాసం - పల్లా దుర్గయ్య - పరిశోధన
- తెలుగుపై ఉర్దూ పారశీకాల ప్రభావం, ఆంధ్ర శతక వాఙ్మయ వికాసం - కే గోపాలకృష్ణారావు - పరిశోధన
- చరిత్రకెక్కని చరితార్థులు - బీ రామరాజు - పరిశోధన
- ఆంధ్ర యోగులు - బీ రామరాజు - తత్వం
- ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి - ఖండవల్లి లక్ష్మీరంజనం, బాలేందుశేఖరం - సంస్కృతి, చరిత్ర
- ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహం - ఖండవల్లి లక్ష్మీరంజనం - సాహిత్య చరిత్ర
- సంస్థానాలు-సాహిత్య పోషణ, ఆశ్రమవాస చతుష్టయం - కేశవపంతుల నరసింహాశాస్త్రి - పరిశోధన
- ప్రబంధ పాత్రలు - కేశవపంతుల నరసింహాశాస్త్రి - సాహిత్య విమర్శ
- సంస్థానాలు-సాహిత్యపోషణ, ఆశ్రమవాస చతుష్టయం - కేశవపంతుల నరసింహాశాస్త్రి - పరిశోధన
- తెలంగాణ శాసనాలు-II - గడియారం రామకృష్ణశర్మ - పరిశోధన
- శతపత్రం - గడియారం రామకృష్ణశర్మ - ఆత్మకథ
- ఆంధ్రుల సాంఘిక చరిత్ర - సురవరం ప్రతాపరెడ్డి - చరిత్ర, సాహిత్య పరిశోధన
- రామాయణ విశేషాలు - సురవరం ప్రతాపరెడ్డి - సాహిత్య పరిశోధన

ప్రతిభకు పరీక్ష

1. ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆహార పదార్థాల/ద్రవాలల్లో లిక్విడ్ నైట్రోజన్ గ్యాస్ వాడకాన్ని నిషేధించింది?
   1) హర్యానా 2) కేరళ
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
2. ఇంద్రావతి నేషనల్ పార్క్ అడవి దున్నలకు ప్రసిద్ధిచెందినది. ఈ పార్క్ సుమారు 2799.08 చదరపు కి.మీ. విస్తీర్ణం కలిగి ఉంది. అయితే ఈ పార్క్ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఉత్తరాఖండ్ 2) ఛత్తీస్‌గఢ్
   3) మధ్యప్రదేశ్ 4) జార్ఖండ్
3. కేర్ క్యాపెయిన్ ప్రోగ్రామ్ హెల్త్ స్కీంను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
   1) కేరళ 2) తెలంగాణ
   3) పంజాబ్ 4) రాజస్థాన్
4. కెనరాబ్యాంక్ తన మొదటి డిజిటల్ బ్యాంకింగ్ బ్రాంచ్ 'క్యాండీ'ని ఇటీవల ఏ నగరంలో ప్రారంభించింది?
   1) హైదరాబాద్ 2) మైసూర్
   3) ముంబై 4) బెంగళూరు
5. ప్రపంచ పులుల దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకొంటారు?
   1) జూలై 28 2) జూలై 29
   3) జూలై 27 4) జూలై 30
6. 'మృగవని' జాతీయ పార్క్ 3.6 చ.కి.మీ విస్తీర్ణంలో ఉంది. దీనిలో సుమారు 600 రకాల వృక్ష జాతులు, అడవి పిల్లి, ఇండియన్ ర్యాట్ స్నేక్, ఫ్లవర్ పికర్ తదితర జంతు, పక్షులు ఉన్నాయి. ఇది ఎక్కడ ఉంది?
   1) హైదరాబాద్ 2) తిరుపతి
   3) శ్రీశైలం 4) ఆదిలాబాద్

సమాధానాలు మంగళ వారం నిపుణలో...

1-1, 2-2, 3-1, 4-1, 5-1, 6-1


V CREATIONS
KALAIPPULI S. THANU
DHANUSH
KAJOL
వీఐపీ 2
WUNDERBAR FILMS
STORY - DIALOGUES
DHANUSH
SCREENPLAY - DIRECTION
SOUNDARYA RAJINIKANTH
AUGUST RELEASE
PRODUCED BY KALAIPPULI S. THANU & DHANUSH
RAGHUVARAN IS BACK



SMT.ANITHA PRESENTS
SRI VENKATESHWARA CREATIONS
'DIL' RAJU PRODUCTION
3RD WEEK
తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న
BLOCKBUSTER
SEKHAR KAMMULA'S
ఫిదా
RAJU SHIRISH
HARSHITH REDDY
TS 16EG 4788


నేడే విడుదల
Sukumar writings
AFTER కుమారి 21F
SUKUMAR presents
దర్శకుడు
His passion.. her love...
DARSAKUDU
STORY, SCREENPLAY, DIALOGUES & DIRECTION JAKKA HARI PRASAD
PRODUCERS BNCSP VIJAYA KUMAR THOMAS REDDY ADURI RAVI CHANDRA SATTI
MUSIC SAI KARTHEEK CINEMATOGRAPHY PRAVEEN ANUMOLU EDITING NAVIN NOOLI EXECUTIVE PRODUCER RAMESH KOLA ART B RAMCHANDAR SINGH


BUTTA BOMMA
CREATIONS
WIN WIN WIN
CREATIONS
నేడే
విడుదల
KRISHNAVAMSI
నక్షత్రం
TO PROTECT & SERVE
PRODUCERS
K. SRINIVASULU S. VENUGOPAL SAJJU
BHEEMS CECEROLIO BHARATH MADHUSUDANAN HARI GOWRA SHIVA Y PRASAD
SREEKANTH NAROJ SRIDHAR KANAL KANNAN JASHUA ANITHA LAMA GANESH
eshan design
U/A
ADITYA MUSIC

సిటీ వాటర్.. క్వాలిటీ సూపర్

• జలమండలికి ఐఎస్‌వో ధ్రువపత్రం • ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ అభినందనలు



హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్న జలమండలికి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండ ర్డైజేషన్ (ఐఎస్‌వో) గుర్తింపు లభించింది. ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిత్యం 90 లక్షల మందికి శుద్ధజలాలను అందిస్తున్నందుకు ఈ గుర్తింపు దక్కింది. సంస్థ ప్రతినిధులు గురువారం ఐఎస్‌వో ధ్రువీకరణ పత్రాన్ని జలమండలి అధికారులకు అందజేశారు. వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణా, గోదావరి నదుల నుంచి నీటిని సేకరిస్తున్న జలమండలి.. వాటిని శుద్ధిచేసి, నిల్వచేసి, పంపింగ్ చేస్తూ నగరవాసులకు అందిస్తున్నది. 2017 జూలై 15వ తేదీ నుంచి 2020 జూలై 14 వరకు ఐఎస్‌వో గుర్తింపు చెల్లుబాటు కానుంది. జలమండలికి ఐఎస్‌వో గుర్తింపు లభించడంపై రాష్ట్ర ఐటీ, పురపాలక పట్టణాభివృద్ధిశాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపారు. ఎండీ దానకిశోర్, ఉద్యోగులు, సిబ్బంది పనితీరుపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఐఎస్‌వో గుర్తింపు దక్కడంపై జలమండలి ఎండీ దానకిశోర్ సైతం హర్షం వ్యక్తంచేశారు. సుదూర ప్రాంతం నుంచి నీటిని తీసుకొచ్చి నగరవాసులకు నాణ్యమైన నీటినందిస్తున్న సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అధికారులు, సిబ్బంది అందరూ కలిసికట్టుగా కృషిచేస్తున్నందుకే ఈ గుర్తింపు వచ్చిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి, సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించే సంస్థలకు ఐఎస్‌వో గుర్తింపునిస్తున్న విషయం తెలిసిందే.

వీవోఏల గౌరవ వేతనం మూడు వేలు

- ప్రస్తుత 2 వేల కమీషన్‌కు అదనం
- ఉత్తర్వులు జారీ.. ఏప్రిల్ నుంచే అమల్లోకి
- మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్
- రాష్ట్రవ్యాప్తంగా 18,836 మంది విలేజ్ ఆర్గనైజేషన్స్ అసిస్టెంట్లకు లబ్ధి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర సర్కారు మాట నిలబెట్టుకున్నది. విలేజ్ ఆర్గనైజేషన్స్ అసిస్టెంట్ల (వీవోఏ)కు నెలకు రూ.3 వేల గౌరవవేతనం అందజేసేందుకు గురువారం ఉత్తర్వులు జారీచేసింది. గతంలో వీవోఏలకు గ్రామ సమైక్య సంఘాల ద్వారా నెలకు రూ.2వేల కమీషన్ అందేది. ప్రస్తుతం సర్కారు తీసుకున్న నిర్ణయంతో గౌరవవేతనంతో కలిపి వీరు నెలకు రూ.5వేలు అందుకోనున్నారు. సెర్ప్ సిద్ధంచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా.. ప్రభుత్వం జీవో 58ని విడుదలచేసింది. తాజా ఉత్తర్వుల ప్రకా రం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి తెలంగాణలోని 18,836 మంది వీవోఏలకు రూ.3 వేల గౌరవవేతనం అందనున్నది. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీకి అనుగుణంగా ఉత్తర్వులు జారీచేసినట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గ్రామాల్లో మహిళా చైతన్యం, సామాజిక రుగ్మతలను రూపుమాపడం, అక్షరాస్యత పెంపునకు వీవోఏలు కృషిచేయాలని కోరారు. ఉపాధిహామీ, హరితహారం లాంటి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో వీవోఏలు ముందుండాలని సూచించారు. గ్రామ మహిళాసంఘాలతో సమావేశాలు నిర్వహించడం, బుక్‌కీపింగ్ చేయడంతోపాటు రోజువారీ కార్యక్రమాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు.

660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

లక్ష్యం చేరుకోవాలి

- 11 ఏరియాల జీఎంలకు సింగరేణి సీఎండీ శ్రీధర్ ఆదేశం



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సింగరేణి సంస్థ ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎండీ ఎన్ శ్రీధర్ ఆదేశించారు. ప్రతి గని, ప్రతి ఏరియా కు కేటాయించిన లక్ష్యాలను నిత్యం సాధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో 11 ఏరియాల జనరల్ మేనేజర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఏరియాలవారీగా ఒక్కొక్క జీఎంతో ఆయన సమీక్షి లక్ష్యాల సాధనకు గల అవరోధాలు, వాటి పరిష్కారాల గురించి డైరెక్టర్లతో చర్చించి అప్పటికప్పుడే నిర్ణయాల్ని తీసుకున్నారు.

కోటి మొక్కల లక్ష్యం: తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో కోటి మొక్కలు నాటాలన్న సింగరేణి లక్ష్యాన్ని చేరుకోవాలని ఏరియాల జీఎంలను ఆదేశించారు. 45 లక్షల మొక్కలను నాటడంపై సంతోషం వ్యక్తం చేశారు. సమావేశంలో డైరెక్టర్లు పవిత్రన్‌కుమార్, బీ భాస్కరరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఫొటో జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి పోటీలు

బషీర్‌బాగ్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫొటో జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఛాయా చిత్రాల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్ట్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనుమల్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కేఎన్ హరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న ఫొటోజర్నలిస్టులు ఈ నెల 15వ తేదీలోపు తాముతీసిన ఫొటోలను 8X12 లేదా 10X12 సైజులో హైదరాబాద్‌లోని 'తెలంగాణ రాష్ట్ర ఫొటోజర్నలిస్ట్స్ యూనియన్ కార్యాలయం, రెండో అంతస్తు, దేశోద్ధారకభవన్ బషీర్‌బాగ్, హైదరాబాద్ 500001' అనే చిరునామాకు పంపాలని కోరారు. 19న విజేతల ప్రకటనతోపాటు దేశోద్ధారకభవన్‌లో ఛాయాచిత్రాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.10 వేలు, రూ.7 వేలు, రూ.3 వేల నగదుతోపాటు 15 ప్రత్యేక బహుమతులను ఈ నెల 23న ప్రదానం చేయనున్నట్టు వివరించారు.

అమెజాన్ ఆధ్వర్యంలో ఆంగ్ల సాహిత్యంపై పోటీలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: అమెజాన్ ఆధ్వర్యంలో కిండల్ డైరెక్ట్ పబ్లిషింగ్ పేరుతో ఆంగ్ల సాహిత్యంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ప్రముఖ రచయితలు చేతన్‌భగత్, అశ్విన్‌సంఘీ, జోయన్‌కొలిన్స్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారు. విజేతలకు రూ.10లక్షలు బహుమతిగా అందించనున్నారు. వివరాలకు kdp.amazon.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

రైల్వేలో మాదకద్రవ్యాల నిరోధానికి చర్యలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రంలోని అన్ని రైల్వేస్టేషన్లలో ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటుచేసినట్లు రైల్వే డీజీపీ కృష్ణప్రసాద్ గురువారం మీడియాకు తెలిపారు. జూలై 18 నుంచి 31వరకు వికారాబాద్, సికింద్రాబాద్, వరంగల్, కాజీపేట, డోర్నకల్‌లో చేపట్టిన తనిఖీల్లో తొమ్మిది కేసులు నమోదు చేయడంతో పాటు 15 మందిని అరెస్టు చేశామని ఆయన పేర్కొన్నారు. నిందితుల నుంచి 307 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో మిగతా ప్రాంతాలపై కూడా నిఘా పెట్టామన్నారు. గంజాయి ముఠాలను పట్టుకుంటున్న సిబ్బందికి రివార్డులు ఇవ్వనున్నట్టు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.

ఏపీలో వైద్యురాలు అదృశ్యం

హైదరాబాద్/అమరావతి, నమస్తే తెలంగాణ: ఆంధ్రప్రదేశ్‌లో ఓ పీహెచ్‌సీ వైద్యురాలు అదృశ్యమైన ఘటన సంచలనం సృష్టించింది. ఆమెతో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్న ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. కృష్ణాజిల్లా జగ్గయ్యపేటకు చెందిన సూర్యకుమారి కుటుంబం కర్ణాటకలో స్థిరపడింది. ఆమె సోదరుడు అక్కడే ఐఏఎస్‌గా పనిచేస్తున్నారు. ఏపీలో ఎంబీబీఎస్ పూర్తిచేసిన సూర్యకుమారి ఆరునెలలుగా వినన్నపేటలో పరిధిలోని తెల్లదేవరపల్లి పీహెచ్‌సీలో వైద్యురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు. రెండురోజుల కిందట విజయవాడ తూర్పు మాజీ ఎమ్మెల్యే జయరాజ్ కుమారుడు విద్యాసాగర్ ఇంటికి వెళ్లి అదృశ్యమయ్యారు. సూర్యకుమారి తల్లి ఫిర్యాదు మేరకు విద్యాసాగర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇంట్లో తనిఖీలు చేసి, సీసీటీవీ ఫుటేజీ స్వాధీనం చేసుకున్నారు.

సృజనాత్మకత, నవకల్పనలకు 'గీతం' పెద్దపీట

- సాహిత్యోత్సవం ప్రారంభోత్సవంలో ప్రో వీసీ శివప్రసాద్




గురువారం లిటరరీ ఫెస్ట్‌ను జ్యోతివెలిగించి ప్రారంభిస్తున్న గీతం వర్సిటీ ప్రో వీసీ శివప్రసాద్

హైదరాబాద్: విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని పెంపొందించి వారిలో ఆలోచనలను రేకెత్తించి నవకల్పనలు చేసేలా తాము ప్రోత్సహిస్తున్నట్టు గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రో వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్ శివప్రసాద్ చెప్పారు. 'లవుజ్-ఓ-ఫీలియా' పేరిట ఏర్పాటుచేసిన ఒకరోజు సాహిత్యోత్సవాన్ని (లిటరరీ ఫెస్ట్)ను గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 'కేఎన్‌వోడబ్ల్యూ-నో' పేరిట రూపొందించిన గీతం ఆన్‌లైన్ న్యూస్‌లెటర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో గీతం హైదరాబాద్ బిజినెస్ స్కూల్ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై లక్ష్మణ్‌కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఏ-ఐపీసీసీ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ ప్రభంజనం

హైదరాబాద్: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆగస్టు ఒకటిన ప్రకటించిన సీఏ-ఐపీసీసీ పరీక్షా ఫలితాల్లో తమ సంస్థ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో మొదటి యాభైలో తొమ్మిది ర్యాంకులు సాధించారని మాస్టర్‌మైండ్స్ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 16, 23, 27, 32, 34, 35, 39, 40, 42వ ర్యాంకులు పొందారని ఆయన పేర్కొన్నారు. మొదటి 50 ర్యాంకుల్లో తమ సంస్థ విద్యార్థులే 20 శాతం ర్యాంకులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందిని ఆయన అభినందించారు.



సీఏ-ఐపీసీసీ పరీక్షా ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో మాస్టర్‌మైండ్స్ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్

పేదింటి పెండ్లికూతుళ్లకు అండ

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో 2,33,838 మందికి లబ్ధి
- ఈ ఆర్థిక సంవత్సరంలోనే 40 వేలమందికి ఆర్థికసాయం
- ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన 1218 మందికి ప్రయోజనం



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని పేదింటి ఆడబిడ్డల పెండ్లికి సర్కారు ఆపన్నహస్తం అందిస్తున్నది. పెండ్లిచేయడం కష్టంగా ఉన్న కుటుంబాలకు పెద్దదిక్కుగా మారి ఆర్థికసాయం చేస్తున్నది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తొలుత రూ.51వేలు అందించిన ప్రభుత్వం.. ఆ మొత్తాన్ని రూ.75,116కు పెంచింది. ఇప్పటివరకు 2,33,833 మందికి పథకాల ఫలాలను అందించింది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 40వేల మందికి పథకం కింద లబ్ధి చేకూర్చింది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన వారికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఇప్పటివరకు 2,33,838 మందికి అధికారులు ఆర్థికసాయం చేశారు. ఇందులో షాదీముబారక్ కింద 67,317 మంది ముస్లిం ఆడబిడ్డలకు పెండ్లి ఖర్చుల కింద ఆర్థిక సహకారం అందించారు. పథకాన్ని మొదట ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకే పరిమితం చేయగా.. తర్వాత బీసీలకు వర్తింపజేశారు. ఇప్పటివరకు 58 వేలమంది బీసీ ఆడబిడ్డలకు పెండ్లికోసం సాయం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి వివిధ ఉన్నతకులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి సైతం పథకం ఫలాలను అందిస్తున్నారు. ఇతర కులాల్లో వెనుకబడిన వారి వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల కంటే తక్కువ ఉన్న వారికే పథకం వర్తింపజేస్తూ.. నాలుగు నెలల్లోనే 1218 మందికి ఆర్థిక సహకారం అందించారు. పథకం మొదట్లో ఆడబిడ్డ పెండ్లి ఖర్చుల కోసం ఆడపిల్ల పేరున ఆర్థికసాయాన్ని ఇవ్వడంతో.. పెండ్లి తరువాత మగపెండ్లి వారు కట్నం కింద వాటిని తీసుకుంటున్నారన్న విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. దీంతో పెండ్లి కుదిరిన తరువాత ఖర్చుల కోసం ఆ డబ్బును ఆడబిడ్డ తల్లిదండ్రుల పేరుతో ఇవ్వాలని నిర్ణయించి అమలుచేస్తున్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1 నుంచి జూలై 31వ తేదీ వరకు 40 వేలమంది ఆడబిడ్డలకు ఆర్థికంగా అండగా నిలిచారు. సగటున నెలకు 10 వేల మందికి సాయం చేశారు. ఇందులో 23 వేల మంది బీసీలు ఉండగా, ఇతర కులాల్లో 1218 మంది ఉన్నారు.

కేంద్రం దృష్టిని ఆకర్షించిన కల్యాణలక్ష్మి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు కేంద్రం దృష్టిని ఆకర్షించాయి. వీటి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం 'షాదీశగున్' పథకాన్ని దేశమంతా అమలుచేయాలనే ఆలోచనలో ఉన్నట్టు కేంద్ర మంత్రి అబ్బాస్ నక్వీ గతంలో అన్నారు. పెండ్లి చేసుకునే పేదింటి ఆడబిడ్డలకు రూ.25 వేల ఆర్థికసాయం చేయాలన్న ఆలోచన ఉందని ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలోనూ రాష్ట్ర మంత్రులతో అన్నట్టు సమాచారం.

డ్రగ్స్ మాఫియాపై లోతుగా విచారణ

- నిందితుల కాల్‌డాటాను ఛేదిస్తున్న సిట్
- బయటపడుతున్న వీఐపీలు, సినీ ప్రముఖులు
- కౌన్సెలింగ్ ఇవ్వాలని నిర్ణయించిన అధికారులు
- నైజీరియన్ల విచారణలో కొత్త ముఠాల పేర్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రం నుంచి డ్రగ్స్ మాఫియాను కూకటివేళ్లతో ఏరివేయాలన్న ప్రభుత్వం లక్ష్యం మేరకు ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) అంతర్గత విచారణను వేగవంతం చేసింది. ఇప్పటి వరకు 23 మంది డ్రగ్స్ ముఠాలను అరెస్ట్‌చేసి జైల్లో పెట్టింది. నిందితుల కాల్‌డాటా ఆధారంగా 1,275 వీఐపీలు, 100 వాట్సప్ కాంటాక్ట్‌ల నుంచి సమాచారం సేకరించారు. వీరిలో సినీ ప్రముఖులు, 20 ఎమ్మెన్సీ కంపెనీల ప్రతినిధులు, 10 సాఫ్ట్‌వేర్ కంపెనీల ఉద్యోగులు, 25 ఇంటర్నేషనల్ పాఠశాలల విద్యార్థులు ఉన్నట్టు సమాచారం. వారిని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చేపనిలో అధికారులు ఉన్నారు. నిందితులు ఎంత మందికి డ్రగ్స్ సరఫరా చేశారన్న విషయంపై విచారణ సాగుతున్నది. ఇప్పటివరకు విచారణ పూర్తయినవారి నుంచి మరిన్ని సాక్ష్యాధారాలు సేకరించేపనిలో సిట్ బిజీగా ఉన్నది.

ప్రధాన నిందితుడు కెల్విన్

హైజెనిక్ డ్రగ్స్ మాఫియాలోని ఇప్పటివరకు పట్టుబడినవారిలో కెల్విన్ ప్రధాన నిందితుడు. కర్ణాటకకు చెందిన కెల్విన్(28) బీటెక్ పూర్తిచేసి బోయిన్‌పల్లిలో ఉంటూ హెచ్ఎస్‌బీసీలో ఉద్యోగం చేస్తున్నాడు. సంగీతంలో ప్రవేశం ఉన్న అతను తన నివాసం వేదికగా ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ డ్రగ్స్, గంజాయిని విక్రయిస్తున్నట్టు విచారణలో తేలింది. మిగతా నిందితులు కూడా ఉన్నత విద్యావంతులే. వీరిలో ఎండీ అబ్దుల్ ఖుద్దూస్ (29) ఎంబీఏ పూర్తిచేసి ఎంఎన్‌సీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఎండీ అబ్దుల్ వాహిద్ (20) బీటెక్ విద్యార్థి.కుందన్ సింగ్ (23) బీబీఏ చదివి కారు ట్రావెల్స్, బీటెక్ చదివిన వీ నిఖిల్‌శెట్టి(23) స్టార్టప్ కంపెనీ నిర్వహిస్తున్నాడు. అమన్ నాయుడు(25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, వీ రవికిరణ్ (34) బీటెక్, ఎంబీఏ పూర్తిచేసి యోగా శిక్షకుడుగా పనిచేస్తున్నారు. బ్రెండన్ బెన్ (20) ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ నిర్వహిస్తున్నారు. డ్రగ్స మాఫియాలో అరెస్టయిన 20 మందిలో ఐదుగురు విదేశీయులు మైక్ కమింగ(నెదర్లాండ్), బెర్నాడ్ విల్సన్, నోవా విల్సన్(నైజీరియా), రీఫెల్ ఎలెక్స్ విక్టర్(సౌతాఫ్రికా), అనీష్ డుండూ(అమెరికా) ఉన్నారు. వీరు ఇండియాకు వ్యాపారుల పనుల ముసుగులో వచ్చి డ్రగ్స్‌ను విక్రయిస్తున్నట్లు తేలింది. జైల్లో ఉన్న వీరిని మరింత సమాచారం కోసం కస్టడీకి తీసుకోవాలని సిట్ భావిస్తున్నది.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా వీడియోలు

డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలు, అనారోగ్యాన్ని వివరించే వీడియోలను పాఠశాలల్లో, కాలేజీల్లో ప్రదర్శించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిద్ధమైంది. ఇప్పటికే వివిధరకాల వీడియోలను రూపొందించింది. డ్రగ్స్ వినియోగదారులు ఏదైనా సమాచారం టోల్‌ఫ్రీ నెంబర్‌కు అందిస్తే వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

వెలుగులోకి వచ్చిన గ్యాబ్రియల్

ఇటీవల పట్టుబడిన నైజీరియన్ డ్రగ్స్ ముఠా విచారణలో రాచకొండ పోలీసులకు కీలక సమాచారం లభించింది. గురువారం నలుగురు నిందితుల విచారణ పూర్తవడంతో కోర్టులో హాజరుపరిచారు. గ్యాబ్రియల్ గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి ఇచ్చేవాడని నిందితులు సంగీత, హెన్రీ, జాన్‌పాల్, కాస్మోస్ వెల్లడించారు. అతనికి టచ్‌లో ఉన్నవారికే రాజేంద్రనగర్, సైనిక్‌పురిలో డ్రగ్స్ సరఫరా చేశామని తెలిపారు. వీరిచ్చిన సమాచారంతో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్ ప్రాంతాల్లో డ్రగ్స్ వినియోగిస్తున్న పలువురిని పోలీసులు విచారించగా ఇతర ముఠాల వివరాలు తెలియడంతో గాలింపు చేపట్టారు. ప్రధాన సూత్రధారి గ్యాబ్రియల్‌ను త్వరలో అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

ప్రగతిపథంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్

- రూ.300 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా ప్రణాళికలు- చైర్మన్ కోలేటి దామోదర్



గురువారం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ కోలేటి దామోదర్

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: ముఖ్యమంత్రి కేసీఆర్ కలను సాకారం చేసేందుకు పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ తనవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. దేశంలోనే రాష్ట్ర పోలీస్ నంబర్‌వన్ స్థానంలో ఉన్నదని, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ కూడా అదే దిశగా ప్రగతిపథంలో దూసుకెళ్తున్నదని చెప్పారు. చైర్మన్ దామోదర్ గురువారం హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.300 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. కొద్దికాలంలోనే నిర్మాణరంగంలో తనదైన ముద్రను వేయడంలో సఫలీకృతమైనట్టు తెలిపారు. 2017-18లో రాష్ట్రంలో 116 పోలీసు స్టేషన్ల భవనాలు, క్వార్టర్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.93.07 కోట్లు మంజూరు చేసిందన్నారు. 13 జిల్లా పోలీసు కార్యాలయాలు, రెండు పోలీసు కమిషనరేట్ల నిర్మాణానికి రూ.375 కోట్లు, ఐఆర్ బెటాలియన్స్ నిర్మాణానికి రూ.20 కోట్లు, గ్రేహౌండ్స్ దళాల పనులకు రూ.68 కోట్లు, జైళ్లశాఖకు చెందిన 31 పనులకు రూ.4. 44 కోట్లు, అగ్నిమాపకశాఖ 137 పనులకు రూ.23.15 కోట్లు మంజూరయ్యాయని, వీటిలో పలు పనులు పురోగతిలో ఉన్నట్టు వివరించారు. అన్ని జిల్లాల్లో పోలీసు క్వార్టర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఆయా జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న క్వార్టర్ల పరిస్థితి, అవసరాలను పరిశీలిస్తున్నట్టు పేర్కొన్నారు. కరీంనగర్‌లో పోలీసు కమిషనరేట్ భవనం, క్వార్టర్లు, ఏఆర్ క్వార్టర్స్, క్యాంప్ కార్యాలయం నిర్మాణానికి రూ.వంద కోట్లతో పనులు చేపడుతున్నట్టు దామోదర్ తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ మల్లారెడ్డి, చీఫ్ ఇంజినీర్ గోపాలకృష్ణ, ఎస్ఈ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడ పాదయాత్రకు మళ్లీ బ్రేక్



గురువారం ఏపీలోని కిర్లంపూడి నుంచి పాదయాత్రగా బయలుదేరిన కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభాన్ని అడ్డుకున్న పోలీసులు

- కిర్లంపూడిలో ఉద్రిక్త వాతావరణం

హైదరాబాద్/ అమరావతి, నమస్తే తెలంగాణ: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చలో అమరావతి పాదయాత్రకు మళ్లీ బ్రేక్ పడింది. గురువారం కిర్లంపూడి నుంచి పాదయాత్రకు బయల్దేరిన ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. ముద్రగడకు విధించిన గృహ నిర్బంధం గురువారం ముగియడంతో ఆయన తన అనుచరులు, మద్దతుదారులతో కలసి బయటకు వచ్చారు. పాదయాత్ర చేయడానికి వీలులేదని పోలీసులు చెప్పడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. యాత్రకు అనుమతి ఇచ్చేంతవరకు తన ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుందని ముద్రగడ స్పష్టం చేశారు. చంద్రబాబు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పాదయాత్రను అడ్డుకోవడం సరికాదని, యాత్ర రూట్‌మ్యాప్‌ను ప్రభుత్వానికి అందజేసినా.. కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని విమర్శించారు. మరోవైపు మద్రగడ నివాసం వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి.

సర్కారు దవాఖానల్లో 41 శాతం పెరిగిన ప్రసవాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సర్కారు దవాఖానల్లో గత ఆరునెలల్లో ప్రసవాలు గణనీయంగా పెరిగాయని, 30 శాతం ఉన్న ప్రసవాల సంఖ్య ఇప్పుడు 41 శాతానికి పెరిగిందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సీ లక్ష్మారెడ్డి అన్నారు. అత్యధికంగా మారుమూల ఆదిలాబాద్ జిల్లాలో 82 శాతం, అత్యల్పంగా మేడ్చల్ జిల్లాలో ఐదు శాతం ప్రసవాలు నమోదయ్యాయని వివరించారు. కేసీఆర్ కిట్ల పథకం, సీజనల్ వ్యాధులపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ శిక్షణా సంస్థ కార్యాలయంలో అధికారులతో గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. అత్యల్పంగా ప్రసవాలు నమోదైన మేడ్చల్ జిల్లాలో వెంటనే అవసరమైన వసతులు పెంచి, సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే 5-6 నెలల్లోనే 50 శాతం లక్ష్యాన్ని సాధించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు గణనీయంగా పెరుగడంతోపాటు, సీజనల్ వ్యాధులు అదుపులో ఉండటం పట్ల మంత్రి సంతోషం వ్యక్తంచేశారు. సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారి, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ, జిల్లాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



గురువారం హైదరాబాద్‌లోని కోఠి ఈఎన్టీ దవాఖానలో గోల్డెన్ జూబ్లీ బ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం చిన్నారులతో కరచాలనం చేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

రాష్ట్రంలో సాంకేతిక వైద్యవిధానం అమలు

- కోఠి ఈఎన్టీలో మెరుగైన సౌకర్యాలు: మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని సర్కారు దవాఖానల్లో సాంకేతిక విధానం అమలుచేస్తూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని వైద్యారోగ్యశాఖ మంత్రి సీ లక్ష్మారెడ్డి చెప్పారు. కోఠి ఈఎన్టీ దవాఖానలో గోల్డెన్ జూబ్లీ బ్లాక్‌ను మంత్రి గురువారం ప్రారంభించారు. సర్కారు దవాఖానల్లో నిష్ణాతులైన వైద్యులున్నారని, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. అన్ని దవాఖానల్లో విభాగాలవారీగా సదుపాయాలు పెంచుతున్నామని, నాణ్యమైన అధునాతన టెక్నాలజీతో కూడిన వైద్యాన్ని అందించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నామని చెప్పారు. కోఠి ఈఎన్టీ వైద్యశాలలో అభివృద్ధి పనులకోసం రూ.6.5 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయని, వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, ఎమ్మెల్యే రాజాసింగ్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియొద్దీన్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారి, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ వేణుగోపాల్, సీఈ లక్ష్మణ్ రెడ్డి, డీఎంఈ రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూల్‌నాయక్‌తండాకు ప్రత్యేక వైద్య బృందం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆసిఫాబాద్ జిల్లాలోని పూల్‌నాయక్‌తండాలో ప్రబలుతున్న కిడ్నీ వ్యాధులపై అధ్యయనానికి ప్రత్యేక వైద్యబృందాన్ని అక్కడకు పంపనున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సీ లక్ష్మారెడ్డి చెప్పారు. తండాలో వ్యాపిస్తున్న వ్యాధులను గుర్తించి బాధితులకు హైదరాబాద్‌లో వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఏపీ దేవాదాయశాఖ ఉద్యోగి తెలంగాణకు బదిలీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఏపీ దేవాదాయశాఖలో పనిచేస్తున్న జీ సాయిరామ్‌కు తెలంగాణ దేవాదాయశాఖలో పోస్టింగ్ ఇచ్చారు. ఆన్‌రిక్వెస్ట్ పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగి అభ్యర్థనను తెలంగాణ ప్రభుత్వం పరిశీలించింది. ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఉజ్జయిని మహంకాళి దేవాలయానికి తనను బదిలీచేయాలని ఏపీ దేవాదాయశాఖకు సాయిరామ్ దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం సాయిరామ్ కాకినాడలోని ఎంఎస్ఎన్ చారిటీస్ సంస్థలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. దేవాదాయశాఖ జీవో 888 ప్రకారం సూపర్‌న్యూమరీ పోస్టు ఏర్పర్చి ఉజ్జయిని మహంకాళి దేవాలయానికి బదిలీ చేశారు. సూపర్‌న్యూమరీ పోస్టు ఉద్యోగి రిటైరయ్యే వరకే ఈ పోస్టు ఉంటుందని తెలంగాణ దేవాదాయశాఖ సెక్రటరీ ఎన్ శివశంకర్ గురువారం ఇచ్చిన ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు.

మరోసారి తెరమీదకు ఏపీ ఎస్వోల వివాదం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఏపీకి చెందిన 24 మంది సెక్షన్ ఆఫీసర్ (ఎస్‌వో)ల వివాదం మరోసారి తెరమీదకు వచ్చింది. తెలంగాణ సచివాలయంలో పనిచేస్తున్న ఏపీకి చెందిన 24 మంది ఎస్వోలను.. వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం ప్రభుత్వం ఏపీకి బదిలీ చేసింది. విభజన నిబంధనల ప్రకారం వారిని చేర్చుకుంటామని ఏపీ సర్కార్.. తెలంగాణ ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. ఎస్వోలందరూ తమ ఇష్ట ప్రకారమే ఏపీకి వెళ్తామని పేర్కొన్నారు. 24 మంది ఎస్వోలు ఏపీకి వెళ్లిపోవడంతో తెలంగాణ సచివాలయంలోని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లకు ప్రభుత్వం పదోన్నతులు కల్పించి ఎస్వో పోస్టులను భర్తీచేసింది. కానీ ఎస్వోలను తమ రాష్ట్రంలో చేర్చుకోబోమని తెలంగాణ సీఎస్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. ఏపీ కుటిల వైఖరితో ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మరోవైపు 24 మంది ఎస్వోలు తెలంగాణకు వస్తే తమకు పదేండ్ల వరకు పదోన్నతులు వచ్చే అవకాశాలు ఉండవని తెలంగాణ సచివాలయ ఉద్యోగులు గగ్గోలు పెడుతున్నారు.

వైసీపీలో చేరిన టీడీపీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: టీడీపీకి రాజీనామా చేసిన ఏపీ ఎమ్మెల్సీ చక్రపాణిరెడ్డి గురువారం నంద్యాలలో వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేసిన ఆయన రాజీనామా లేఖను మండలి చైర్మన్ చక్రపాణికి ఫ్యాక్స్ ద్వారా పంపించారు. మరోవైపు నంద్యాల అసెంబ్లీ ఉపఎన్నిక ప్రచారం వాడివేడిగా సాగుతున్నది. టీడీపీ నుంచి భూమా నాగిరెడ్డి అన్న కొడుకు భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ నుంచి శిల్పా మోహన్‌రెడ్డి పోటీ పడుతున్నారు. బ్రహ్మానందరెడ్డి ఇప్పటికే నామినేషన్ దాఖలు చేయగా శిల్పా మోహన్‌రెడ్డి శుక్రవారం దాఖలు చేయనున్నారు.

'స్కాంసెట్'లో సీఐడీ విచారణ పూర్తి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ ఎంసెట్-2 పరీక్ష పత్రం లీకేజీ కేసులో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ) దర్యాప్తు పూర్తిచేసింది. ఇప్పటివరకు అన్ని ఆధారాలు సేకరించామని, న్యాయసలహాలు తీసుకున్నామని, 15 రోజుల్లో కోర్టులో చార్జిషీటు దాఖలుచేస్తామని సీఐడీ అధికారులు గురువారం తెలిపారు. ఈ కేసులో శివబహదూర్‌సింగ్ సూత్రధారి కాగా, మొత్తం 72 మందిని నిందితులుగా గుర్తించామని పేర్కొన్నారు. అతడితోపాటు 60 మందిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మిగతా 12 మంది కోసం గాలిస్తున్నామని వారు వెల్లడించారు.

అవయవదాతలు దేవుళ్లతో సమానం

- నలుగురికి పునర్జన్మనిచ్చే అవకాశం
- బాధితుల సంఖ్యకు తగ్గట్టుగా దాతల సంఖ్య పెరగాలి
- వైద్యారోగ్యశాఖ మంత్రి డాక్టర్ సీ లక్ష్మారెడ్డి



గురువారం రవీంద్రభారతిలో అవయవదాత కుటుంబ సభ్యులను సన్మానించి అభినందన పత్రం అందజేస్తున్న వైద్యారోగ్యశాఖ మంత్రి డాక్టర్ సీ లక్ష్మారెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: అవయవ దాతలు దేవుడితో సమానమని.. వారు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని వైద్యారోగ్యశాఖ మంత్రి డాక్టర్ సీ లక్ష్మారెడ్డి కొనియాడారు. అవయవాలు (ఆర్గాన్స్) దెబ్బతిని ఏటా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటివారికి అవయవదానం చేసే దాతలు పునర్జన్మ ప్రసాదించే దేవుళ్లన్నారు. ఆర్గాన్స్ అవసరం ఎక్కువగా ఉన్నందున దాతల సంఖ్య పెరుగాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. గురువారం రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అవయవ దాతల కుటుంబాలకు సన్మాన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 147 మంది దాతల కుటుంబాలను సన్మానించి, అభినందన పత్రాలు అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గతంలో ధనికులకే పరిమితమైన అవయవ మార్పిడి చికిత్స నేడు ప్రభుత్వ సహాయంతో ప్రతిఒక్కరికీ అందుతున్నదన్నారు. అవయవమార్పిడి శస్త్ర చికిత్స ఖరీదైనది కావడంతో నిరుపేదలకు భారంగా మారడాన్ని దృష్టిలో పెట్టుకున్న సీఎం కేసీఆర్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్‌ను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చారన్నారు. అవయవదాన కార్యక్రమం 2012-13లో ప్రారంభమైందని, ప్రస్తుతం దాతల సంఖ్య పెరుగుతున్నదని చెప్పారు. ప్రభుత్వ సంస్థ అయిన 'జీవన్‌దాన్'తోపాటు ప్రైవేట్ దవాఖానలు, స్వచ్ఛంద సంస్థలు అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ దాతల సంఖ్యను పెంచడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రత్యేకంగా 'ఆర్గాన్స్ ట్రాన్స్‌ప్లాంటేషన్' విభాగం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గాంధీలోనూ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే నిమ్స్‌లో వెయ్యికిపైగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరిపి దేశంలోనే రికార్డు సృష్టించామని, ఉస్మానియా, గాంధీ వంటి దవాఖానల్లోనూ అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని వివరించారు. కిడ్నీ, గుండె సంబంధ వ్యాధుల బాధితుల సంఖ్య రోజురోజుకు పెరగడం ఆందోళనకరమన్నారు. వైద్యరంగాన్ని పటిష్ఠ పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్యులు కష్టపడి పనిచేస్తున్నారని కొనియాడారు. వైద్యశాఖలో సిబ్బంది కొరతను త్వరలోనే తీరుస్తామన్నారు. అవయవ దాతల కుటుంబసభ్యులు మాట్లాడుతూ.. తమవారు కండ్లముందు లేకపోయినా వారి అవయవాలు నలుగురికి ప్రాణం పోసి జీవించి ఉండటం సంతోషంగా ఉన్నదన్నారు. వాళ్లు ఆరోగ్యంగా తిరుగుతుంటే ఆనందంగా ఉన్నదని చెప్పారు. కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్‌తివారీ, డీఎంఈ డాక్టర్ రమేశ్‌రెడ్డి, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మనోహర్, ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జీవీఎస్ మూర్తి, గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్‌కుమార్, టీజీజీడీఏ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ లల్లూప్రసాద్ రాథోడ్, జీవన్‌దాన్ అధికారి డాక్టర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నాపత్రం లీక్ అవాస్తవం

- తెలుగు యూనివర్సిటీ వీసీ సత్యనారాయణ

తెలుగుయూనివర్సిటీ: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంఫిల్, పీహెచ్‌డీలో ప్రవేశాల కోసం గురువారం నిర్వహించిన పేపర్-1 పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న వార్తలు అవాస్తవమని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ పేర్కొన్నారు. నాంపల్లి కేంద్రంలో గురువారం పరీక్ష ప్రారంభమైన కొన్ని నిమిషాలకే ఒక అభ్యర్థి అరచేతిపై సమాధానాలు రాసుకొని రావడంతో తోటి విద్యార్థులు గమనించి వర్సిటీ రిజిస్ట్రార్ సత్తిరెడ్డికి సమాచారం ఇచ్చారు. అతడిని వర్సిటీలోని కంప్యూటర్ సెల్‌లో కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న ముకుందరావు అనే ఉద్యోగిగా గుర్తించారు. దీంతో హైదరాబాద్ కేంద్రంలో పరీక్షలను వాయిదా వేశారు. వరంగల్, రాజమండ్రి, శ్రీశైలం కేంద్రాల్లో యథావిధిగా కొనసాగాయి. ఈ ఘటనపై వీసీ వివరణ ఇస్తూ.. అభ్యర్థుల డిమాండ్ మేరకు ఈ ఘటనపై విచారించేందుకు త్రిసభ్య కమిటీ వేశామన్నారు. ప్రొఫెసర్ సూర్యా ధనుంజయ్ (ఓయూ), ప్రొఫెసర్ రాజునాయక్ (ఇఫ్లూ), ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ (సెంట్రల్ యూనివర్సిటీ)ని సభ్యులుగా నియమించినట్టు చెప్పారు. వాయిదా పడిన పరీక్షల తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు.

కల్తీ మీల్ మేకర్ తయారీ కేంద్రం సీజ్

రూ.2 లక్షల విలువైన నాసిరకం పదార్థాలు స్వాధీనం

రాజేంద్రనగర్: నాసిరకం పిండి పదార్థాలతో మీల్‌మేకర్ తయారు చేస్తున్న పరిశ్రమలో హైదరాబాద్‌లోని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు బుధవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. సుమారు రూ.2 లక్షల విలువైన సరుకును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై నాగాచారి తెలిపిన వివరాల ప్రకారం.. బేగంబజార్‌కు చెందిన దేవకీనందన్ అగర్వాల్ (49) ఏడాది కాలంగా కాటేదాన్ సాయిబాబానగర్‌లో అఖిల్‌ఫుడ్ అండ్ ఫీడ్ పేరుతో నాసిరకం మీల్‌మేకర్ పరిశ్రమను నడుపుతున్నాడు. ఎలాంటి అనుమతి లేకుండా గుట్టుచప్పుడు కాకుండా రాజస్థాన్ నుంచి నాసిరకం బియ్యం పిండి, రవ్వ, సోయబీన్ నూనె తీసుకొచ్చి మీల్‌మేకర్ తయారు చేస్తున్నాడు. ఇక్కడ తయారు చేసిన మీల్‌మేకర్‌ను ప్యాకెట్లలో నింపి బ్రాండెడ్ కంపెనీల పేరుతో వివిధ రాష్ట్రాల్లో విక్రయిస్తున్నాడు. ఈ కల్తీ దందాపై సమాచారం అందుకున్న ఎస్సై నాగాచారి సిబ్బందితో ఈ కంపెనీలో ఆకస్మిక తనిఖీ చేయగా సుమారు రూ.2 లక్షల విలువైన మీల్‌మేకర్ తయారు చేసే నాసిరకం పదార్థాలు లభ్యమయ్యాయి. కంపెనీని సీజ్ చేసి, యజమాని దేవకీనందన్ అగర్వాల్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.



కల్తీ మీల్ మేకర్ తయారీ కోసం నిల్వ ఉంచిన పిండి

నగరంలో వైద్యఉత్పత్తుల జాతీయ ప్రదర్శన

- ఫార్మాలిటికా పేరుతో 11,12 తేదీల్లో నిర్వహించనున్న యూబీఎం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఫార్మాలిటికా పేరుతో అంతర్జాతీయ ఫార్మా ట్రేడ్ షో, సదస్సును ఈనెల 11, 12 తేదీల్లో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్టు ప్రముఖ ప్రదర్శన, నిర్వాహక సంస్థ యూబీఎం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవిదేశాలకు చెందిన ఫార్మా, బయోటెక్, ల్యాబ్ కెమికల్స్, ఫార్మా మిషినరీ, ప్యాకేజింగ్ వంటి అన్ని విభాగాల ఉత్పత్తిదారులు ఈ సదస్సులో పాల్గొననున్నట్టు పేర్కొన్నది. ఇండియన్ బల్క్ డ్రగ్ రాజధానిగా పేరున్న హైదరాబాద్‌లో ఫార్మాలిటికా నాలుగో ఎడిషన్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉన్నదని యూబీఎం ఇండియా ఎండీ యోగేశ్ ముద్రాస్ తెలిపారు. ఫార్మాలో భారత్ మూడో స్థానంలో ఉండగా.. దేశంలో ఉత్పత్తులపరంగా హైదరాబాద్ కీలకస్థానంలో ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే మెడికల్ డివైజెస్ పార్క్‌ను ప్రారంభించడం, ఇప్పటికే పూర్తిస్థాయిలో కొలువుదీరిన ఫార్మా పరిశ్రమ ద్వారా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపును దక్కించుకున్న నేపథ్యంలో తమ నాలుగో ఎడిషన్‌ను ఇక్కడ నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. ఫార్మా ఎక్సిల్, బల్క్ డ్రగ్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ, ది అసోసియేషన్ ఆఫ్ కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఈ ప్రదర్శనకు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు.



జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న టీఎస్ఎంఎఫ్‌సీ చైర్మన్ సయ్యద్ అక్బర్‌హుస్సేన్, మైనారిటీ సంక్షేమ సలహాదారు ఏకే ఖాన్ తదితరులు

శంషాబాద్‌లో మైనారిటీల వృత్తినైపుణ్య కేంద్రం

- స్థలాన్ని పరిశీలించిన టీఎస్ఎంఎఫ్‌సీ చైర్మన్, అధికారులు
- నవంబర్ 11 నాటికి భవనం పూర్తికి సన్నాహాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని మైనారిటీ యువతకు అత్యాధునిక వసతులతో, ఉత్తమ విధానాలతో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వాలని మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్ (టీఎస్ఎంఎఫ్‌సీ) నిర్ణయించింది. సంస్థ తరపున ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇప్పుడు రాజధానిలో ప్రధాన శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ భవన నిర్మాణానికి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని పదెకరాల వక్ఫ్ స్థలాన్ని ఎంపిక చేశారు. ఈ స్థలాన్ని టీఎస్ఎంఎఫ్‌సీ చైర్మన్‌తో కలిసి మైనారిటీ సంక్షేమశాఖ అధికారులు పరిశీలించారు. ఈ ఏడాది నవంబర్ 11న నిర్వహించే మైనారిటీ సంక్షేమ దినోత్సవం నాటికి ఈ భవనం ప్రారంభించేందుకు కార్పొరేషన్ సన్నాహాలు చేస్తున్నది. జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ సెంటర్ తరహాలో ఈ శిక్షణ కేంద్రాన్ని నిర్మించాలని ప్రణాళికలు రూపొందించారు. దీనికి సంబంధించి టీఎస్ఎంఎఫ్‌సీ చైర్మన్ సయ్యద్ అక్బర్‌హుస్సేన్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సలహాదారు ఏకే ఖాన్, ఆ శాఖ కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బీ షఫిఉల్లా, ఇతర అధికారులతో కలిసి బుధ, గురువారాల్లో వరుసగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ సెంటర్‌ను సందర్శించారు. టీఎస్ఎంఎఫ్‌సీ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాల్లో ప్రస్తుతం టైలరింగ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, జూట్ బ్యాగ్ మేకింగ్, వెబ్‌డిజైనింగ్, జిప్సమ్ అండ్ ఫాల్ సీలింగ్ ట్రైనింగ్, ఎలక్ట్రికల్ వర్క్స్, సోలార్ పవర్ టెక్నీషియన్, బైక్ సర్వీసింగ్, వెల్డింగ్, ఏసీ రిపేరింగ్, హోం మేడ్ ఫుడ్ మేకింగ్ కోర్సులు నిర్వహిస్తున్నారు. ఎమర్జెన్సీ ట్రైనింగ్, సీఎస్ఎస్‌డీ, డయాలసిస్ టెక్నీషియన్, హోం పేషెంట్ కేర్, ఫిజియోథెరపీ, కార్డియో ట్రైనింగ్, బెడ్‌సైడ్ టెక్నీషియన్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు.

గంజాయి దందాలో భార్యాభర్తలు

విశాఖ నుంచి గంజాయి తీసుకువస్తూ పోలీసులకు చిక్కిన దంపతులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: వ్యవసాయం ద్వారా వస్తున్న ఆదాయం కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో అధిక సంపాదన కోసం భార్యాభర్తలు గంజాయి సరఫరా చేస్తూ గురువారం పోలీసులకు దొరికిపోయారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పశ్చిమ మండలం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా జీ మాడ్గుల గ్రామానికి చెందిన జగందర రాజారావు కొన్ని నెలల కిందట లక్ష్మిని పెండ్లి చేసుకున్నాడు. వీరు తమకు ఉన్న స్థలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం పెండ్లి తర్వాత సరిపోకపోవడంతో అధిక సంపాదన కోసం ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పరిసర గ్రామాల్లో చాలా మంది గంజాయి పండిస్తున్నట్టు గుర్తించారు. దీనిపై ఆరా తీయగా ఈ గంజాయికి హైదరాబాద్‌లో బాగా డిమాండ్ ఉన్నదని తెలిసింది. హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తే చాలా డబ్బులు సంపాదించవచ్చని రాజారావుకు అతని స్నేహితుడు భీమన్న చెప్పాడు. నగరంలో దందా చేస్తున్న జ్యోతి అనే వ్యాపారి ఫోన్ నంబర్‌ను ఇచ్చాడు. దీంతో రాజారావు ఆయన భార్య లక్ష్మి గంజాయి సరఫరా చేస్తామని జ్యోతితో మాట్లాడుకున్నారు. ఈ దంపతులు విశాఖపట్నంలో కిలో గంజాయిని రూ.వెయ్యికి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో రూ.3 వేలకు విక్రయించేందుకు నిర్ణయించుకున్నారు. ఇలా జ్యోతి, మరో వ్యాపారి బల్లూసింగ్‌ను సంప్రదించి గురువారం విశాఖ నుంచి 16 కిలోల గంజాయిని బ్యాగులో పెట్టుకుని హైదరాబాద్‌కు వచ్చారు. సమాచారం అందుకున్న వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళహాట్ ధూద్‌ఖానా వద్ద వీరిని తనిఖీ చేసి అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 16 కిలోల గంజాయి, ఓ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజా వెంకట్‌రెడ్డి తెలిపారు.



గంజాయితో నిందితులు లక్ష్మి, రాజారావు

నేడు ప్రముఖ శాస్త్రవేత్త భార్గవ అంత్యక్రియలు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ పుష్పమిత్ర భార్గవ(89) అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించనున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమం జరుగనున్నది. అభిమానులు సందర్శించి నివాళులర్పించేందుకు శుక్రవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఉప్పల్‌లోని ప్రశాంతినగర్ రోడ్ నంబర్-3లో భౌతిక కాయాన్ని ఉంచనున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్ పీఎం భార్గవ మృతి తీరని లోటని ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వేదకుమార్ అభిప్రాయపడ్డారు. సైన్స్, పర్యావరణం, కళలు, సంస్కృతి పరిరక్షణ తదితరరంగాల్లో భార్గవ అభిప్రాయాలు తీసుకోవడం ద్వారా అతనితో ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ ఎంతో అనుబంధాన్ని కలిగి ఉన్నదన్నారు.

సెన్సెక్స్	నిఫ్టీ
32,238	10,014
↓ 239	↓ 68

బంగారం ధరలు

ముంబై

24 క్యారెట్లు	28,550
22 క్యారెట్లు	28,400
వెండి (కిలో)	37,525

ముడి చమురు (బ్రెంట్)

↓ 52.28

తొలి జీఎస్టీ రిటర్నుల దాఖలుకు
5 నుంచి 20 వరకు గడువు

జీఎస్టీఎన్ చైర్మన్ నవీన్ కుమార్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 3: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) చట్టం హయాంలో తొలి రిటర్నులను ఈనెల 5 నుంచి దాఖలు చేసుకోవచ్చని జీఎస్టీఎన్ చైర్మన్ నవీన్ కుమార్ వెల్లడించారు. దాఖలు గడువు ఈనెల 20తో ముగియనుందని ఆయన స్పష్టం చేశారు. రిటర్నుల దాఖలు ప్రక్రియను సులభతరం చేసేందుకు జూలై, ఆగస్టు నెలలకుగాను వ్యాపారులు స్వీయ మదింపు విధానంలో ఫైలింగ్ చేసేందుకు జీఎస్టీ కౌన్సిల్ అనుమతిచ్చింది. ఇందుకోసం జీఎస్టీఆర్ 3బీ ఫామ్‌ను అందుబాటులోకి తెచ్చింది. వ్యాపారుల నుంచి పన్ను వసూలు కోసం జీఎస్టీఎన్.. 25 బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకుంది. పన్ను చెల్లింపుల వసతిని ఇప్పటికే అందుబాటులోకి తెచ్చినట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీని వసూలు చేస్తున్నట్లు నవీన్ కుమార్ తెలిపారు.



పాత విధానంలో సేవా పన్ను, ఎక్సైజ్ సుంకం, వ్యాట్ చెల్లించే 71.30 లక్షల మంది వ్యాపారులతోపాటు కొత్తగా 13 లక్షల మంది జీఎస్టీఎన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గతనెల ఫైనల్ జీఎస్టీ రిటర్నులను సెప్టెంబర్ 5లోగా ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు నెల విక్రయాల ఇన్వాయిస్‌లను సెప్టెంబర్ 20లోగా జీఎస్టీఎన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. వచ్చేనెల అమ్మకాల రిటర్నులు అక్టోబర్ 10కల్లా ఫైల్ చేయాల్సి ఉంటుంది.

విదేశీ మారకం

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలర్	58.93	67.17
ఆస్ట్రేలియా డాలర్	45.95	53.18
బహ్రెయిన్ దినార్	156.95	179.778
యూరో	68.63	79.58
జపాన్ యెన్/100	52.34	60.69
కువైట్ దినార్	174.41	217.19
ఒమన్ రియాల్	153.58	175.75
సౌదీ రియాల్	15.40	18.26
సింగపూర్ డాలర్	42.88	50.80
స్టెర్లింగ్ పౌండ్	76.56	88.81
యూఏఈ దిర్హామ్	15.76	18.43

కోడిగుడ్ల ధరలు

	నెక్	హెచ్‌ఎల్‌ఎఫ్‌పి
హైదరాబాద్	310-00	310-00
రంగారెడ్డి	310-00	310-00
మెదక్	310-00	310-00
కరీంనగర్	312-00	---
వరంగల్	312-00	---
రిటైల్ ప్రైస్	3-70	3-70

చికెన్ ధరలు

ఫారం ధర	67.00
రిటైల్ లైవ్	81.00
డ్రెస్డ్	113.00
స్కిన్‌లెస్	134.00

నీతి ఆయోగ్ పదవితో
కల సాకారమైంది

అరవింద్ పనగరియా



న్యూఢిల్లీ, ఆగస్టు 3: నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రెండున్నరేండ్లపాటు బాధ్యతలు నిర్వహించడంతో తన కల సాకారమైనట్లైందని అరవింద్ పనగరియా అన్నారు. బయటి వ్యక్తినైన తనను ప్రతిష్ఠాత్మక సంస్థ ఉన్నత పదవిలో నియమించడం ప్రధాని మోదీ సాహసోపేతమైన అడుగన్నారు. ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చాక ప్రణాళికా సంఘాన్ని రద్దు చేస్తూ ఆ స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేసింది. దాని తొలి ఉపాధ్యక్షుడిగా ప్రముఖ ఆర్థికవేత్త, కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అరవింద్ పనగరియాను నియమించింది. అయితే, వ్యక్తిగత కారణాల వల్ల పనగరియా నీతి ఆయోగ్ పదవికి రాజీనామా చేశారు. ఆగస్టు 31వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.

హెచ్‌సీఎల్‌లో
6.83 శాతం వాటా విక్రయం పూర్తి

కేంద్ర ఖజానాకు రూ.400 కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 3: కేంద్ర ప్రభుత్వం.. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సీఎల్)లో తనకున్న వాటా నుంచి 6.83 శాతాన్ని ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించింది. దీంతో కేంద్ర ఖజానాకు రూ.400 కోట్లు సమకూరినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. రిటైల్ ఇన్వెస్టర్లకు ఐదు శాతం రాయితీ ఇవ్వడంతో షేరు ధర రూ.64.75కి తగ్గింది. సంస్థాగత పెట్టుబడిదారులకోసం 2.96 కోట్ల షేర్లను కేటాయించగా వీటికి 1.71 రెట్లు అధికంగా 5.05 కోట్ల షేర్లకుగాను బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. వాటా విక్రయం అనంతరం కంపెనీలో కేంద్రం వాటా 76.05 శాతానికి తగ్గనున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నాలుగో వాటా విక్రయం ఇది.

ఐవోసీ లాభంలో 45% క్షీణత

న్యూఢిల్లీ, ఆగస్టు 3: దేశంలో అతిపెద్ద ఇంధన విక్రయ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐవోసీ) ఆర్థిక ఫలితాలకు రిఫైనింగ్ మార్జిన్ సెగ తగిలింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను రూ.4,548.51 కోట్ల నికర లాభం లేదా ప్రతిషేరుకు రూ.9.60 ఆర్జించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి నమోదైన రూ.8,268.98 కోట్ల (ప్రతిషేరుకు రూ.17.45) లాభంతో పోలిస్తే 45 శాతం గండిపడింది. అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరలు భారీగా పడిపోవడంతో సంస్థ రూ.4,042 కోట్ల మేర నష్టపోవాల్సి వచ్చిందని ఐవోసీ చైర్మన్ సంజీవ్ సింగ్ తెలిపారు. సమీక్షకాలానికి పీపా ముడిచమురు శుద్ధి ద్వారా 4.32 డాలర్ల ఆదాయం సమకూరగా, గతేడాది మార్జిన్ 9.98 డాలర్లుగా నమోదైందని ఆయన వెల్లడించారు. గడిచిన త్రైమాసికంలో 20.736 మిలియన్ టన్నుల ఇంధనాన్ని దేశీయ మార్కెట్లో విక్రయించిన సంస్థ.. విదేశాల్లో 1.772 మిలియన్ టన్నుల విక్రయాలు జరిపింది. రూ.1,29,418.11 కోట్లు ఆదాయం ఆర్జించింది. 2016-17 ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి నమోదైన రూ.1,07,670.95 కోట్ల ఆదాయంతో పోలిస్తే 20 శాతం ఎగబాకింది. మార్కెట్ ధర కంటే తక్కువకు కిరోసిన్‌ను విక్రయించినందుకుగాను సంస్థకు రూ.876.38 కోట్ల స్థాయిలో కేంద్ర ప్రభుత్వం చెల్లింపులు జరిపింది.

నాలుగేండ్ల కనిష్ఠానికి సేవా రంగం

జూలైలో 45.9గా నమోదు

న్యూఢిల్లీ, ఆగస్టు 3: సేవా రంగం ఢమాల్‌మన్నది. వస్తు సేవా పన్ను(జీఎస్టీ) అమలు నేపథ్యంలో వ్యాపార రంగంలో కొత్త ఆర్డర్లు తగ్గుముఖం పట్టాయి. దీంతో జూలై నెలకుగాను సేవా రంగం పనితీరు కొలమాన సూచీ 'నిక్కీ ఇండియా సర్వీసెస్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్'(పీఎంఐ) 45.9కి పడిపోయింది. సెప్టెంబర్ 2013 తర్వాత సూచీకిదే కనిష్ఠ స్థాయి. జూన్ నెలలో ఐదు నెలల గరిష్ఠ స్థాయికి చేరుకున్న సేవా రంగ పనితీరు ఆ తర్వాత నెలకుగాను భారీగా పతనమైంది. తయారీ రంగంలో నిస్తేజం నెలకొనడం, జీఎస్టీ అమలులోకి రావడం, కొత్త ఆర్డర్లు తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమని నిక్కీ ఇండియా వెల్లడించింది. పీఎంఐ 50కి ఎగువన ఉంటే పురోగతికి, దిగువన ఉంటే క్షీణతకు సంకేతం. గడిచిన ఆరు నెలల్లో సూచీ ఇంతటి తక్కువ స్థాయిలో నమోదవడం ఇదే మొదటిసారి. ఆర్థిక రంగం పరుగులు పెడుతున్నప్పటికీ సేవా రంగం తిరోగమన బాట పట్టిందని ఐహెచ్‌ఎస్ మార్కిట్ సీనియర్ ఆర్థికవేత్త పొల్లయన్న తెలిపారు. గడిచిన నెలలో తయారీ, సేవా రంగాల పనితీరును తెలిపే కాంపొజిట్ ఇండెక్స్ 46గా నమోదైంది. మార్చి 2009 తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి. జూన్‌లో మాత్రం 52.7 గా నమోదైంది. పెద్ద నోట్ల రద్దు తర్వాత ప్రైవేట్ రంగ కార్యకలాపాల్లో నిస్తేజం నెలకొనడం ఇదే తొలిసారని, అలాగే అమ్మకాలు దిగువముఖం పట్టాయన్నారు.

రాష్ర్టానికి క్రమంగా తగ్గుతున్న రూ.2,000 నోట్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: : రిజర్వ్‌బ్యాంక్ రూ.2,000 విలువైన నోట్ల సరఫరాను రాష్ర్టానికి తగ్గిస్తున్నది. గత మూడునెలల్లో రూ.2,000 నోట్లు రాష్ర్టానికి రూ.25 కోట్లు మాత్రమే వచ్చాయి. గత ఏడాది జరిగిన పెద్దనోట్ల రద్దు అనంతరం రాష్ట్రంలో 90శాతం వరకు పెద్దనోట్టే చలామణిలో ఉండేవి. క్రమక్రమంగా రూ.100, రూ.500 నోట్లను ఆర్బీఐ పెంచుతూ వచ్చింది. రాష్ట్రంలో రెండువేల నోట్ల సరఫరా ఇప్పుడు సుమారు 30 శాతానికి పడిపోయినట్లు అధికారులు చెప్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.100, రూ.500 నోట్లను పంపించాలని కేంద్రాన్ని కోరింది. దీంతో ఆర్బీఐ తక్కువ విలువ నోట్ల సరఫరాను పెంచి, రూ.2,000 నోట్లను తగ్గిస్తున్నట్టు అధికారికవర్గాలు తెలిపాయి.

డుకాటీ నుంచి రేసర్ బైకు

ధర రూ.9.32 లక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఇటలీకి చెందిన సూపర్‌బైకుల తయారీ సంస్థ డుకాటీ.. దేశీయ మార్కెట్లోకి స్క్రాంబ్లర్ కేఫ్ రేసర్ మోడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఢిల్లీ షోరూంలో ఈబైకు ధరను రూ.9.32 లక్షలుగా నిర్ణయించింది. యూరో-4 ప్రమాణాలతో రూపొందించిన ఈ సూపర్‌బైకులోని రెండు సిలిండర్ల 803 సీసీ ఇంజిన్ 73 హెచ్‌పీ శక్తిని ఇవ్వనున్నదని కంపెనీ వెల్లడించింది. ఢిల్లీ ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, పుణె, అహ్మదాబాద్, కొచి నగరాల్లో ఉన్న కంపెనీ డీలర్ల వద్ద ఈ సూపర్ బైకు లభించనున్నది. స్క్రాంబ్లర్ కేఫ్ రేసర్ బైకు భారత కస్టమర్లను ఆకట్టుకోనుందని కంపెనీ ఇండియా ఎండీ సెర్జీ కెనోవాస్ గట్టి నమ్మకాన్ని వ్యక్తంచేశారు.



మార్కెట్లోకి 'బీఎండబ్ల్యూ 320డీ ఎడిషన్ స్పోర్ట్'

ధర రూ.38.6 లక్షలు



న్యూఢిల్లీ, ఆగస్టు 3: జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ..దేశీయ మార్కెట్లోకి మరో స్పోర్ట్స్ కారును అందుబాటులోకి తీసుకొచ్చింది. 320డీ ఎడిషన్‌గా విడుదల చేసిన ఈ కారు ధరను రూ.38.6 లక్షలుగా నిర్ణయించింది. చెన్నైలో ఉన్న అసెంబ్లింగ్ ప్లాంట్లో తయారైన ఈ కారును 'ట్విన్‌పవర్ టర్బో' డీజిల్ ఇంజిన్‌తో రూపొందించినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. 190 హెచ్‌పీ శక్తిని ఇవ్వనున్న ఈ కారు గంటకు 250 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. దేశవ్యాప్తంగా 3 సిరీస్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ సరికొత్త ఎడిషన్‌ను విడుదల చేసినట్లు బీఎండబ్ల్యూ గ్రూపు ఇండియా ప్రెసిడెంట్ విక్రమ్ తెలిపారు. భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరుచడానికి ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ సిస్టమ్ వంటి ఫీచర్లను ఏర్పాటు చేసింది. చిన్న పిల్లలు కూర్చోవడానికి వీలుగా సీట్ల మధ్యలో మరో సీటును ఏర్పాటు చేసింది.

జోరు తగ్గని పసిడి

క్యూ2లో 167 టన్నుల డిమాండ్.. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వెల్లడి

ముంబై, ఆగస్టు 3: పసిడికి డిమాండ్ మరింత పెరిగింది. పెండ్లిళ్ల సీజన్‌తోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ ఏడాది రెండో త్రైమాసికంలో(ఏప్రిల్-జూన్) దేశవ్యాప్త పసిడి డిమాండ్ 167.4 టన్నులుగా నమోదైందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్(డబ్ల్యూజీసీ) తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన 122.1 టన్నుల డిమాండ్‌తో పోలిస్తే 37 శాతం పెరిగినట్లు గోల్డ్ డిమాండ్ ట్రెండ్‌పై డబ్ల్యూజీసీ రూపొందించిన రిపోర్టు వెల్లడించింది. విలువ పరంగా చూస్తే ఏడాది ప్రాతిపదికన 32 శాతం పెరిగి రూ.43,600 కోట్లకు చేరుకుంది. గతేడాది ఇదే సమయంలో విలువ రూ.33,090 కోట్లుగా ఉంది. వస్తు సేవా పన్ను(జీఎస్టీ) అమలు నేపథ్యంలో కస్టమర్లు ముందస్తు కొనుగోళ్లు జరిపినప్పటికీ గడిచిన ఐదేండ్లలో సరాసరిగా నమోదైన డిమాండ్‌తో పోలిస్తే రెండో త్రైమాసికంలో డిమాండ్ చాలా తక్కువగా ఉందని డబ్ల్యూజీసీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సోమసుందరం తెలిపారు. బంగారు ఆభరణాలపై కేంద్ర ప్రభుత్వం ఒక శాతం ఎక్సైజ్ సుంకం విధించడానికి వ్యతిరేకంగా 2016 రెండో త్రైమాసికంలో ఆభరణాల వర్తకులు సమ్మె చేసిన విషయం తెలిసిందే. డబ్ల్యూజీసీ విడుదల చేసిన నివేదికలోని మరిన్ని ముఖ్య అంశాలు..

- గడిచిన త్రైమాసికంలో బంగారు ఆభరణాల డిమాండ్ 41 శాతం ఎగబాకి 126.7 టన్నులకు చేరుకుంది. అంతక్రితం ఏడాది 89.8 టన్నులుగా ఉంది.
- విలువ పరంగా చూస్తే ఆభరణాల డిమాండ్ ఏడాది ప్రాతిపదికన 36 శాతం పెరిగి రూ.33 వేల కోట్లకు చేరుకుంది.
- పెట్టుబడుల విషయానికి వస్తే 26 శాతం పెరిగి 40.7 టన్నులకు చేరుకుంది. 2016 క్యూ2లో ఇది 32.3 టన్నులుగా ఉంది. పసిడిపై పెట్టుబడుల విలువ 21 శాతం పెరిగి రూ.10,610 కోట్లకు చేరుకున్నాయి.
- ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో 29.6 టన్నుల బంగారం రీసైక్లింగ్ జరిగింది.

సీజనల్ డిమాండ్‌తోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోళ్లు ఊపందుకోవడంతో బంగారానికి డిమాండ్ నెలకొందని, అలాగే ఆభరణాలు, పెట్టుబడుల డిమాండ్ కూడా ఆశించిన స్థాయిలో నమోదైందని సోమసుందరం పేర్కొన్నారు. ఈ నెల 1 నుంచి అమలులోకి వచ్చిన జీఎస్టీ, పారదర్శకతపై కేంద్రం తీసుకుంటున్న చర్యలు కొనసాగుతుండటం, సాధారణ వర్షాలతో ఈ ఏడాది రెండో అర్ధభాగంలో బంగారం కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో ఉండనున్నట్లు చెప్పారు. మొత్తం మీద ఈ ఏడాది 650 టన్నుల నుంచి 750 టన్నుల మధ్యలో పసిడికి డిమాండ్ ఉంటుందని ఆయన అంచనావేస్తున్నారు. అలాగే గడిచిన త్రైమాసికంలో అక్షయ తృతీయ ఉండటం కూడా కొనుగోళ్లు పెరుగడానికి దోహదపడింది. నూతన పన్ను విధానం అమలులోకి రావడంతో ఆభరణాల కొనుగోళ్లపై అనిశ్చిత పరిస్థితి నెలకొననున్నదని అవుట్‌లుక్‌లో సోమసుందరం పేర్కొన్నారు.



అంతర్జాతీయంగా 10 శాతం తగ్గిన గోల్డ్ డిమాండ్

అంతర్జాతీయ మార్కెట్లో పసిడి డిమాండ్ 10 శాతం క్షీణించి 953 టన్నులకు పరిమితమైందని నివేదిక వెల్లడించింది. అంతక్రితం ఏడాది ఇదేకాలానికి 1,055.6 టన్నుల పసిడి కొనుగోళ్లు జరిగాయి. అతి విలువైన లోహాలపై పెట్టుబడులు ఏడాది ప్రాతిపదికన 34 శాతం క్షీణించి 297 టన్నులకు జారుకుంది. ఆభరణాల డిమాండ్ 8 శాతం పెరిగి 481 టన్నులకు చేరుకోగా, సరఫరా 8 శాతం తగ్గి 1,066 టన్నులకు పరిమితమైంది. అలాగే రీసైక్లింగ్ 18 శాతం తగ్గి 280 టన్నులకు పడిపోయింది.

ఇన్ఫీ బోర్డుపై
మూర్తి మళ్లీ ఫైర్!

పనయా డీల్‌పై దర్యాప్తు నివేదిక బయటపెట్టాలని డిమాండ్



బెంగళూరు, ఆగస్టు 3: దేశంలో రెండో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్‌లో ప్రస్తుత బోర్డుకు, ప్రధాన ప్రమోటర్ ఎన్‌ఆర్ నారాయణమూర్తికి మధ్య మరోసారి విభేదాలు పొడసూపాయి. పనయా డీల్‌లో అవకతవకల ఆరోపణలపై జరిపిన దర్యాప్తు నివేదికను బయటపెట్టాలంటూ బోర్డుకు మూర్తి లేఖ రాసినట్లుగా తెలుస్తున్నది. ఇజ్రాయెల్‌కు చెందిన ఆటోమేషన్ సేవల స్టార్టప్ పనయాను 20 కోట్ల డాలర్లకు కొనుగోలు చేసింది ఇన్ఫోసిస్. అయితే, ఈ డీల్‌లో అవకతవకలు జరిగాయంటూ ఇద్దరు వ్యక్తులు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి 'సెబీ'కి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఇన్ఫీ బోర్డు థర్డ్‌పార్టీ ద్వారా అంతర్గత దర్యాప్తు జరిపించింది. డీల్‌కు దర్యాప్తు ఏజెన్సీ క్లీన్‌చిట్ ఇచ్చిందని బోర్డు ప్రకటించింది. కార్పొరేట్ గవర్నెన్స్ ప్రమాణాల్లో పారదర్శకత పెంచేందుకు ఆ రిపోర్టు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని నారాయణమూర్తి డిమాండ్ చేశారు. అయితే బోర్డు మాత్రం వివరాలు వెల్లడించబోమని స్పష్టం చేసింది. సంస్థలో కార్పొరేట్ గవర్నెన్స్ ప్రమాణాలు పడిపోయాయని మూర్తి గతంలోనూ ఆరోపణలు చేశారు. విశాల్ సిక్కా పారితోషికాన్ని భారీగా పెంచడాన్ని ఆయన ప్రశ్నించారు. అంతేకాదు, మాజీ సీఎఫ్‌వో రాజీవ్ బన్సల్, మాజీ జనరల్ కౌన్సిల్ డేవిడ్ కెన్నెడీలకు సంస్థను వీడిన సందర్భంగా భారీ పరిహారాన్ని ఆఫర్ చేయడాన్ని మూర్తి తప్పుబట్టారు.


ఇన్ఫోసిస్ చేతికి బ్రిలియంట్ బేసిక్స్

లండన్‌కు చెందిన ప్రొడక్ట్ డిజైన్, కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ కంపెనీ 'బ్రిలియంట్ బేసిక్స్'ను కొనుగోలు చేయనున్నట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. డీల్ విలువను మాత్రం వెల్లడించలేదు. ఈ ఒప్పందం వచ్చే ఏడాది సెప్టెంబర్‌తో ముగిసే త్రైమాసికానికల్లా ముగియనుందని సంస్థ తెలిపింది.

సీనియర్ల రాజీనామాలు మా సంస్థలోనే తక్కువ: సిక్కా

ఇన్ఫోసిస్‌లో ఇంకా కొనసాగుతున్న సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల రాజీనామాల పర్వంపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంస్థ సీఈవో విశాల్ సిక్కా స్పందించారు. ఇతర ఐటీ కంపెనీలతో పోలిస్తే సీనియర్ల ఎగ్జిట్లు ఇన్ఫీలోనే తక్కువ అని సమర్థించుకున్నారు. ఈమధ్యకాలంలో సంస్థ నుంచి వైదొలిగిన వారిలో గ్లోబల్ హెడ్ అనిర్బన్ డే, ఇన్ఫోసిస్ ఇన్నోవేషన్ ఫండ్ ఎండీ యూసుఫ్ బాషిర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రితికా సూరి ఉన్నారు.

చిట్‌ఫండ్ మోసాలకు చెక్ పెట్టేందుకు
జాతీయ చట్టం!


రాజ్యసభలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ

త్వరలో మరిన్ని ఎన్‌పీఏలపై దివాలా కోడ్ ప్రయోగం : జైట్లీ

'బ్యాంకింగ్ నియంత్రణ (సవరణ) బిల్లు-2017'కు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 3: చిట్‌ఫండ్ పథకాల్లో పెట్టుబడులు పెట్టేవారి ప్రయోజనాలను పరిరక్షించేందుకు మోదీ సర్కారు జాతీయ చట్టాన్ని రూపొందిస్తున్నది. ఇందుకు సంబంధించిన బిల్లును త్వరలోనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వెల్లడించారు. 'బ్యాంకింగ్ నియంత్రణ (సవరణ) బిల్లు-2017'పై గురువారం లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చిట్‌ఫండ్ మోసాలను అరికట్టేందుకు ప్రస్తుతం అమలవుతున్న రాష్ట్ర స్థాయి చట్టాలతోపాటు జాతీయ స్థాయి చట్టం కూడా అవసరమన్నారు. చిట్‌ఫండ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోతున్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటున్నదో వివరించాలని బ్యాంకింగ్ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. శారదా కుంభకోణంతోపాటు ఇతర చిట్‌ఫండ్ సంస్థల మోసాలను ప్రస్తుతం క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి 'సెబీ' పర్యవేక్షిస్తున్నది. అయితే, పలు రాష్ర్టాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థల మోసాలకు అడ్డుకట్టవేసేందుకు జాతీయ చట్టం తీసుకొస్తున్నట్లు జైట్లీ తెలిపారు.

మొండి బకాయిల రికవరీ ప్రక్రియ త్వరలో ప్రారంభం

కార్పొరేట్ సంస్థల మొండిబకాయిల (ఎన్‌పీఏ) రికవరీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుందని జైట్లీ తెలిపారు. బ్యాంకింగ్ నియంత్రణ (సవరణ) బిల్లు-2017పై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 12 సంస్థలపై దివాలాచట్టం ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆర్బీఐ బ్యాంకులను ఆదేశించిందన్నారు. దివాలా కోడ్ ప్రకారంగా చర్యలు చేపట్టేందుకు త్వరలో మరిన్ని సంస్థల ఎన్‌పీఏ ఖాతాలను ఎంపిక చేయనుందన్నారు. రిజర్వ్ బ్యాంక్‌కు విశేషాధికారాలు కల్పించేలా బ్యాంకింగ్ నియంత్రణ చట్టం-1949లో కొన్ని సవరణలు చేసేందుకు కేంద్రం మే నెలలో ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. తద్వారా మొండిబకాయిల పరిష్కారానికి అవసరమైతే దివాలా చట్టం ప్రకారంగా చర్యలు చేపట్టాలని బ్యాంకులను ఆదేశించగలిగే అధికారాలు ఆర్బీఐకి సంక్రమించాయి. ఆర్డినెన్స్ ద్వారా తీసుకొచ్చిన ఈ సవరణలను చట్టబద్ధం చేసేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నియంత్రణ (సవరణ) బిల్లు-2017కు గురువారం లోక్‌సభ మూజువాణి ఓటు ద్వారా ఆమోదం తెలిపింది.

బ్యాంకులు ధైర్యంగా నిర్ణయం తీసుకోలేకపోతున్నాయి..

మొండిబకాయిల (ఎన్‌పీఏ) పరిష్కార విషయంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉన్నతాధికారులు పరిస్థితులకు అనుగుణంగా నిజాయితీగా నిర్ణయాలు తీసుకునేందుకు భయపడుతున్నారని జైట్లీ అన్నారు. ప్రస్తుతం తీసుకునే నిర్ణయాన్ని దర్యాప్తు ఏజెన్సీలు భవిష్యత్‌లో ఎక్కడ ప్రశ్నిస్తాయోనని వారు జంకుతున్నారని అన్నారు.

బీఎస్‌ఈలో తెలంగాణ షేర్లు

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు, వాణిజ్య పరిణామం వరుసగా..

A P Paper 310.7(315.1)3075
Ace Software Exports 20.3(21.35)60
Aditya Spin 8.96(8.95)560
Agro Tech Foods 512.6(513.7)1289
Aishwarya Telcom 4.05(4.12)1550
Alphageo 871.45(869.9)6489
Alufluoride 57.0(58.6)9287
Alumeco 2.94(3.09)241
Amara Raja 820.1(840.45)19148
Andhra Bank 55.0(56.35)159090
Andhra Cements 9.58(9.8)22865
Andhra Petroch 25.25(26.05)34537
Andhra Sugars 339.8(340.35)2868
Anjani Portl 225.2(227.0)557
Astra Micro 131.25(134.15)51050
Aurobindo 741.35(730.85)239850
Avantel 220.05(229.35)15432
Avanti Feeds 1786.15(1726.4)35799
Avon Organics 6.0(6.33)8219
B N Rathi Securities 35.0(36.5)1303
Balaji Amines 318.8(325.05)1590
Bambino Agro 182.9(192.0)6473
Bartronics India 15.25(15.25)13119
Bgr Energy Sys143.9(146.45)12293

Bhagiradha Chem 173.6(178.6)4081
Bhagyaind 23.7(24.2)1557
Bhagyanagar W. 26.35(26.95)671
Bnr Udyog 38.5(37.25)4021
Brilliant Secur7.73(7.89)279662
Cambridge Tech74.25(74.85)4374
Ccl Products 284.75(289.15)26331
Celestial Labs 24.35(24.45)23580
Cil Securities 43.15(42.95)617
Color Chips 50.0(50.85)82340
Coromandel 457.15(450.75)42737
Country Club 14.53(14.68)47458
Cubex Tubings 18.05(18.1)1995
Cybermate Inf. 3.15(3.31)133216
Danlaw Tech. 50.8(52.3)2576
Deccan Cements 1125.0(1142.4)370
Denisons Hyd 1227.65(1214.8)297
Dhan Roto Sp 22.7(23.8)430
Diamond Power Infra26.15(27.15)28466
Divi's Lab 670.45(668.55)56352
Divyashakti Gr 101.8(104.05)6488
Dolphin Med 1.33(1.4)3768
Dr Reddy`s 2331.85(2379.85)58841
Empee Sugars 5.9(6.04)5833

Everest Org 99.55(99.65)637
Facor Alloys 4.05(4.03)62263
Fenoplast 65.35(62.35)1
Firstobj 15.85(15.8)2437
Fortune Info 102.9(108.55)23519
Four Soft 107.95(109.0)1159
G R Cables 0.34(0.33)270
Gati 116.1(118.05)47503
Gayatri 9.84(10.08)118978
Gayatri Proj165.35(168.65)3287
Gayatribi 11.74(12.35)900
Gennex 4.62(4.64)95471
Gmr Infra 17.95(18.45)2063621
Godavari Drugs 38.3(39.5)1955
Goldinfra 75.7(75.2)88583
Goldstone Tech 9.45(9.0)63883
Granules Ind 132.45(136.55)86934
Gss America Info 20.25(20.65)309
Gulf Oil Corp 498.25(494.5)5988
Gvk Pwr 12.05(12.52)3113164
Hbl Power 47.25(48.05)30758
Heritage Food 1260.4(1252.05)1150
Hyderabad Ind 1125.6(1133.05)4635
I V R Cons 5.77(6.27)539915

I.c.s.a. 2.9(3.13)13001
Ikf Technologies 0.61(0.62)95917
Incap 46.2(44.0)3702
Infotech Ent 525.8(525.75)1343
Innocorp 1.56(1.64)3000
Invinex Lab 131.05(131.05)2613
Ivrcl Infrastruc 5.77(6.27)539915
K C P 102.25(102.05)14701
Kakatiya Cement 376.6(379.1)2278
Kallam Spinning 26.85(27.6)16020
Kaveri Seed 694.25(689.7)48726
Kernex Mic. 36.65(35.9)5081
Knr Const209.0(212.0)17315
Krebsbio 99.15(100.2)6471
Lanco Ind 368.65(372.8)11031
Lanco Infratech 1.26(1.32)4071186
Livewell Home Fin 72.45(75.85)1275

Lokesh Mach 84.05(86.9)28504
Madhucon Proj32.25(32.25)22936
Maytas Infra 44.9(45.2)26156
Medinova Diagno 23.5(24.0)1281
Mhril 378.55(388.4)11652
Mic Electronics 7.98(8.22)65579
Moldtek 50.1(50.0)6492
Moschip Semi 43.85(44.75)93744
Msr India Ltd 22.75(23.5)218714
N C L Ind 204.8(204.95)21636
Nagarjuna Agri 37.05(37.05)11173
Nagarjuna Con 87.95(90.25)571646
Natco Pharma 965.2(961.7)20684
National Min 121.25(124.05)176729
Nbventure 132.55(133.55)45629
Neha International 6.11(6.18)36601
Neha Int. 6.11(6.18)36601

Neocure Thera 3.26(3.65)14726
Nettlinx 111.95(104.9)18446
Neuland Lab 1443.55(1449.8)274
Niharinf 16.5(16.0)1487
Nile 614.85(613.2)4857
Oil Country 45.1(45.15)5162
P.m. Telelinnks 2.31(2.42)301
Padmalaya Tel 9.47(9.96)101961
Pankaj Polymers 8.25(7.86)258500
Panyam Cem 62.9(64.65)14920
Pennar Alum 0.21(0.22)600
Pennar Ind 55.0(55.1)156216
Pflinfotc 5.77(5.77)8960
Phaarmasia 23.0(23.0)80
Pharmaids Pharma 3.05(3.1)550
Phyto Chem 59.75(60.0)1223
Pitti Lamin 54.35(54.65)3448

Pokarna 1282.4(1290.55)722
Prajay Eng 9.63(9.19)28979
Premier Expl 460.3(471.0)4829
Prism Cement 116.95(119.4)9047
Ragsan Petrochem 63.0(60.0)6
Rain 129.9(128.6)282346
Raj Packaging 55.25(56.05)19450
Rajvir Industries 41.1(43.0)100
Ram Informatics 44.25(40.25)1039
Regency Ceramic 5.88(5.84)1329
Restile Ceramics 5.51(5.64)2777
Roopa Industries 12.1(12.7)700
Saamya Biotech 1.88(1.88)1000
Sagar Cements 836.45(846.05)667
Samkrg Pistons 293.85(295.45)4866
Sampre Nutritions 46.85(45.8)1235
Sanghi Ind 91.35(88.5)87591
Sanjeevni Indus29.95(29.85)11054
Sark Sys 76.65(78.35)14488
Sathavahana Ispat 44.0(44.4)8313
Saven Tech23.0(22.85)5350
Sec卧bad Healthcare 0.93(0.94)25425
Sibar Auto 11.38(11.97)193
Sks Microfin821.65(841.55)114570

Sms Pharma76.25(77.0)587
Softpro Sys 3.81(3.63)649
Southern Mg. & Chem31.0(32.0)100
Southern Online Bio 3.73(3.88)48170
Sowbhagya Exports 3.1(3.26)1900
Sr Ray Alkalies 30.35(31.55)234361
Sree Rayalaseema 127.2(129.45)2796
Srinivasa Shipp 64.9(64.9)1446
Steel Exchange 88.7(90.55)132985
Sujana 1.18(1.2)15302
Sujana Towers 4.52(4.52)3082
Sujanametal 2.02(2.05)8497
Surana Telecom 5.02(5.13)9960
Suryaamba 55.6(58.0)93
Suryachakra Power Corp 1.65(1.67)32153
Suryalak Cott 105.95(108.05)3352
Suryalata Spin 136.0(141.9)362
Suryavanshi Spin 9.45(9.02)142
Suvarna Cem 165.35(165.15)538
Suven 170.05(170.15)44143
Taj Gvk 165.0(167.4)1562
Tanla Solutions 35.7(36.5)72551
Tci 1616.0(1616.0)20
Tci Fin 23.3(23.0)1550

Transcorp Int19.0(19.2)1894
Transgene Biotek 2.6(2.51)32592
Transport Co 301.6(304.25)16477
Trendy Knitwear 0.21(0.22)86276
Tyche 59.5(61.95)4917
Unisocks 3.7(3.77)14925
Usher 8.13(8.02)11765
V B C Ferro 42.7(40.75)50
V S T Ind 2950.0(2995.0)291
Vamshi Rubber 68.5(69.45)2068
Viceroy Hotels 18.6(19.0)9284
Vijay Textiles 63.1(61.15)37312
Vimta Labs 137.75(142.0)29174
Virat Crane 36.85(36.9)927
Virnichiq 88.35(89.8)25409
Visaka Ind 489.5(485.9)9713
Vista Pharma 30.6(32.05)11592
Vivmed Labs 120.35(119.8)67183
Vivo Bio Tech 69.45(73.1)420
Vmf Softech 99.5(100.0)9678
Waterbase 109.8(109.45)88865
Xl Energy Ltd 2.02(1.82)3710
Ybrant Digital 6.96(6.96)67247
Zen Tech55.6(56.0)17698
Zenotech 51.7(54.25)33207

ఫారం - C

ప్రకటన

(10A మినహాయింపు ఇవ్వబడిన చట్టపు సెక్షన్ 11 క్రింద)
(రూలు 6/12 చూడగలరు)
తెలంగాణ ప్రభుత్వం
సంగారెడ్డి వద్ద జిల్లా కలెక్టరు కార్యాలయం

No.G1/716/2017 తేది : 24-07-2017

అది అలా ఉండగా సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలంలో దేవులపల్లి గ్రామంలోని మొత్తం ఎ. 52.13 గుంటల భూమి ప్రజోపయోగార్థం అనగా కాళేశ్వరం ప్రాజెక్టు – ప్యాకేజీ నెం. 19 కొరకు మొహమ్మదాబాద్(గ్రా) నుండి చేరియాల్ (గ్రా) వరకు కి.మీ.70.000 నుండి కి.మీ. 92.560/96.000 వరకు 25,000 ఎకరాల డిస్ట్రిబ్యూటర్ నెట్‌వర్క్ కలుపుకొని లైన్డ్ గ్రావిటీ కెనాల్, CM & CD పనులు వంటి అన్ని అనుబంధ పనులతో తిప్పారం రిజర్వాయర్ నుండి చేవెళ్ళ మెయిన్ కెనాల్–రీచ్–3 వరకు 84.21 Cumes సామర్థ్యంతో వాటర్ కన్వేయర్ సిస్టమ్ పరిశోధన, డిజైన్ మరియు నిర్వహణ కొరకు అవసరమై ఉందని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ గారు భావించడం జరిగింది.

అందువలన పైన తెలిపిన ప్రాజెక్టు కొరకు సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం, దేవులపల్లి గ్రామంలో ఎ. 52.13 గుంటల అనగా 21.096 హెక్టార్ల ప్రామాణిక కొలతలకు కొద్దిపాటి హెచ్చు తగ్గులు గల భూమి సేకరించుటకు ప్రతిపాదించబడినది అని ఇందుమూలముగా ప్రకటన చేయడమైనది.

జిల్లా: సంగారెడ్డి మండలం : హత్నూర గ్రామం : దేవులపల్లి

క్ర.సం.	సర్వే నం.	పట్టా రకం	భూమి రకం	సేకరణ క్రింద గల విస్తీర్ణం	ప్రయోజనం గల వ్యక్తి పేరు, చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	కట్టడములు	ఇతరములు
1	127	పట్టా	మెట్ట	1.14	గౌండ్ల పెంటా గౌడ్ తండ్రి గోప గౌడ్	కాలువ	కాలువ	సొసైటి భూమి	సత్యనారాయణ గౌడ్	15 ఈత చెట్లు	హనుమాన్ టెంపుల్ పాత లింగమయ్య టెంపుల్
2	22	పట్టా	మెట్ట	0.26	గౌండ్ల శంకర్ గౌడ్ తండ్రి కిష్టా గౌడ్	కాలువ	కాలువ	సత్యా గౌడ్	రాంచందర్ గౌడ్	15 ఈత చెట్లు	
3	23	పట్టా	మెట్ట	0.05	శంకర్ తండ్రి కిష్టా గౌడ్	కాలువ	కాలువ	సత్యా గౌడ్	రాంచందర్ గౌడ్	లేవు	
4	24	పట్టా	మెట్ట	0.08	గౌండ్ల విఠల్ తండ్రి కిష్టా గౌడ్	కాలువ	కాలువ	విఠల్ గౌడ్	రాంచందర్ గౌడ్	5 ఈత చెట్లు మరియు 2 చింత చెట్లు	
5	25	పట్టా	మెట్ట	0.21	అంజా గౌడ్ తండ్రి కిష్టా గౌడ్	కాలువ	కాలువ	అంజా గౌడ్	దశరథ గౌడ్	1 వేప చెట్టు, 3 ఈత, 1 చింత చెట్టు	
6	26	పట్టా	మెట్ట	0.11	విఠల్ గౌడ్ తండ్రి కిష్టా గౌడ్	కాలువ	కాలువ	విఠల్ గౌడ్	దశరథ గౌడ్	లేవు	
7	27	పట్టా	మెట్ట	3.05	అంజా గౌడ్ తండ్రి కిష్టా గౌడ్	కాలువ	కాలువ	అంజా గౌడ్	దశరథ గౌడ్	1 ఖాళీ బావి, 1 బోరు బావి, 1 జామ చెట్టు	290 అ.లోతు 120 అ. కేసింగ్
8	28/A	పట్టా	మెట్ట	0.01	జి.సత్యా గౌడ్ తండ్రి కిష్టా గౌడ్	కాలువ	కాలువ	సత్యా గౌడ్	దశరథ గౌడ్	లేవు	
9	30	పట్టా	మెట్ట	0.09	గౌండ్ల రామచంద్రా గౌడ్ తండ్రి వీరా గౌడ్	కాలువ	కాలువ	రామచంద్రా గౌడ్	దశరథ గౌడ్	లేవు	
10	31/AA	పట్టా	మెట్ట	0.14	అబ్దుల్ గఫూర్ తండ్రి మౌలాన్ సాబ్	కాలువ	కాలువ	రోడ్	గపూర్	1 ఖాళీ బావి, 2 బోర్ బావులు పని చేయనివి, 1 మదీ చెట్టు, 1 వేప 13 చెట్లు	
11	31/E	పట్టా	మెట్ట	0.15	షాబొద్దీన్ తండ్రి మౌలానా సాబ్	కాలువ	కాలువ	రోడ్	షాబొద్దీన్		
12	31/A	పట్టా	మెట్ట	0.02	బాబు మియా తండ్రి రుక్నాన్ సాబ్	కాలువ	కాలువ	బాబు మియా	బాబు మియా		
13	34/A	పట్టా	మెట్ట	0.11	చెల్లా అనంతా రెడ్డి తండ్రి సత్తి రెడ్డి	కాలువ	కాలువ	లక్ష్మయ్య	లక్ష్మయ్య	లేవు	భౌతిక స్వాధీనతలో లేదు.
14	35/AA	పట్టా	మెట్ట	4.00	గాజుల లక్ష్మయ్య తండ్రి రామయ్య	కాలువ	కాలువ	లక్ష్మయ్య	లక్ష్మయ్య	2 బోర్ బావులు, 1 ఖాళీ బావి, 1/4 షేర్, 7 వేప చెట్లు, బిల్డింగ్ 12*7 చ./మీ.లు	260 మీ॥ల పైప్‌లైన్ 1 బోర్ పని చేయనిది 250 అ. లోతు
15	35/A1	పట్టా	మెట్ట	0.01	జనార్దన రెడ్డి తండ్రి వీరా రెడ్డి	కాలువ	కాలువ	ఖాళీ భూమి	రోడ్	1 బోర్	300 అ. లోతు
	35/A2	పట్టా	మెట్ట	2.02	ఎండి. ఖలీల్ అహ్మద్ తండ్రి అబ్దుల్ ఖాదర్ జిలాని	కాలువ	కాలువ	ఖాళీ భూమి	రోడ్		
				1.39	నాలా						
				0.24	రోడ్						
				4.14	మెట్ట						
16	161	పట్టా	మెట్ట	0.12	రఘువీరా రెడ్డి తండ్రి నర్సింహా రెడ్డి	కాలువ	కాలువ	రఘువీర్ రెడ్డి	రఘువీర్ రెడ్డి	10 ఈత చెట్లు	
17	167/AA	సీలింగ్	మెట్ట	0.04	గౌండ్ల ఆంజనేయులు గౌడ్ తండ్రి పెంటా గౌడ్	కాలువ	కాలువ	కె.పెంటయ్య	ఆంజనేయులు గౌడ్	లేవు	
18	168/A	పట్టా	మెట్ట	0.10	సత్యానారాయణ గౌడ్ తండ్రి పెంటా గౌడ్	కాలువ	కాలువ	పెంటా గౌడ్	సత్యా గౌడ్	12 ఈత	
19	168/AA2	పట్టా	మెట్ట	0.20	ఆంజనేయులు గౌడ్ తండ్రి పెంటా గౌడ్	కాలువ	కాలువ	పెంటా గౌడ్	ఆంజనేయులు	1 బోర్ వెల్, 15 ఈత	
20	168/AA	పట్టా	మెట్ట	0.03	గౌండ్ల పెంటా గౌడ్ తండ్రి గోప గౌడ్	కాలువ	కాలువ	పెంటా గౌడ్	పెంటా గౌడ్	లేవు	
21	169/A	పట్టా	మెట్ట	0.09	సత్యానారాయణ గౌడ్ తండ్రి పెంటా గౌడ్	కాలువ	కాలువ	పెంటా గౌడ్	సత్యా గౌడ్	లేవు	
22	169/AA2	పట్టా	మెట్ట	0.18	ఆంజనేయులు గౌడ్ తండ్రి పెంటా గౌడ్	కాలువ	కాలువ	పెంటా గౌడ్	అంజా గౌడ్	లేవు	
23	169/AA1	పట్టా	మెట్ట	0.01	గౌండ్ల పెంటా గౌడ్ తండ్రి గోప గౌడ్	కాలువ	కాలువ	పెంటా గౌడ్	అంజా గౌడ్	లేవు	
24	170/AA, E, EE	పట్టా	మెట్ట	1.16	జి.అశోక్ గౌడ్ తండ్రి రామా గౌడ్	కాలువ	కాలువ	మొగులమ్మ	అంజా గౌడ్	1 ఖాళీ బావి, 1 వేప, 1 రేగు, 10 ఈత	100 మీ.ల పైప్‌లైన్
25	170/A	పట్టా	మెట్ట	0.28	జి.విఠల్ గౌడ్ తండ్రి కిష్టా గౌడ్	కాలువ	కాలువ	మొగులమ్మ	అంజా గౌడ్		
26	171	పట్టా	మెట్ట	0.17	లేట్ బోగం చంద్రసాని భర్త వెంకయ్య (చనిపోయారు), సత్యా గౌడ్, తండ్రి రామా గౌడ్ (ప్రస్తుతం)	కాలువ	కాలువ	మొగులమ్మ	బాలయ్య	లేవు	పట్టాదారు చని పోయారు, నమోదు కాని అమ్మకం వ్యవహారం
27	172	పట్టా	మాగాణి	0.03	నీరుడి రాములు తండ్రి చిన్న సాయిలు	కాల్వ	కాల్వ	అంజయ్య	కిష్టా గౌడ్	1 రేగు చెట్టు	
28	173	పట్టా	మాగాణి	0.09	మన్నె అంజయ్య తండ్రి వీరయ్య	కాల్వ	కాల్వ	అంజయ్య	నర్సింహా రెడ్డి	లేవు	
29	174/A	పట్టా	మాగాణి	0.31	అశోక్ గౌడ్ తండ్రి రామ గౌడ్	కాల్వ	కాల్వ	మొగులమ్మ	కిష్టా గౌడ్	2 ఈత చెట్లు 2 వేప చెట్లు	
30	174/AA	పట్టా	మాగాణి	0.08	మన్నె మొగులమ్మ భర్త రాములు	కాల్వ	కాల్వ	మొగులమ్మ	కిష్టా గౌడ్	లేవు	
31	184/AA	పట్టా	మాగాణి	0.15	R.భారతి భర్త నర్సింహా రెడ్డి	కాల్వ	కాల్వ	భారతమ్మ	భారతమ్మ	20 ఈత 5 వేప	
32	184/A	పట్టా	మాగాణి	0.15	R.రఘువీర్ రెడ్డి తండ్రి నర్సింహా రెడ్డి	కాల్వ	కాల్వ	రఘువీర్ రెడ్డి	రఘువీర్ రెడ్డి		
33	186/A	పట్టా	మాగాణి	0.07	గౌండ్ల రంగా గౌడ్ తండ్రి వీరా గౌడ్	కాల్వ	కాల్వ	రంగా గౌడ్	నారాయణ	లేవు	
34	186/AA	పట్టా	మాగాణి	0.08	గౌండ్ల కిష్ట గౌడ్ తండ్రి రామ గౌడ్	కాల్వ	కాల్వ	కిష్టమ్మ	అంజ గౌడ్	లేవు	
35	187	పట్టా	మాగాణి	0.06	నీరుడి నారాయణ తండ్రి చిన్న సాయిలు	కాల్వ	కాల్వ	భారతమ్మ	భారతమ్మ	లేవు	
36	188	పట్టా	మాగాణి	1.12	R.భారతి భర్త నర్సింహా రెడ్డి	కాల్వ	కాల్వ	భారతమ్మ	భారతమ్మ	30 ఈత చెట్లు	
37	189	పట్టా	మాగాణి	0.17	R.భారతి భర్త నర్సింహా రెడ్డి	కాల్వ	కాల్వ	భారతమ్మ	భారతమ్మ	లేవు	
38	190/A A12	పట్టా	మెట్ట	0.15	గౌండ్ల నరేందర్ గౌడ్ తండ్రి నర్సింహా గౌడ్	కాల్వ	కాల్వ	ఖాసిమ్	నరేంద్ర గౌడ్	పైప్ లైన్ 50mts	
39	190/A A13	పట్టా	మాగాణి	0.19	గౌండ్ల సుజాత భర్త అంజనేయులు గౌడ్	కాల్వ	కాల్వ	ఖాజామియా	సుజాత	పైప్ లైన్ 50mts	
40	190/U2	పట్టా	మెట్ట	0.17	గౌండ్ల వీరేషం గౌడ్ తండ్రి చంద్రా గౌడ్	కాల్వ	కాల్వ	ఖాజామియా	నారాయణ	పైప్ లైన్ 50mts	
41	190/A1 A3	పట్టా	మెట్ట	0.32	నీరుడి నారాయణ తండ్రి చిన్న సాయిలు	కాల్వ	కాల్వ	నారాయణ	నారాయణ	పైప్ లైన్ 200mts 3 కరెంటు స్థభాలు	
42	190/A2	పట్టా	మెట్ట	0.20	నీరుడి లచ్చయ్య తండ్రి చిన్న సాయిలు	కాల్వ	కాల్వ	లచ్చయ్య	చంద్రగౌడ్	బోర్ వెల్ 1	370అ.ల లోతు
43	190/A	పట్టా	మెట్ట	0.20	నీరుడి రాములు తండ్రి చిన్న సాయిలు	కాల్వ	కాల్వ	రాములు	చంద్రగౌడ్	పైప్ లైన్ 200mts	
44	190/E	పట్టా	మెట్ట	0.20	నీరుడి భవాని తండ్రి చిన్న సాయిలు	కాల్వ	కాల్వ	భవాని	చంద్రగౌడ్	బోర్ వెల్ 1	370అ.ల లోతు
45	192/A2	పట్టా	మెట్ట	0.03½	పబ్బతి లలిత భర్త కృష్ణా గౌడ్	కాల్వ	కాల్వ	లలిత	అంజాగౌడ్	లేవు	
46	192/AA	పట్టా	మెట్ట	0.03½	పబ్బతి పోచమ్మ భర్త వీరా గౌడ్	కాల్వ	కాల్వ	పోచమ్మ	అంజాగౌడ్	లేవు	
47	193/EE	పట్టా	మెట్ట	0.03	నీరుడి చిన్న నారాయణ తండ్రి చిన్నసాయిలు	కాల్వ	కాల్వ	పోచమ్మ	చంద్రగౌడ్	1 కరెంటు స్థంభం బోర్ వెల్ 1	280అ.ల లోతు
48	193/E	పట్టా	మెట్ట	0.03	నీరుడి రాములు తండ్రి చిన్నసాయిలు	కాల్వ	కాల్వ	పోచమ్మ	నాగరత్నం గౌడ్		
49	193/A	పట్టా	మెట్ట	0.03	నీరుడి లచ్చయ్య తండ్రి చిన్నసాయిలు	కాల్వ	కాల్వ	పోచమ్మ	అంజా గౌడ్	లేవు	
50	193/AA	పట్టా	మెట్ట	0.03	నీరుడి భారతి తండ్రి చిన్నసాయిలు	కాల్వ	కాల్వ	పోచమ్మ	అంజా గౌడ్	లేవు	
51	194/AA3	పట్టా	మెట్ట	0.23	గౌండ్ల వీరేషం గౌడ్ తండ్రి చంద్రా గౌడ్	కాల్వ	కాల్వ	శంకర్ గౌడ్	అంజా గౌడ్	పైప్ లైన్ 200mts	
52	194/A2	పట్టా	మెట్ట	0.30	గౌండ్ల నాగరత్నం గౌడ్ తండ్రి రామ గౌడ్	కాల్వ	కాల్వ	శంకర్ గౌడ్	అంజా గౌడ్	లేవు	
53	194/AA1	పట్టా	మెట్ట	0.32	గౌండ్ల సాయి కుమారి తండ్రి అంజా గౌడ్	కాల్వ	కాల్వ	కృష్ణ	అంజా గౌడ్	1 కరెంటు స్థంభం బోర్ వెల్ 1 పైప్ లైన్ 200mts దేశీయ బంక చెట్టు	260అ.ల లోతు
54	194/A1	పట్టా	మెట్ట	0.34	గౌండ్ల సత్య గౌడ్ తండ్రి రామ గౌడ్	కాల్వ	కాల్వ	కృష్ణ	నాగయ్య	లేవు	
	194/AA2 A2 194/AA2AA	పట్టా	మెట్ట	0.29	గౌండ్ల శంకర్ గౌడ్ తండ్రి చంద్రా గౌడ్	కాల్వ	కాల్వ	కృష్ణ	నాగయ్య	లేవు	
55	196	పట్టా	మెట్ట	2.16	కె.సరితా దేవి తండ్రి ప్రసాద్ రావు	కాల్వ	కాల్వ	నాగయ్య	నాగరత్నం	దేశీయ బంక చెట్టు	
56	198/AA	పట్టా	మెట్ట	1.14	Sk.షమీనా బేగం భర్త షౌకత్ అలీ	కాల్వ	కాల్వ	రాములు	నాగరత్నం	పైప్ లైన్ 120mts	
57	198/AA	పట్టా	మెట్ట	0.32	పబ్బతి పరందామ గౌడ్ తండ్రి యాదగిరి గౌడ్	కాల్వ	కాల్వ	పరందామ గౌడ్	యాదా గౌడ్	లేవు	
58	198/A1	పట్టా	మెట్ట	0.32	పబ్బతి నాగమణి భర్త వెంకటేశం	కాల్వ	కాల్వ	నాగమణి	విఠల్ గౌడ్	లేవు	
59	199/AA 2EE1	పట్టా	మెట్ట	0.26	గౌండ్ల నాగరత్నం గౌడ్ తండ్రి రామ గౌడ్	కాల్వ	కాల్వ	వెంకటేష్	అంజ గౌడ్	పైప్ లైన్ 80mts	
60	199/EE	పట్టా	మెట్ట	0.18	గౌండ్ల అశోక్ గౌడ్ తండ్రి రామ గౌడ్	కాల్వ	కాల్వ	వెంకటేష్	చంద్ర గౌడ్	లేవు	
61	199/E	పట్టా	మెట్ట	0.24	గౌండ్ల విట్టా గౌడ్ తండ్రి కిష్ట గౌడ్	కాల్వ	కాల్వ	వెంకటేష్	నరేంద్ర గౌడ్	లేవు	
62	199/A	పట్టా	మెట్ట	0.13	షేక్ షాబొద్దీన్ తండ్రి హసన్ అహ్మద్	కాల్వ	కాల్వ	వెంకటేష్	అంజా గౌడ్	లేవు	
	199/A1	పట్టా	మెట్ట	0.01	మలన్ బీ	కాల్వ	కాల్వ	వెంకటేష్	అంజా గౌడ్	లేవు	
63	200/AA	పట్టా	మెట్ట	0.23	గౌండ్ల విట్టా గౌడ్ తండ్రి కిష్ట గౌడ్	కాల్వ	కాల్వ	నాగమణి	అంజా గౌడ్	1 ఈత చెట్టు పైప్ లైన్ 20mts	
64	200/A	పట్టా	మెట్ట	0.23	గౌండ్ల అంజా గౌండ్ తండ్రి కిష్ట గౌడ్	కాల్వ	కాల్వ	నాగరత్నం	అంజా గౌడ్	లేవు	
65	202/AA	పట్టా	మెట్ట	0.09	గౌండ్ల భారతమ్మ భర్త శంకర గౌడ్	కాల్వ	కాల్వ	శంకర్ గౌడ్	భారతమ్మ	లేవు	
66	202/A1	పట్టా	మెట్ట	0.03	గౌండ్ల కిష్ట గౌడ్ భర్త రామ గౌడ్	కాల్వ	కాల్వ	ప్రసాద్ రావు	కిష్ట గౌడ్	లేవు	
67	202/A2	పట్టా	మెట్ట	0.06	KSP చౌదరి	కాల్వ	కాల్వ	ప్రసాద్ రావు	నాగరత్నం గౌడ్	లేవు	
68	202/A	పట్టా	మెట్ట	0.02	SK సన భర్త షకీర్ హుస్సైన్	కాల్వ	కాల్వ	ప్రసాద్ రావు	SK సన	లేవు	
69	203/A	పట్టా	మెట్ట	2.18	గౌండ్ల శంకర్ గౌడ్ తండ్రి కిష్ట గౌడ్	కాల్వ	కాల్వ	శంకర్ గౌడ్	భారతమ్మ	1 బోర్ పైప్ లైన్ 180mts	240అ.ల లోతు
70	203/AA1	పట్టా	మెట్ట	0.20	Md ఫరీద్ తండ్రి Md యూసుఫ్	కాల్వ	కాల్వ	ఫరిద్	ప్రసాద్ రావు	లేవు	
71	203/AA2	పట్టా	మెట్ట	0.20	Md గౌస్ తండ్రి Md యూసుఫ్	కాల్వ	కాల్వ	గౌస్	-do-	లేవు	
72	203/AA3	పట్టా	మెట్ట	0.20	Md హుస్సైన్ తండ్రి Md యూసుఫ్	కాల్వ	కాల్వ	హుస్సైన్	-do-	లేవు	
73	203/AA4	పట్టా	మెట్ట	0.20	ఎండి.ఖాదీర్ తండ్రి ఎండి.యుసుఫ్	కాలువ	కాలువ	ఖాదీర్	-do-	లేవు	
74				1.22	గ్యాప్ ఏరియా						
75				0.10	బండి మార్గం						
		మొత్తం		52.13							

సంబంధితులందరికీ భూసేకరణలో, పునరావాసము మరియు రీసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (యాక్ట్ నెం. 21, 2017) ద్వారా సవరించబడిన భూసేకరణలో పునరావాసము మరియు రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్ర చట్టం నెం. 30/2013లో రైట్‌కు ఫెయిర్ కాంపెన్‌సేషన్ అండ్ ట్రాన్స్‌పరెన్సీ సెక్షన్–11(1) ప్రొవిజనుల క్రింద ఈ ప్రకటన చేయబడినది.

జిల్లా కలెక్టర్, సంగారెడ్డి & రెవెన్యూ డివిజనల్ అధికారి, సంగారెడ్డి వారి కార్యాలయములో ఉంచబడిన భూమి యొక్క ప్లాన్‌ను ఏదేని పని రోజు కార్యాలయ పని వేళల్లో తనిఖీ చేసుకొనగలరు. తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్–సహిత–సరియైన ప్రభుత్వము రెవెన్యూ డివిజనల్ అధికారి, సంగారెడ్డి వారిని మరియు అతని సిబ్బందిని సర్వే భూమి నందు ప్రవేశించుటకు మరియు భూమిని సర్వే చేయుటకు, ఏదేని భూమి యొక్క లెవల్స్ తీసుకొనుటకు, సబ్–సాయిల్‌ను తవ్వుటకు లేదా బోరు వేయుటకు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్–12 నందు ఏర్పాటుచేయబడిన మరియు నిర్దిష్టపరిచిన విధంగా తమ పని కొరకు అవసరమైన అన్ని ఇతర చర్యల్ని చేపట్టు నిమిత్తం వారిని అధీకృతుల్ని చేయుటకు సమ్మతించినారు.

చట్టం యొక్క సెక్షన్–11(4) క్రింద కలెక్టర్ గారి ముందస్తు అనుమతి లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఏ వ్యక్తి అయినా సదరు భూమికి సంబంధించి ఏ విధమైన లావాదేవీ నిర్వహించుట కానీ, ఏదేని లావాదేవీ కొరకు ప్రేరేపించుట కానీ అనగా విక్రయం/కొనుగోలు, వగైరా లేదా సదరు భూమిపై ఏవేని ఆటంకములు సృష్టించుట కానీ చేయరాదు.

ఒకవేళ సేకరణకు సంబంధించి ఏవేని అభ్యంతరములు ఉన్నయెడల, చట్టంలోని సెక్షన్ (15) క్రింద ఏర్పాటుచేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60(అరవై) రోజుల్లోగా సదరు వ్యక్తి తన అభ్యంతరములను జిల్లా కలెక్టర్, సంగారెడ్డి వారి సమక్షమున ఫైల్ చేయవలెను.

తహశీల్దారు	రెవిన్యూ డివిజనల్ అధికారి	జాయింట్ కలెక్టర్	కలెక్టర్
హత్నూర	సంగారెడ్డి	సంగారెడ్డి	సంగారెడ్డి జిల్లా

DIPR Ro.821/LA/PP/2017-18



కోళ్లను మింగిన కొండచిలువ

నల్లమల అడవి నుంచి జనారణ్యంలోకి వచ్చిన కొండచిలువ కోళ్లను మింగి స్థానికులకు చిక్కింది. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ఈగలపెంటలో గురువారం ఉదయం ఈ సంఘటన జరిగింది. మింగిన కోళ్లను బయటికి తీసి కాసేపు పడుకుంది ఆ కొండ చిలువ. గమనించిన గ్రామస్తులు దానిని బంధించి అటవీ శాఖ అధికారుల సూచన మేరకు నల్లమలలో వదిలేశారు. **–దోమలపెంట**



'సాగర్' కాల్వల నుంచి నీటి విడుదలకు స్వర్ణోత్సవం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలకు నీటి విడుదల జరిగి శుక్రవారానికి 50ఏండ్లు పూర్తవుతుంది. ఎడమ కాల్వకు లాల్‌బహదూర్ శాస్త్రి పేరు, కుడి కాల్వకు జవహర్‌లాల్ నెహ్రూ పేరును పెట్టారు. 1967ఆగస్టు 4న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నీటిని విడుదల చేశారు. రెండు కాల్వల ద్వారా 18.94 లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. **–నాగార్జునసాగర్**



హైదరాబాద్ అఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర గ్రంథాలయ భవనం వద్ద మొక్క నాటుతున్న శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్. చిత్రంలో గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు తదితరులు

పేదలకు గృహయోగం

సిద్దిపేట పిట్టలవాడలో 20 కుటుంబాలకు లబ్ధి

నేడు ప్రారంభించనున్న మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, హరీశ్‌రావు

సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ: సీఎం కేసీఆర్ దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నర్సన్నపేటల తరువాత డబుల్ బెడ్‌రూం ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాలకు సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మందపల్లి పంచాయతీ పరిధిలోని పిట్టలవాడ ముస్తాబైంది. శుక్రవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వీటిని ప్రారంభించనున్నారు. పిట్టలవాడలో సుమారు 35 ఏండ్ల కిందట వివిధ గ్రామాల నుంచి వచ్చిన 20 కుటుంబాల వారు పూరి గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారు. వీరి జీవన స్థితిగతులను ప్రత్యక్షంగా చూసిన మంత్రి తన్నీరు హరీశ్‌రావు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. గత ఏడాది దసరా రోజు భూమిపూజ చేసి నిర్మాణాలు పూర్తి చేయించారు. రెండు రోజుల క్రితం లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేశారు. నేడు శ్రావణ శుక్రవారం కావడంతో సామూహిక గృహప్రవేశాలు చేయడానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసింది. కేటాయించిన ఇండ్లను లబ్ధిదారులు శుద్ధి చేసుకోవడంతో పాటు ఇంటి ముందు పచ్చని పందిళ్లు, మామిడి తోరణాలు అలంకరించుకుంటున్నారు. నూతన గృహ ప్రవేశాలకు ఆడపడుచులను, చుట్టాలను ఆహ్వానించినట్టు లబ్ధిదారులు తెలిపారు. ఇన్నాళ్లు పూరిగుడిసెల్లో ఉండి ఇవాళ డబుల్ బెడ్ రూం ఇండ్లు రావడంతో పిట్టలవాడ లబ్ధిదారులు హర్షం వ్య క్తం చేస్తున్నారు.

సకల వసతులు..

పిట్టల వాడ డబుల్ బెడ్ రూం కాలనీలో ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతను నిర్మించారు. ఇండ్లలో ఎల్ఈడీ బల్బులను, మూడు ఫ్యాన్లను బిగించారు. కరెంటు మీటర్లను సైతం ఏర్పాటు చేయడం విశేషం. సీసీ రోడ్డుకు ఇరువైపులా హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఇంటి ముందు బాదం చెట్టు, పూలమొక్కలు నాటారు. కాలనీలో మిషన్ భగీరథలో 60 వేల లీటర్ల సామర్థ్యంతో నీటిని నింపేందుకుగాను ట్యాంకు నిర్మించి ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చారు.



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మందపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పిట్టలవాడలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు

డ్రగ్స్‌కు ద్వారాలు తెరిచింది కాంగ్రెస్, టీడీపీలే

సంగారెడ్డి టౌన్: గత పాలకులు గుడుంబా, డ్రగ్స్, నకిలీ విత్తనాలు, కల్తీ ఆహార పదార్థాలను పెంచిపోషించారని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని పాత డీఆర్డీఏ కార్యాలయ ఆవరణలో గుడుంబా నిర్మూలన–పునరావాస పథకం ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రస్తుతం డ్రగ్స్ సరఫరా పాఠశాలలకూ విస్తరించిందని, ఇలాంటి చర్యను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. గత ప్రభుత్వాలు పేకాట క్లబ్‌ల ద్వారా కోట్లాది రూపాయలు వసూలు చేశాయని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గుడుంబాను పూర్తిగా నిర్మూలించి ఆ కుటుంబాలకు పునరావాసం కల్పించడం ద్వారా బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నట్టు చెప్పారు. ఇదివరకు గుడుంబా విక్రయించే వారు ఇప్పుడు ఆత్మగౌరవంతో బతుకేలా వారికి జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం రూ. 157 కోట్లను మంజూరు చేసిందన్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 7,886 మందిని గుర్తించామని, ఒక్కొక్కరికీ రూ.2లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఆటోలు, గొర్రెలు, బర్రెలు, టెంట్‌హౌస్‌తో పాటు పలు పథకాలను పునరావాసంలో భాగంగా అందిస్తున్నామన్నారు. అంతకుముందు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా బూట్ల పంపిణీ కార్యక్రమాన్ని సంగారెడ్డిలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, కిచెన్‌షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్టు చెప్పారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ క్లాసులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.



గుడుంబాకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు



నిర్మల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

సీఎం కేసీఆర్ నిర్ణయం అభినందనీయం

నిర్మల్, నమస్తే తెలంగాణ: ఉత్తర తెలంగాణ జిల్లాల రైతుల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం రూ.వెయ్యి కోట్లు విడుదల చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులతో జిల్లా సస్యశ్యామలం అవుతుందన్నారు. ఈనెల 10న ఎస్సారెస్పీ పునర్జీవ పనులకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్న సీఎం కేసీఆర్ పర్యటనను జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులతో పాటు అన్ని వర్గాలు కలిసి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో భూసేకరణపై సమీక్షించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 27, 28వ ప్యాకేజీలతోపాటు సదర్‌మాట్ బ్యారేజీకి భూసేకరణ నోటిఫికేషన్లు సత్వరమే జారీ చేసి, పది రోజుల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

కుల వృత్తులకు చేయూత

నల్లగొండ, నమస్తే తెలంగాణ: గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తులకు చేయూతనిస్తున్నదని విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. అందులో భాగంగానే గొల్లకుర్మలకు 75శాతం సబ్సిడీతో గొర్రెల పంపిణీ, మత్స్యకారుల జీవన విధానాన్ని మెరుగు పరచాలనే ఆలోచనతో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టిందన్నారు. గురువారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి మాట్లాడారు. నిరంతర విద్యుత్ సరఫరా కావాలనుకున్న రైతులే 24గంటలు వద్దనడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమని చెప్పారు.

నిరంతర విద్యుత్ వద్దంటూ జెడ్పీ సభ్యుల విన్నపం..

రైతుల మేలు కోరి 24గంటలు విద్యుత్ ఇవ్వడం మంచిదే అయినప్పటికీ నీటి లభ్యత లేని కారణంగా 10–12గంటలు ఇస్తే సరిపోతుందని జెడ్పీ సభ్యులు మంత్రి జగదీశ్‌రెడ్డికి విన్నవించారు. విద్యుత్ అంశంపై జరిగిన చర్చలో 24గంటల కరెంట్ వద్దని సభ్యులంతా ఏకగ్రీవంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారు.



నల్లగొండ జెడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్

విద్యారంగానికి అధిక ప్రాధాన్యం

పాలమూరు: విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లాకేంద్రంలో గురువారం నిర్వహించిన టీఆర్ఎస్వీ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్వీ విద్యావ్యవస్థ బలోపేతానికి కృషిచేస్తుందన్నారు. టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న విద్యా వ్యవస్థను మెరుగుపర్చేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

ప్రాజెక్టుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, నీటి నిల్వ వివరాలు

కృష్ణా బేసిన్

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తినీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుతనీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుతం (టీఎంసీల్లో)
ఆల్మట్టి	21003	21003	1705	1704.72	129.72	128.19
నారాయణపూర్	19365	18072	1615	1614.24	37.646	37.04
జూరాల	3846	4552	1045	1037.47	9.66	5.520
తుంగభద్ర	7315	506	1633	1612.83	100.86	40.96
శ్రీశైలం	430	75	885	778	215.807	19.62
నాగార్జునసాగర్	0	400	590	500.60	312.045	116.26
పులిచింతల	0	0	175	117.32	45.77	3.21
ప్రకాశం బ్యారేజీ	7520	7520	57.05	54.35	3.070	2.37



(జూన్1 నుంచి ఇప్పటివరకు 307.827 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలిశాయి)

గోదావరి బేసిన్


ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తినీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుతనీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుతం (టీఎంసీల్లో)
జైక్వాడ్	12095	3136	1522	1511.84	102.732	65.70
కడెం	0	839	700	687.73	7.6	4.811
ఎస్సారెస్పీ	0	557	1091	1055.40	90.313	9.58
సింగూరు	0	245	1717.93	1709.02	29.91	17.90
నిజాంసాగర్	0	35	1405	1380.30	17.803	1.35
ఎల్లంపల్లి	217	418	485	472.05	20.175	10.47
లోయర్‌మానేరు	0	129	920	893.65	24.07	7.394
ధవళేశ్వరం	48896	48896	45	45	2.93	2.93

జూరాలకు ఇన్‌ఫ్లో

జోగుళాంబ గద్వాల, నమస్తే తెలంగాణ ప్రతినిధి : జూరాల ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. గురువారం రాత్రి వరకు ఇన్‌ఫ్లో 4431 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 4431 క్యూసెక్కులుగా నమోదైంది. శుక్రవారం వరకు మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు స్పిల్‌వే నుంచి 676 క్యూసెక్కులు, పవర్‌హౌస్ నుంచి 6000క్యూసెక్కులు, ఎడమ, కుడి కాల్వలకు 11,396 క్యూసెక్కులు వదులుతున్నారు. గురువారం రాత్రి వరకు నారాయణపూర్ నుంచి 18,072 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదైంది. జూరాల నుంచి నెట్టెంపాడు ఎత్తిపోతలకు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్–1 కు 650, కోయిల్‌సాగర్‌కు 315, ఎడమ కాల్వకు 900, కుడి కాల్వకు 716, సమాంతర కాల్వ నుంచి 1100, భీమా లిఫ్ట్–2కు 750 క్యూసెక్కులు వదులుతున్నారు.

మూడు జిల్లాల్లో సీనియర్ ఐఏఎస్‌ల పర్యటన

రామడుగు/ పాలకుర్తి/ ధర్మారం/గజ్వేల్, నమస్తే తెలంగాణ: ఎనిమిది మంది సభ్యులతో కూడిన సీనియర్ ఐఏఎస్‌ల బృందం గురువారం కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట జిల్లాల్లో పర్యటించింది. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ శివారులోని కాళేశ్వరం ఎనిమిదో ప్యాకేజీ పనులను, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వేంనూర్, కుక్కలగూడూర్, ధర్మారం మండలం నందిమేడారంలో జరుగుతున్న పంప్‌హౌస్, టన్నెల్ పనులను, సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కోమటిబండలో మిషన్ భగీరథలో భాగంగా నిర్మించిన నీటి శుద్ధిప్లాంట్, ఓవర్‌హెడ్ ట్యాంకులు, ఇతర నిర్మాణాలను పరిశీలించింది. ఈ సందర్భంగా సీనియర్ ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు దేశ చరిత్రలోనే ఓ అద్భుత ప్రయత్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భగీరథ ప్రయత్నంలో ఈ ప్రాజెక్టు మహత్తరమైందని పేర్కొన్నారు. ఈ పనులను పరిశీలించిన వారిలో రాష్ట్ర ప్లానింగ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బీపీ ఆచార్యతోపాటు ఏపీసీ సెక్రెటరీ పార్థసారథి, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెక్రటరీ శ్రీలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ బెన్హర్ మహేశ్‌దత్ ఎక్కా, రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ స్పెషల్ సెక్రెటరీ హూమర్ జలీల్, ప్రిన్సిపల్ సెక్రెటరీ (పొలిటికల్) అదర్ సిన్హా, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ సెక్రెటరీ సవ్యసాచి ఘోష్ ఉన్నారు. వీరి వెంట కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ వెంకటేశ్వర్లు, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట కలెక్టర్లు సర్ఫరాజ్ అహ్మద్, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి ఉన్నారు.



సిద్దిపేట జిల్లా కోమటిబండలో మిషన్ భగీరథ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న అధికారులు



బోల్ట్‌పైనే కండ్లన్నీ

ఉస్సేన్ బోల్ట్ కెరీర్‌లో చివరి రేసుకు సిద్ధమయ్యాడు. నేడు మొదలవనున్న ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిపే జమైకా చిరుతకు ఆఖరి రేసు కానుంది. ఈ మెగా ఈవెంట్‌తో బోల్ట్ అథ్లెటిక్స్‌కు గుడ్‌బై చెప్పనున్నాడు. ఇప్పటికే 8 ఒలింపిక్ స్వర్ణాలు, 11 ప్రపంచ పసిడి పతకాలతో మరే అథ్లెట్‌కు అందనంత ఎత్తులో నిలిచిన ఈ స్ప్రింట్ రారాజు.. చివరిరేసునూ అంతే ఘనంగా ముగించి గ్రాండ్‌గా వీడ్కోలు తీసుకోవాలన్న పట్టుదలతో ఉన్నాడు. అందుకు తగ్గట్టే, ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఫేవరెట్ ట్యాగ్‌తో బరిలోకి దిగుతున్నాడు. మరి.. దశాబ్దకాలంగా స్ప్రింట్‌ను ఏకచత్రాధిపత్యంతో ఏలుతున్న ఈ దిగ్గజానికి వీడ్కోలు రేసులోనూ ఎదురులేనట్లేనా?


జమైకా చిరుత కెరీర్‌లో చివరిరేసు

నేటినుంచే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్

లండన్: మిగతా ఈవెంట్లలో ఎందరో దిగ్గజాలుండవచ్చు. కానీ, స్ప్రింట్‌లో మాత్రం బోల్ట్ ఒక్కడే. అతను రేసులో దిగాడంటే, ప్రత్యర్థులంతా రెండు, మూడు స్థానాల కోసం పోటీపడాల్సిందే. ఇంతలా ప్రపంచ స్ప్రింట్‌ను శాసిస్తున్న బోల్ట్ వీడ్కోలు తీసుకునే సమయం ఆసన్నమైంది. శుక్రవారం నుంచి జరిగే ప్రపంచ చాంపియన్‌షిప్‌తో రిటైర్మెంట్ తీసుకోనున్నట్లు బోల్ట్ ఇదివరకే ప్రకటించాడు. దీంతో ఇప్పుడందరి కండ్లు బోల్ట్‌పైనే ఉన్నాయి. ఈ చాంపియన్‌షిప్‌లో బోల్ట్ రెండు ఈవెంట్లలో మాత్రమే పరుగెత్తనున్నాడు. ఈసారి 200 మీటర్ల రేసుకు దూరమవుతున్నాడు. 100 మీటర్లు, 4*100 మీటర్ల రిలేలో బోల్ట్ పాల్గొంటున్నాడు. ఈ రెండింటిలోనూ ఇతనే హాట్ ఫేవరెట్. గతంలో వంద మీటర్ల రేసులో 9.58 సెకన్లతో తాను నెలకొల్పిన ప్రపంచ రికార్డును బోల్ట్ చివరిరేసులో బద్దలు కొడుతాడని ఆశించకపోయినా, మరోసారి అత్యుత్తమ ప్రదర్శనతోనే అలరిస్తాడని భావించవచ్చు. బోల్ట్‌కు గట్టి ప్రత్యర్థి అనుకున్న అసఫా పావెల్ ఇప్పుడు లేడు. మిగతా వారిలో యోహాన్ బ్లేక్ గాయాలతో సతమతమవుతుండగా, జస్టిన్ గాట్లిన్ ఇప్పుడంతగా ఫామ్‌లో లేడు. ఇక బోల్ట్‌ను నిలువరించగలడంటూ విశ్లేషకులు అంచనా వేసిన కెనడా స్టార్ ఆండ్రీ డిగ్రాస్ ముప్పు కూడా ఇప్పుడు తప్పింది. రియో ఒలింపిక్స్‌లో కాంస్య పతకంతో సత్తాచాటిన డిగ్రాస్ ఈసారి కాలిపిక్క కండరాల గాయం కారణంగా ఈ చాంపియన్‌షిప్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు. దీంతో రేసులో బోల్ట్‌కు ఎదురుండకపోవచ్చు. ఈసారి బోల్ట్‌తో పాటు బ్రిటన్ స్టార్ అథ్లెట్ మో ఫరా కూడా ఈ ప్రపంచ చాంపియన్‌షిప్‌తో బైబై చెప్పనున్నాడు.

బోల్ట్ రేసుల షెడ్యూల్

100 మీటర్ల తొలిరౌండ్	ఆగస్టు 4 (అర్ధరాత్రి 1.15కు)
100 మీటర్ల సెమీస్, ఫైనల్	ఆగస్టు 5 (అర్ధరాత్రి 12 నుంచి)
4X100 మీటర్ల రిలే క్వాలిఫికేషన్	ఆగస్టు 12 (సా. 3.25కు)
4X100 మీటర్ల రిలే ఫైనల్	ఆగస్టు 12 (అర్ధరాత్రి 2.20కు)



మన ఆశలన్నీ నీరజ్‌పైనే

భారత్ నుంచి బరిలో 25 మంది అథ్లెట్లు

ఈసారి ప్రపంచ చాంపియన్‌షిప్‌నకు భారత్ నుంచి 25మంది అథ్లెట్లు అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇంతమంది బరిలోకి దిగుతున్నా, వీళ్లందరిలోకి జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాపైనే భారత్ ఆశలన్నీ. 19 ఏండ్ల ఈ హర్యానా అథ్లెట్ గతేడాది జూనియర్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రికార్డు ప్రదర్శనతో జావెలిన్ త్రోలో స్వర్ణం కొల్లగొట్టాడు. నీరజ్ ప్రస్తుత ఫామ్ కూడా పతకంపై అంచనాలు పెంచుతున్నది. ఈనెల 10న అర్హత రౌండ్ ఆడనున్న నీరజ్, అర్హతరౌండ్‌ను అధిగమిస్తే 12న జరిగే ఫైనల్స్‌లో పోటీపడుతాడు. ఇక ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన అంటే 2003 (పారిస్)లో లాంగ్‌జంపర్ అంజూ బాబీజార్జ్ సాధించిన కాంస్య పతకమే ఇప్పటికీ చెప్పుకుంటున్నాం. ఆ తర్వాత మరే అథ్లెట్ భారత్‌కు మరో పతకాన్ని అందించలేకపోయారు. ఇటీవల భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా చాంపియన్‌షిప్‌లో మెరుగ్గా రాణించిన మన అథ్లెట్లు ఉపఖండం వెలుపలా ఇదేస్థాయి ప్రదర్శన చూపిస్తారా అన్నదే సందేహం.

ఖేల్‌రత్నకు జజారియా, సర్దార్

సాకేత్, జ్యోతిసురేఖ, పుజార, హర్మన్‌ప్రీత్ సహా 17మందికి అర్జున

క్రీడాశాఖకు అవార్డుల కమిటీ ప్రతిపాదన



దేవేంద్ర జజారియా



సర్దార్ సింగ్



జ్యోతి సురేఖ

న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక క్రీడా పురస్కారం రాజీవ్ ఖేల్‌రత్నను పారాలింపియన్ దేవేంద్ర జజారియా, జాతీయ హాకీ జట్టు మాజీ కెప్టెన్ సర్దార్ సింగ్‌లను వరించే అవకాశాలున్నాయి. ఈ మేరకు ఈ ఇద్దరికి ఈ ఏడాది ఖేల్‌రత్నను అందజేయాలంటూ అవార్డుల ఎంపిక కమిటీ కేంద్ర క్రీడాశాఖకు ప్రతిపాదించింది. మరో 17మంది క్రీడాకారుల పేర్లను అర్జున అవార్డుకు ప్రతిపాదిస్తూ కమిటీ నిర్ణయం తీసుకుంది. క్రీడాశాఖ త్వరలోనే వీరి పేర్లను అధికారికంగా ప్రకటించనుంది. హర్యానాకు చెందిన 36ఏండ్ల దేవేంద్ర జజారియా జావెలిన్ త్రోలో రెండుసార్లు పారాలింపిక్స్‌లో స్వర్ణాలు సాధించాడు. 2004 ఏథెన్స్‌తో పాటు గతేడాది రియోలో విజేతగా నిలిచాడు. 2013 ప్రపంచ పారా చాంపియన్‌షిప్‌లోనూ స్వర్ణ పతకం సాధించాడు. పారాలింపియన్ పేరును ఖేల్‌రత్నకు ప్రతిపాదించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక పంజాబ్‌కు చెందిన 31ఏండ్ల సర్దార్ సింగ్ తొలిసారి 2008లో అజ్లాన్ షా హాకీ కప్‌లో భారత జట్టు పగ్గాలు స్వీకరించాడు. ఈ క్రమంలో భారత హాకీకి పిన్నవయసులో కెప్టెన్‌గా వ్యవహరించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 2015లో పద్మశ్రీ పురస్కారాన్ని కూడా అందుకున్న సర్దార్, తన సారథ్యంలో భారత జట్టును రెండుసార్లు ఆసియా క్రీడల్లో (2010, 2014) విజేతగా నిలిపాడు. ఇక అర్జునకు ప్రతిపాదించిన క్రీడాకారుల జాబితాలో ఏపీకి చెందిన మహిళా ఆర్చర్ జ్యోతి సురేఖ, టెన్నిస్ ఆటగాడు సాకేత్ మైనేనితో పాటు ఇటీవల మహిళల ప్రపంచకప్‌లో అద్భుత అజేయ సెంచరీతో ఆకట్టుకున్న క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్, పురుషుల స్టార్ క్రికెటర్ చతేశ్వర్ పుజారా, రియో పారాలింపిక్స్ పతక విజేతలు మరియప్పన్ తంగవేలు, వరుణ్ భాటియా, గోల్ఫర్ చౌరాసియా తదితరులు ఉన్నారు.

అవార్డులకు నామినేట్ అయిన క్రీడాకారుల జాబితా:

ఖేల్‌రత్న: దేవేంద్ర జజారియా, సర్దార్‌సింగ్;

అర్జున: జ్యోతి సురేఖ (ఆర్చరీ), కుష్‌బీర్‌కౌర్ (అథ్లెటిక్స్), ఆరోకిన్ రాజీవ్ (అథ్లెటిక్స్), ప్రశాంతి సింగ్ (బాస్కెట్‌బాల్), దేవేంద్రో సింగ్ (బాక్సింగ్), చతేశ్వర్ పుజారా (క్రికెట్), హర్మన్‌ప్రీత్ కౌర్ (క్రికెట్), ఓనియమ్ బెంబేమ్ దేవి (ఫుట్‌బాల్), ఎస్ఎస్‌పీ చౌరాసియా (గోల్ఫ్), ఎస్‌వీ సునీల్ (హాకీ), జస్వీర్ సింగ్ (కబడ్డీ), పీఎన్ ప్రకాశ్ (షూటింగ్), ఆంథోనీ అమల్‌రాజ్ (టేబుల్ టెన్నిస్), సాకేత్ మైనేని (టెన్నిస్), సత్యవర్త్ కడియాన్ (రెజ్లింగ్), మరియప్పన్ తంగవేలు (పారా అథ్లెట్), వరుణ్ భాటియా (పారా అథ్లెట్).

క్వార్టర్స్‌లో ప్రణయ్, సౌరభ్

ఆక్లాండ్: న్యూజిలాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, సౌరభ్ వర్మ పురుషుల సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. ప్రీక్వార్టర్స్‌లో నాలుగోసీడ్ ప్రణయ్ 21-18, 21-19తో కొరియాకు చెందిన పదోసీడ్ వీ నాన్‌పై విజయం సాధించాడు. మరో మ్యాచ్‌లో జాతీయ చాంపియన్ సౌరభ్ 21-18, 13-21, 21-16తో భారత్‌కే చెందిన పారుపల్లి కశ్యప్‌పై గెలుపొందాడు. సెమీఫైనల్ బెర్త్ కోసం చైనీస్ తైపీ షట్లర్ లిన్ యూ సీన్‌తో ప్రణయ్, హాంకాంగ్‌కు చెందిన లీ చుయెక్ యూతో సౌరభ్ అమీతుమీ తేల్చుకోనున్నారు.

'ముక్కోణపు' ఫైనల్లో భారత్-ఎ

ప్రిటోరియా: ముక్కోణపు వన్డే సిరీస్‌లో వరుసగా మూడో విజయం సాధించిన భారత్-ఎ జట్టు దాదాపుగా ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. మనీష్ పాండే (93 నాటౌట్) చెలరేగడంతో గురువారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా వికెట్ తేడాతో దక్షిణాఫ్రికా-ఎపై నెగ్గింది. ముందుగా సఫారీ జట్టు 48.2 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. తర్వాత భారత్ 49.4 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 267 పరుగులు చేసింది.

తొలిరోజే తడాఖా

తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 344/3

పుజార, రహానే అజేయ సెంచరీలు

విఫలమైన లంక బౌలర్లు



రహానే (103★)

వేదిక మారినా, మన బ్యాటింగ్‌లో తేడా లేదు..సారథి మారినా, ప్రత్యర్థుల వ్యూహంలో మార్పు లేదు.. వాళ్లది పేలవ బౌలింగ్.. మనది బంపర్ బ్యాటింగ్.. పుజార గత మ్యాచ్ ఫామ్‌ను కొనసాగిస్తే.. ఈసారి రహానే కూడా 'శత'క్కొట్టేశాడు. ఫలితంగా 50వ టెస్టును చిరస్మరణీయం చేసుకున్న పుజార అరుదైన రికార్డులను సొంతం చేసుకోవడంతో పాటు కీలక భాగస్వామ్యంతో తొలి రోజే తడాఖా చూపెట్టాడు.



పుజార (128★)

కొలంబో: భారత టెస్టు క్రికెట్‌లో తానెంత కీలక ఆటగాడో చతేశ్వర్ పుజార (225 బంతుల్లో 128 బ్యాటింగ్; 10 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి నిరూపించుకున్నాడు. పదునులేని లంక బౌలర్లను ఓ ఆటాడుకుంటూ రహానే (168 బంతుల్లో 103 బ్యాటింగ్; 12 ఫోర్లు)తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యంతో తొలి రోజే భారత్‌ను పటిష్ఠస్థితిలో నిలిపాడు. దీంతో శ్రీలంకతో గురువారం ప్రారంభమైన రెండో టెస్టులో ఆట ముగిసే సమయానికి భారత్ 90 ఓవర్లలో 3 వికెట్లకు 344 పరుగులు చేసింది. లోకేశ్ రాహుల్ (82 బంతుల్లో 57; 7 ఫోర్లు) రాణించాడు. రహానే, పుజార నాలుగో వికెట్‌కు అజేయంగా 211 పరుగులు జత చేశారు.

ఆకట్టుకున్న రాహుల్..

టాస్ గెలిచిన విరాట్ రెండో ఆలోచన లేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. వైరల్ జ్వరం నుంచి కోలుకున్న లోకేశ్ రాహుల్.. అభినవ్ ముకుంద్ స్థానంలో ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. రెండో ఓపెనర్‌గా ధవన్ (35) క్రీజులోకి వచ్చాడు. రెండో ఓవర్‌లోనే స్పిన్నర్ హెరాత్ బౌలింగ్‌కు రావడంతో రాహుల్ నిలకడగా ఆడాడు. ధవన్ రెండుసార్లు క్యాచ్ ఔట్ నుంచి బయటపడినా హెరాత్ లక్ష్యంగా భారీ షాట్లకు ప్రయత్నించాడు. దీంతో 52 బంతుల్లోనే భారత్ తొలి 50 పరుగులు సాధించింది. 10వ ఓవర్‌లో రాహుల్ ఎల్బీ నుంచి బయటపడితే.. 11వ ఓవర్‌లో ధవన్ డీఆర్‌ఎస్‌లో దొరికిపోయాడు. పెరీరా బంతిని ఆడే క్రమంలో ధవన్ ఎల్బీ అయ్యాడు. లంక రివ్యూకు వెళ్లి ఫలితాన్ని సాధించింది. ఈ ఇద్దరి మధ్య తొలి వికెట్‌కు 56 పరుగులు సమకూరాయి. ఇక పుజార ఆచితూచి ఆడగా, రాహుల్ తన మార్క్ షాట్స్‌తో అలరించాడు. ఈ క్రమంలో వరుసగా ఆరో అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. లంచ్‌కు కొద్ది ముందు ఈ కర్ణాటక ఓపెనర్ తృటిలో స్టంపౌట్ నుంచి బయటపడ్డాడు. ఓవరాల్‌గా 101/1 స్కోరుతో భారత్ లంచ్‌కు వెళ్లింది.

పుజార నిలకడ

లంచ్ తర్వాత రాహుల్, పుజార సుదీర్ఘంగా ఇన్నింగ్స్‌ను కొనసాగించే ప్రయత్నం చేసినా.. లంక ఫీల్డింగ్ ముందు నిలువలేకపోయారు. 31వ ఓవర్‌లో అనవసరంగా పరుగు కోసం ప్రయత్నించి రాహుల్ రనౌటయ్యాడు. దీంతో రెండో వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. తొలి టెస్టులో నిరాశపర్చిన కెప్టెన్ కోహ్లీ (13) ఈ మ్యాచ్‌లోనూ ఆకట్టుకోలేకపోయాడు. లంక బౌలింగ్‌లో పదును లేకపోయినా.. ఒత్తిడి పెంచడంలో సఫలమయ్యారు. 39వ ఓవర్‌లో హెరాత్ వేసిన ఆఫ్ సైడ్ బంతిని వెంటాడి విరాట్ వికెట్ సమర్పించుకున్నాడు. పుజారాతో మూడో వికెట్‌కు9 24 పరుగులు జత చేశాడు. అవతలి వైపు నిలకడగా ఆడిన పుజార 16వ అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. దీంతో 51వ ఓవర్‌లో భారత్ స్కోరు 200లకు చేరింది. కోహ్లీ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన రహానే తన ఫామ్‌ను కొనసాగించాడు. పుజారాకు చక్కని సహకారం అందిస్తూ వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డాడు. 100 పరుగుల భాగస్వామ్యం పూర్తి చేసిన ఈ జోడీ.. 238/3 స్కోరుతో టీ విరామానికి వెళ్లింది.

రహానే జోరు..

టీ తర్వాత పుజార నెమ్మదిగా ఆడినా.. రహానే కాస్త జోరు చూపెట్టాడు. స్ట్రయిక్ రొటేషన్‌తో చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోరును పెంచాడు. దీంతో భారత్ స్కోరు 250 పరుగులకు చేరింది. ఇదే ఈ క్రమంలో రహానే అర్ధసెంచరీ కూడా పూర్తి చేసుకున్నాడు. రెండోఎండ్‌లో పుజార కూడా ఓ చేయి వేయడంతో టీమ్‌ఇండియా 77వ ఓవర్‌లో 300 పరుగుల స్కోరును అందుకుంది. మరో మూడు ఓవర్ల తర్వాత ఎల్బీ నుంచి బయటపడిన రహానే.. కెరీర్‌లో 8వ శతకం అందుకున్నాడు. 10 నెలల తర్వాత ఈ ముంబైకర్‌కు ఇదే తొలి శతకం. అయితే నిలకడగా సాగుతున్న ఈ జంటను విడదీసేందుకు హెరాత్ చాలా రకాలుగా ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఓ అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో రహానేను వికెట్ల ముందర దొరకబుచ్చుకున్నాడు. వెంటనే ఫీల్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించడంతో రహానే రివ్యూకు వెళ్లాడు. బంతి బ్యాట్ ఎడ్జ్‌ను తాకిందని తేలడంతో అంపైర్ తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. ఈ రెండు సంఘటనలు మినహా భారత్ జోడీ మరో అవకాశం ఇవ్వకుండా రోజును ముగించింది.

2 లంకలో వరుసగా సెంచరీలు చేసిన రెండో బ్యాట్స్‌మన్ పుజార. గతంలో సచిన్ వరుసగా మూడు శతకాలు చేశాడు.

4 టెస్టుల్లో వేగంగా 4 వేల పరుగులు చేసిన నాలుగో బ్యాట్స్‌మన్ పుజార (84 ఇన్నింగ్స్, 50 టెస్టులు). గవాస్కర్ (81 ఇన్నింగ్స్, 43 టెస్టులు), సెహ్వాగ్ (81 ఇన్నింగ్స్, 49 టెస్టులు), ద్రవిడ్ (84 ఇన్నింగ్స్, 48 టెస్టులు) ఈ జాబితాలో ముందున్నారు.

7 కెరీర్ 50వ టెస్టులో సెంచరీ చేసిన ఏడో భారత బ్యాట్స్‌మన్ పుజార. పాలి ఉమ్రిగర్ (1961), గుండప్ప విశ్వనాథ్ (1979), కపిల్ దేవ్ (1983), లక్ష్మణ్ (2004), కోహ్లీ (2016) ఉన్నారు.

స్కోరు బోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: ధవన్ ఎల్బీ (బి) పెరీరా 35, రాహుల్ (రనౌట్) 57, పుజార (బ్యాటింగ్) 128, కోహ్లీ (సి) మాథ్యూస్ (బి) హెరాత్ 13, రహానే (బ్యాటింగ్) 103, ఎక్స్‌ట్రాలు: 8, మొత్తం: 90 ఓవర్లలో 344/3.వికెట్లపతనం: 1-56, 2-109, 3-133. బౌలింగ్: ఫెర్నాండో 17.4-2-63-0, హెరాత్ 24-3-83-1, కరుణరత్నే 3-0-10-0, పెరీరా 18-2-68-1, పుష్పకుమార 19.2-0-82-0, డిసిల్వా 8-0-31-0.

స్టూడెంట్స్ ఒలింపిక్స్‌లో తిరుపతి నాయక్‌కు స్వర్ణం



హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఖేల్ ప్రతినిధి: శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన స్టూడెంట్స్ ఇంటర్నేషనల్ ఒలింపిక్ పోటీల్లో మన రాష్ర్టానికి చెందిన గిరిజన విద్యార్థి తిరుపతి నాయక్ పతకంతో మెరిశాడు. నాగర్‌కూర్నల్ జిల్లా పదర మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తిరుపతి నాయక్ జూడో పోటీల్లో స్వర్ణ పతకం సాధించాడు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్‌ను రాష్ట్ర క్రీడల శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని ఈవెంట్లలో పోటీపడేలా తిరుపతికి ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తామని వెంకటేశం హామీ ఇచ్చారు.

సచిన్ ఎంపీ నిధుల నుంచి ప్రభుత్వ దవాఖానాకు రూ. 25 లక్షలు

కొచ్చి: ఎర్నాకుళం ప్రభుత్వ దవాఖానాలో వసతులను మెరుగుపర్చేందుకు రాజ్యసభ ఎంపీ సచిన్ టెండూల్కర్ ముందుకొచ్చాడు. డిజిటల్ ఎక్స్‌రే, డయాలసిస్ యూనిట్‌ను నెలకొల్పేందుకు తన ఎంపీలాడ్ నిధుల నుంచి రూ. 25 లక్షలు మంజూరు చేశాడు. మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు దవాఖానాలో ఎక్స్‌రే యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు సాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యే హైబీ ఈడెన్.. సచిన్ దృష్టికి తీసుకువెళ్లగా మాజీ క్రికెటర్ తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేశాడు.

స్వదేశానికి రోహిత్

కొలంబో: రోహిత్ శర్మ సాధారణ వైద్య పరీక్షల కోసం భారత్‌కు వచ్చాడు. గత నవంబర్‌లో అతని తొడకు శస్త్రచికిత్స జరిగింది. దానికి సంబంధించి పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. పరీక్షల అనంతరం రోహిత్ శుక్రవారం రాత్రి వరకు జట్టుతో చేరుతాడు.

యుకీ సంచలనం



వాషింగ్టన్: భారత టెన్నిస్ డేవిస్‌కప్ యువ ఆటగాడు యుకీ భాంబ్రి ఏటీపీ సిటీ ఓపెన్‌లో సంచలనం సృష్టించాడు. అమెరికాలో జరుగుతున్న ఈ టోర్నీలో యుకీ సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్, ప్రపంచ 22వ ర్యాంకరైన గేల్ మోన్‌ఫిల్స్‌ను చిత్తుచేసి అదరహో అనిపించాడు. గురువారం జరిగిన రెండోరౌండ్ మ్యాచ్‌లో యుకీ 6-3, 4-6, 7-5తో ఫ్రాన్స్‌కు చెందిన ఆరోసీడ్ మోన్‌ఫిల్స్‌ను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. ఢిల్లీకి చెందిన యుకీ, ప్రపంచ టాప్-25 ఆటగాడిని ఓడించడం ఇది రెండోసారి. మూడేండ్ల క్రితం చెన్నై ఓపెన్‌లో అప్పటి ప్రపంచ 16వ ర్యాంకర్ ఫాబియో ఫోగ్నినిపై యుకీ గెలుపొందాడు.

టైటాన్స్‌కు తప్పని ఓటమి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఖేల్ ప్రతినిధి: ప్రో కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్‌కు మళ్లీ పరాభవం. ఆరంభ మ్యాచ్ మినహా మరే దశలోనూ ఆకట్టుకోలేకపోతున్న టైటాన్స్ వరుసగా ఐదో మ్యాచ్‌లోనూ ఓటమిపాలైంది. గురువారం గచ్చిబౌలీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పట్నా పైరేట్స్ 43-36 స్కోరు తేడాతో తెలుగు టైటాన్స్‌పై విజయం సాధించింది. పట్నా రైడర్ ప్రదీప్ నర్వాల్ రైడింగ్‌లో 12 పాయింట్లు సాధించి తన జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. పట్నా తరఫున మరో ఆటగాడు మోను గోయత్ 10 పాయింట్లు స్కోరు చేశాడు. టైటాన్స్ నుంచి కెప్టెన్ రాహుల్ చౌదరి మరోసారి ఒంటరిపోరాటం చేశాడు. రాహుల్ మినహా మరెవరూ పోరాడకపోవడంతో టైటాన్స్‌కు పాయింట్లు కరువయ్యాయి.



కోల్‌కతాలోని ఒక వీధిలో ప్రయాణికులను రిక్షాలో లాక్కుపోతున్న ఓ కార్మికుడు. పశ్చిమబెంగాల్‌లో గురువారం వర్షాలు తగ్గుముఖం పట్టినా వరదనీరు మాత్రం తొలిగిపోలేదు. అనేక గ్రామాలు ఇంకా ముంపులోనే ఉండగా, కోల్‌కతాలో సైతం అనేక వీధులు అడుగులోతు నీటిలో ఉన్నాయి.

అజర్‌పై వేటుకు మళ్లీ చైనా అడ్డుపుల్ల



ఐక్యరాజ్యసమితి: పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ నాయకుడు మసూద్ అజర్‌పై అంతర్జాతీయ ఉగ్రవాది ముద్ర పడకుండా చైనా మరోసారి అడ్డుపడింది. అతనిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించకుండా ఇంకో మూడు నెలలు ఆగాలని ఐక్యరాజ్యసమితికి తాజాగా తెలిపింది. జమ్ముకశ్మీర్, పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌తోపాటు భారత్‌లో పలుచోట్ల జరిగిన ఉగదాడులకు సూత్రధారి అయిన అజర్ పేరును అంతర్జాతీయ నిషేధిత ఉగ్రవాదుల జాబితాలో చేర్చాలని భారత్ భద్రతామండలిని కోరింది. ఒక్క చైనా తప్ప అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్‌తోపాటు మండలిలోని 15 దేశాలు గత ఏడాది మార్చిలో అందుకు ఆమోదం తెలుపుతూ తీర్మానించాయి. అయితే మండలిలో శాశ్వత సభ్యత్వం ఉన్న చైనా మాత్రం తనకున్న వీటో హక్కుతో దాని అమలుకు మోకాలడ్డింది. మొదట ఆర్నెలలు ఆగాలని చెప్పింది. తరువాత మరో మూడు నెలలు, ఆర్నెల్లు అంటూ తీర్మానం అమలు ప్రారంభమయ్యే గడువును పొడిగించుకుంటూ వస్తున్నది. ఈ ఏడాదిలో ఆర్నెల్లు ఆగాలని గత ఫిబ్రవరిలో చెప్పింది. ఆ గడువు ఈ నెల 2న ముగుస్తుందనగా ఆఖరు నిమిషంలో మరో మూడు నెలలు కావాలని వర్తమానం పంపింది. రాజకీయంగా భారత్‌కు శత్రువుగా ఉన్న పాకిస్థాన్‌ను, పాక్ పెంచిపోషిస్తున్న ఉగ్రవాదులను, ఉగ్రవాద సంస్థలను చైనా అన్ని విధాలా వెనుకేసుకొస్తున్నది.

భాషా పరిశోధనల్లో వెనుకబాటు

మాజీ ప్రధాని మన్మోహన్ ఆవేదన



న్యూఢిల్లీ: దేశంలో భాషా సంబంధమైన వైవిధ్యం విస్తృతంగా ఉన్నా.. భాషాపరమైన పరిశోధనల్లో వెనుకబడటంపై మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అసంతృప్తి వ్యక్తంచేశారు. భాష, గణిత శాస్త్రంపై పట్టుసాధిస్తే ఉపాధి, వ్యాపార రంగాల్లో సమర్థవంతంగా రాణించవచ్చని అన్నారు. 'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' రూపొందించిన 11వ సంపుటిని గురువారం మాజీ ప్రధాని ఢిల్లీలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాషా సంబంధమైన వైవిధ్యం ఉన్నప్పటికీ భారతీయులు భాషలపై పరిశోధనకు ఆసక్తి కనబర్చడంలేదని, సాస్సర్, చామ్‌స్కీ తదితర భాషావేత్తల గురించి తెలుసుకుంటున్న నిపుణులు.. పాణిని, భర్తృహరి, ఆనందవర్ధన్, అభినవ్‌గుప్తా సిద్ధాంతాలను అధ్యయనం చేయడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.



వృద్ధ చైనా

బీజింగ్: చైనాలో వృద్ధుల జనాభా శరవేగంగా పెరుగుతున్నది. గత ఏడాది చివరికల్లా 60 ఏండ్లు దాటిన వృద్ధుల జనాభా 23.08 కోట్లకు చేరుకున్నది. ఇది చైనా జనాభాలో 16.7 శాతమని ఆ దేశ ప్రభుత్వం తెలిపింది. ఇందులో 15.03 కోట్ల మంది 65 ఏండ్లపై బడిన వారు (10.8 శాతం) ఉన్నారని చైనా జనాభా వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొన్నది. చైనాలో 2020 నాటికి 60 ఏండ్లు దాటిన వృద్ధుల జనాభా 25.5 కోట్లకు చేరగలదని భావిస్తున్నారు.

మాపై ఆంక్షలు ప్రమాదకరం

ఒంటెత్తు పోకడలను అమెరికా మానుకోవాలి: రష్యా

మాస్కో: తమ దేశంపై అమెరికా ఆంక్షలు విధించడాన్ని రష్యా తప్పుబట్టింది. ఇది చాలా ప్రమాదకర విధానమని, తమపై చిన్న చూపులా ఉన్నదని పేర్కొన్నది. గత ఏడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకున్నదన్న ఆరోపణలతోపాటు ఉక్రెయిన్‌లోని క్రిమియా ద్వీపకల్పాన్ని ఆక్రమించిందని పేర్కొంటూ రష్యాపై అమెరికా కఠినమైన ఆంక్షలు విధిస్తూ బిల్లును ఆమోదించింది. ఈ బిల్లుపై బుధవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం రష్యా విదేశాంగశాఖ స్పందించింది. అమెరికా ఆంక్షల వల్ల ప్రపంచ సుస్థిరతకు భంగం వాటిల్లే ప్రమాదమున్నదని, దీనికి ఆ దేశమే బాధ్యత వహించాలని తెలిపింది. చట్ట విరుద్ధంగా తాము ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడలేదని ఇప్పటికే పలుసార్లు చెప్పామని, అయినా అమెరికా పట్టించుకోకుండా ఒంటెత్తు పోకడలతో ముందుకువెళ్తున్నదని పేర్కొంది. అమెరికా ఇలాగే వ్యవహరిస్తే తాము కూడా ప్రతీకారచర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించింది.

మేధాపాట్కర్‌కు రూ.పదివేల జరిమానా



న్యూఢిల్లీ: నర్మదా బచావో ఆందోళన్(ఎన్బీయే) ఉద్యమకారిణి మేధాపాట్కర్‌కు ఢిల్లీలోని మెట్రోపాలిటన్ కోర్టు గురువారం రూ.10వేల జరిమానా విధించింది. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్(కేవీఐసీ) చీఫ్ సక్సేనాపై మేధాపాట్కర్ దాఖలు చేసిన పరువునష్టం కేసులో ఆమె వరుసగా హాజరు కాకపోవడంతో మేజిస్ట్రేట్ విక్రాంత్ వైద్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆమెకు మరో అవకాశం కల్పిస్తూ ఆగస్టు 17న హాజరుకావాలని, అప్పుడూ గైర్హాజరైతే కేసును కొట్టివేస్తామని హెచ్చరించారు.



అగ్నిప్రమాదం జరిగిన ఇంటిలో సహాయ చర్యలు చేపట్టిన అగ్నిమాపక సిబ్బంది

భువనేశ్వర్‌లో అగ్ని ప్రమాదం

ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి

భువనేశ్వర్, ఆగస్టు 3: ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లోని బుద్ధేశ్వరి కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు అగ్నికి ఆహుతయ్యారు. స్థానిక హోటల్ యజమాని సత్పాల్‌సింగ్ ఇంటి నుంచి గురువారం తెల్లవారుజామున పొగలు రావడం గమనించిన ఇరుగు పొరుగు వారు అగ్నిమాపక దళ సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే మొదటి, రెండో అంతస్తులు మంటల్లో చిక్కుకున్నాయి. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక దళ సిబ్బంది ఇంట్లో ఉన్న ఆరుగురు వ్యక్తులను బయటకు తీసుకొచ్చారు. వారి శరీరాలు మంటలతో తీవ్రంగా కాలిపోయాయని, ఊపిరి ఆడక అపస్మారక స్థితిలో పడిపోయారని, దీంతో వారిని చికిత్స కోసం దవాఖానకు తరలించామని డిప్యూటీ ఫైర్ ఆఫీసర్ రమేశ్ చంద్ర మాఝీ తెలిపారు. వారిలో ఐదుగురు మరణించారని కాపిటల్ దవాఖాన డైరెక్టర్ సీఆర్ దాస్ చెప్పారు. మరో వ్యక్తికి గాయాలైనప్పటికీ ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నదని వివరించారు. మృతుల్లో సత్పాల్ సింగ్ చిన్నకుమారుడు, కోడలు, మనుమరాలు, మనుమడు, సహాయకురాలు ఉన్నారని పోలీసులు తెలిపారు. ఇంటిలో ఎక్కువగా చెక్కతో ఫర్నీచర్ ఉండటం వల్ల మంటలు వేగంగా వ్యాపించాయని, సహాయ చర్యలు చేపట్టేందుకు ఇబ్బంది పడాల్సి వచ్చిందన్నారు. ఈ ప్రమాదానికి విద్యుద్ఘాతమా? ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అన్న విషయం దర్యాప్తులో తేలుతుందని పోలీసులు తెలిపారు.

'రాఖీ' నాడు యూపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

లక్నో: రక్షాబంధన్ సందర్భంగా మహిళలు ప్రభుత్వ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 6వతేదీ అర్ధరాత్రి నుంచి 7వ తేదీ అర్ధరాత్రి వరకు ఈ వసతి అమల్లో ఉంటుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ఈనెల 7న దేశవ్యాప్తంగా రక్షాబంధన్ పండుగను జరుపుకోనున్న విషయం తెలిసిందే.

7వ తేదీ రాత్రి చంద్రగ్రహణం



న్యూఢిల్లీ: ఈ నెల 7వ తేదీన (సోమవారం) రాత్రి 9.20 గంటల ప్రాంతంలో చంద్రగ్రహణం సంభవించనుంది. మరుసటి రోజు వేకువజాము 2.20 వరకూ కొనసాగే ఈ గ్రహణాన్ని మనదేశంతోపాటు ఆసియా, యూరప్, ఆఫ్రికా దేశాల ప్రజలు వీక్షించవచ్చని ఢిల్లీలోని నెహ్రూ ప్లానెటోరియం అధికారులు గురువారం వెల్లడించారు. అయితే, ఇదే నెల 21న జరిగే సంపూర్ణ సూర్యగ్రహణాన్ని మాత్రం భారత్ తదితర ఆసియా దేశాలు, ఆఫ్రికా దేశాల్లో కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు చూడలేరని వారు తెలిపారు. అమెరికా, కెనడా ప్రజలు సంపూర్ణ సూర్యగ్రహణాన్ని చూడగలరుకానీ, చంద్రగ్రహణాన్ని మాత్రం వీక్షించలేరని చెప్పారు.

మతోన్మాదాన్ని నిలువరిద్దాం

విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీ పిలుపు



న్యూఢిల్లీ, ఆగస్టు 3: దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛపై ప్రత్యక్ష, పరోక్ష దాడి జరుగుతున్నదని ఉపరాష్ట్రపతి పదవికి పోటీ పడుతున్న విపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీ ఆరోపించారు. దేశ ప్రజల మనస్సులను మానసికంగా విభజించేందుకు ప్రయత్నం జరుగుతున్నదన్నారు. మతతత్వ ప్రేరకాలను నిలువరించాల్సిన అవసరం ఉన్నదని గురువారం దేశ ప్రజలకు రాసిన బహిరంగ లేఖలో తెలిపారు. 'నమ్మకం, ఆలోచన, ఉపన్యాసం వంటి ప్రజాస్వామిక స్వేచ్ఛా రూపాలపై ప్రత్యక్ష, పరోక్ష దాడులు జరుగుతున్నాయి. అసమ్మతి వ్యక్తం చేసేవారి నోరు నొక్కివేసేందుకు ప్రభుత్వ సంస్థల ద్వారా ఒత్తిడి తెస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. అసహనం, మూఢ విశ్వాసం తారాస్థాయికి వెళ్లినప్పుడు ఈ ఒత్తిడి ముందుకు వస్తుంది' అని పేర్కొన్నారు. మరో ఆరు నెలల్లో జాతిపిత మహాత్మాగాంధీ 70వ వర్ధంతి, దేశ విభజన గాయాలు జ్ఞప్తికి రానున్నాయని గుర్తు చేశారు. 'నాటి విభజన ఈనాడు ఒక నిజం, 1946 – 47లో దాడులు జరిగాయి. తాజాగా మన మనస్సుల్లో మానసిక విభజనకు ప్రయత్నం జరుగుతున్నది' అని తెలిపారు. '70వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ జాతీయోద్యమంలో గొప్ప పోరాటం ద్వారా సాధించిన విలువలు, లక్ష్యాలు స్వేచ్ఛాపూరిత ఆలోచన, న్యాయం, సమానత్వం సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. వాటి సాధన కోసం అత్యవసరంగా కృషి చేయాల్సి ఉన్నది' అని గుర్తు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తున్నందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభినందించిన గోపాలకృష్ణ.. 'మనల్ని మనం ప్రశ్నించుకోవాల్సి ఉంది. ఉచిత అవకాశాల కాలం ఇది. మనం అంతా స్వేచ్ఛగా ఉన్నామా? భయానికి దూరంగా ఉన్నామా? మన జీవన మార్గాన్ని స్వేచ్ఛగా నిర్ణయించుకోగలుగుతున్నామా? మన ఆలోచనలను వ్యక్తీకరించగలుగుతున్నామా? మనం బహిరంగంగా స్వేచ్ఛగా మన అభిప్రాయం చెప్పగలుగుతున్నామా?' అని నిర్ధారించుకోవాల్సి ఉన్నదన్నారు. భారత గణతంత్ర వ్యవస్థలో రాజ్యాంగ పదవులైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి అత్యున్నతమైనవన్నారు. తొలి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ దేన్నీ హస్వదృష్టితో చూడొద్దని హితవు చెప్పారని గోపాలకృష్ణ గాంధీ గుర్తుచేశారు.

జీఎస్టీ కౌన్సిల్ సూపరింటెండెంట్ అరెస్టు

అవినీతి కేసులో అదుపులోకి తీసుకున్న సీబీఐ


న్యూఢిల్లీ: కొత్తగా ఏర్పాటైన జీఎస్టీ కౌన్సిల్ సూపరింటెండెంట్ ఒకరిని అవినీతి కేసులో సీబీఐ అరెస్టు చేసింది. సూపరింటెండెంట్ మోనిశ్ మల్హోత్రాతోపాటు అతని ప్రతినిధిగా లంచాలు వసూలు చేసిన మానస్ పాత్రాను బుధవారం రాత్రి సీబీఐ అదుపులోకి తీసుకున్నది. జీఎస్టీ కౌన్సిల్‌కు సంబంధించిన ఓ అధికారి అరెస్టు ఇదే తొలిసారి కావడం గమనార్హం. అంతకుముందు సెంట్రల్ ఎక్సైజ్‌శాఖలో పనిచేసిన మల్హోత్రా.. ప్రైవేటు వ్యక్తులు, సంస్థల నుంచి నెలనెలా లంచాలు తీసుకుని వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారికి అండగా నిలిచాడనే ఆరోపణలు ఉన్నాయి. మల్హోత్రా తరపున మధ్యవర్తిగా వ్యవహరించిన మానస్ పాత్రా.. డబ్బులు వసూలు చేసేవాడు. ఈ నిధులను పాత్ర తన సొంత బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసి, ఆ తర్వాత మల్హోత్రా భార్య, కుమార్తె బ్యాంకు ఖాతాలకు మళ్లించేవాడు. గతకొన్ని రోజులుగా చేసిన వసూళ్లకు సంబంధించిన నగదును, ఎవరెవరు ఎంత లంచం ఇచ్చారన్న వివరాలతో కూడిన పత్రాలను మల్హోత్రాకు అందజేసేందుకు పాత్రా అతని ఇంటికి వెళ్లాడు. ఈ సమాచారం అందుకున్న సీబీఐ అధికారులు మల్హోత్రా ఇంటిపై దాడి చేసి వారిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. కొంత నగదుతోపాటు కొన్ని పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

కర్ణాటక మంత్రి ఆస్తులపై కొనసాగిన ఐటీ దాడులు



బెంగళూరులోని శివకుమార్ ఇంటివద్ద గురువారం ఓ మెకానిక్ బ్యాగ్‌ను తనిఖీ చేస్తున్న ఐటీ అధికారులు

న్యూఢిల్లీ: కర్ణాటక మంత్రి డీకే శివకుమార్ ఆస్తులపై బుధవారం ప్రారంభమైన ఆదాయపన్ను (ఐటీ) విభాగం దాడులు రెండోరోజు కూడా కొనసాగాయి. శివకుమార్ ఆదాయానికి సంబంధించిన లెక్కలు, ఖాతాల పుస్తకాలు, పత్రాలను స్వాధీనం చేసుకొన్నామని, ఆయన బ్యాంకు లాకర్లను సీజ్ చేశామని ఐటీ అధికారులు గురువారం తెలిపారు. శివకుమార్‌కు, ఆయన అనుచరవర్గానికి 64 చోట్ల ఉన్న ఆస్తులు, కార్యాలయాలపై జరిపిన తనిఖీల్లో రూ.15 కోట్ల విలువైన నగదు, ఆభరణాలు బయటపడ్డాయి. ఆభరణాల విలువను రూ.4.4 కోట్లు అని తేల్చారు. నగదులో రూ.8.33 కోట్లు ఢిల్లీలో, రూ.2.5 కోట్లు బెంగళూరులో, రూ.60 లక్షలు మైసూర్‌లో పట్టుబడ్డాయి. శివకుమార్‌కు బినామీ పేర్లతో దేశ, విదేశాల్లో ఉన్న ఆస్తులు, రకరకాల వ్యాపారాల గురించి ఆరా తీస్తున్నట్లు అధికారులు చెప్పారు. ఐటీ అధికారులు బుధవారం శివకుమార్ ఆస్తులపై వివిధ చోట్ల దాడులు జరుపడమేగాక, సీఆర్పీఎఫ్ దళాలను వెంటబెట్టుకుని బెంగళూరులోని ఒక రిసార్ట్‌కు వెళ్లడం, అక్కడ 44 మంది గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో నిర్వహిస్తున్న శిబిరంలో ఉన్నపుడు ఆయనను తమ వెంట తీసుకుపోవడంపై పెద్ద ఎత్తున రాజకీయ దుమారం రేగిన సంగతి తెలిసిందే. నరేంద్రమోదీ సర్కారు రాజకీయ ప్రయోజనాల కోసం తమ పార్టీ నాయకులపై ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వాధికారులతో దాడులు చేయిస్తున్నదని కాంగ్రెస్ ఆరోపించగా కేంద్రం ఖండించింది.



అసోంలో రాహుల్ పర్యటన

వరద ప్రభావిత గ్రామం అంటోలా సందర్శన

అంటోలా(అసోం): అసోంలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరద ప్రభావంతో బాగా దెబ్బతిన్న గ్రామాన్ని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ గురువారం సందర్శించారు. రంగనాది నదిలో పడవలో ప్రయాణించి లఖీంపూర్ జిల్లాలోని అంటోలా గ్రామానికి ఆయన చేరుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రజలతో మాట్లాడారు. వరద ఉధృతి వల్ల మీరు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకొని చలించిపోయానని, అందుకే ప్రత్యక్ష్యంగా మిమ్మల్ని కలువాలని ఇక్కడికి వచ్చానని చెప్పారు. వరదల వల్ల సర్వం కోల్పోయిన మీకు పరిహారం పొందడానికి హక్కు ఉన్నదని, పరిహారం కోసం మీ తరపున పోరాడుతానని తెలిపారు. ఇండ్లు దెబ్బతిని నడిరోడ్డుపై పడిన కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ముందుకురావాలని రాహుల్ సూచించారు. వరద ఉధృతికి దెబ్బతిన్న ఈశాన్య రాష్ట్రాలను ఆదుకోవడానికి ఇప్పటికే ప్రధాని మోదీ రూ.2,350కోట్ల పరిహారాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

హ్యాకింగ్‌కు గురైన పాక్ వెబ్‌సైట్

భారత జాతీయ గీతాన్ని పోస్ట్ చేసిన హ్యాకర్లు

ఇస్లామాబాద్/న్యూఢిల్లీ, ఆగస్టు 3: పాకిస్థాన్ ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ గురువారం హ్యాకింగ్‌కు గురైంది. pakistan.gov.pk అనే వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసి అందులో భారత జాతీయ గీతం జనగణమన, అశోక చక్రాన్ని, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను హ్యాకర్లు పోస్టుచేశారు. వాటితోపాటు కొన్ని నినాదాలను కంపోజ్ చేశారు. 'మనస్సులో స్వేచ్ఛ, చెప్పే మాటల్లో నిబద్ధత, సమున్నత ఆత్మ గౌరవం.. వీటిని సాకారం చేసిన వారికి సెల్యూట్ చేద్దాం' అని పేర్కొన్నారు. అయితే దీనిపై పాక్ అధికారిక వర్గాలు స్పందించలేదు.